04-04Pg1exHMNWJQE.qxd:04-04Pg1exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 62 పేజీలు: 14 వెల: 6.50

బెంగాల్‌లో 25వేల టీచర్ల నియామకాలు రద్దు

కర్ణాటకలో ఓలా, ఉబర్, ర్యాపిడోలపై నిషేధం

5లో

# ఇక జలహారతి కార్పొరేషన్



గురువారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం

## పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పన
## స్వతంత్ర సంస్థగా డ్రోన్ కార్పొరేషన్
## సాగర్ లెఫ్ట్ బ్రాంచి కెనాల్‌కు రిటైనింగ్ వాల్
## మంత్రిమండలి కీలక నిర్ణయాలు

**విజయవాడ, ఏప్రిల్3, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధిలో నూతన సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించుకుందామనే ఆలోచన తమ ప్రభుత్వానిదని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది.. ఈ సమావేశంలో పలు కీలకఅంశాలకు ఆమోదం తెలిపారు. ఆయా అంశాలను ఆమోదించడానికి ముందు ఏఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్‌ను (ఎపిడిసి), ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఏపీఎస్‌ఎఫ్‌ఎల్) నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదంతెలిపింది. డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఎపిడిసి వ్యవహరించనుంది. అనకాపల్లి జిల్లాలోని డీఎల్‌పురం వద్ద క్యాపిటివ్ పోర్టు ఏర్పాటుకు ఆమోదం, త్రీ స్టార్, ఆ పైబడిన హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజుల కుదింపునకు ఆమోదం, బార్‌లైసెన్స్‌ల ఫీజును రూ.25 లక్షలకు కుదిస్తూ ఆమోదం, >>2

# 8 నగరాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది నగరాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. ఒకేచోట 200 మంది వ్యాపారాలు చేసుకునేలా సదుపాయాలు కల్పిస్తోంది. ఈ విధానంతో వీధి వ్యాపారుల జీవనోపాధి మెరుగవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఒక్కో మార్కెట్ ఏర్పాటుకు సర్కార్ రూ.7 కోట్ల చొప్పున ఖర్చు చేయనుంది. ఇందులో మౌలిక సదుపాయాల కల్పనకు నగరపాలక సంస్థలు రూ.3 కోట్లు, వ్యాపారులకు శిక్షణ, ఇతర సేవలు అందించేందుకు సెర్ప్ రూ.1.25 కోట్లు ఖర్చు చేయనున్నాయి. బ్యాంకుల నుంచి వ్యాపారులకు పెట్టుబడి నిధి కింద రూ.3 కోట్ల మేర రుణాలు అందిచనున్నారు. మార్కెట్ల నిర్వహణను నగరపాలక సంస్థలకు అప్పగిస్తారు. షాపుల నుంచి అద్దెలు, ప్రకటనల ఆదాయంతో ఆయా మార్కెట్లను నిర్వహిస్తారు.

స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను నెల్లూరులో ప్రయోగాత్మకంగా జూన్‌లో ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇక్కడ ప్రత్యేకంగా కంటైనర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో 200 షాపులు నిర్వహించొచ్చు. ప్లగ్‌అండ్‌ప్లే విధానంలో వాటిని వ్యాపారులకు కేటాయించిన వెంటనే షాపులు ప్రారంభించుకోవచ్చు. కంటైనర్‌పైన సోలార్ పలకలు అమర్చి, వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను షాపు అవసరాలకు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ మార్కెట్‌లో నిత్యావసరాల నుంచి పండ్లు, కూరగాయల వరకు అన్నీ అందుబాటులో ఉంటాయి. రెండో దశలో విశాఖపట్నం, మంగళగిరి, పిఠాపురం, శ్రీకాకుళం, విజయవాడ, ఒంగోలులోనూ వీటిని ఏర్పాటు చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుంది. రాయలసీమలో కర్నూలు, కడప, అనంతపురంలో ఏదో ఒక నగరాన్ని త్వరలో ఎంపిక చేయనున్నారు. ఇవి అక్టోబర్‌లో >>2

## మాజీ మంత్రి కాకాణికి
# హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. కాకాణిపై తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని పేర్కొంది హైకోర్టు. కాకాణి ముందస్తు బెయిల్ క్వాష్ పిటిషన్లు విచారించిన ఎపి హైకోర్టు తెల్లారాయి అక్రమ రవాణాకి సహకరించటంతో పాటు ఎస్సీ,ఎస్టీ కేసును కాకాణిపై నమోదు చేశారు. పొదలకూరు పోలీసులు >>2


## సిఐడి కార్యాలయానికి పోసాని కృష్ణ మురళి

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను దూషించిన కేసులో షరతులతో కూడిన బెయిల్‌పై ఉన్న నటుడు పోసాని కృష్ణమురళీ సిఐడి కార్యాలయానికి హాజరయ్యారు.ప్రతి సోమ,గురువారం పోసాని సిఐడి ప్రాంతీయ కార్యాలయానికి ఆయన హాజరయ్యారు. వివిధ స్టేషన్లలో నమోదైన కేసుల నేపథ్యంలో ఆయన హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.బెయిల్ షరతులను అనుసరించి ఆయన సిఐడి కార్యాలయానికి నెల రోజుల్లో ప్రతి సోమ,గురువారాల్లో సిఐడి ప్రాంతీయ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంది.

## మిథున్‌రెడ్డి
# ముందస్తు బెయిలు పిటిషన్ డిస్మిస్

**విజయవాడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సిఐడి పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కేసులో తన పేరు చేర్చి ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో హైకోర్టును ఎంపి మిథున్ రెడ్డి ఆశ్రయించారు.

తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మిథున్‌రెడ్డి పిటి >>2



గురువారం మంగళగిరిలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

## చట్టాలు ఉల్లంఘిస్తేనే
# 'రెడ్ బుక్'
### పాస్టర్ ప్రవీణ్ మృతిపై పారదర్శకంగా దర్యాప్తు
### దుష్ప్రచారం చేసేవారిపై తగిన చర్యలు: మంత్రి లోకేష్

**మంగళగిరి, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** రెడ్ బుక్ పేరు చెప్పగానే వైఎస్సార్సీ నాయకులు బెంబేలెత్తుతున్నారు, ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరు బాత్రూమ్‌లో పడి చేయి విరిగింది. చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేసింది. మేము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువగా జగన్‌కు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ఆయన స్వేచ్ఛగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35వేలమంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారన్నారు.

యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సిబిజి ప్లాంటు ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారన్నారు . రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరువు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైఎస్సార్సీ వారికి కడుపుమంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్‌లోకి ఎక్కిస్తానని చెప్పా అని అన్నారు. జగన్‌కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు. సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడనీ ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్లిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్‌కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కుదుందనీ విమర్శించారు.


పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతంపేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారనీ విమర్శించారు.పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదనీ స్పష్టం చేశారు.విజనరీ -ప్రిజనరీకి ఎంతో తేడాఉంది! ప్రపంచంలో వస్తున్న సాంకేతిక మార్పులకు >>2

## గూడూరు కాలేజీలో ఎంటెక్ విద్యార్థి
# అనుమానాస్పద మృతి

**గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** గూడూరు సమీపంలోని కాలేజ్ వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. గురువారం ఎంటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నెల్లూరు జిల్లా మనుబోలుకి చెందిన జస్వంత్ అనే యువకుడు కాలేజీలో అనుమానాస్పదంగా మృతిచెందడంసంచలనంగామారింది. మృతుడు బిల్డింగ్ పైనుండి దూకేసాడని కాలేజీ యాజమాన్యం చెబుతుండగా తమ బిడ్డను అన్యాయంగా చంపేశారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులు గ్రూపులు గ్యాంగ్‌వార్లకు నిలయంగా మారుస్తూ, మత్తు పదార్థాలు కూడా పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కాలేజీ ముందరే కొన్ని గ్రూపులు కత్తులు చేతబట్టి గొడవలకు దిగడంతో అనేక మంది విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు.

## వెంకన్నకు కోటి ఇస్తే
# భారీ ప్రయోజనాలు!
### యేడాదిలో 3 రోజులు సుప్రభాత సేవ, విఐపి బ్రేక్ దర్శనాలు

**తిరుమల,ఏప్రిల్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందూ భక్తులు విశ్వాసంతో నమ్మికొలిచే ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఎన్నిసార్లు దర్శనం చేసుకున్నా మళ్లీమళ్లీ ఆ దివ్యమంగళ రూపాన్ని చూడాలనే తాపత్రయం కలుగుతుంది. సామాన్యభక్తులు ఆ దేవుని క్షణకాల దర్శనం కోసం పరితపిస్తుంటే ధనవంతులైన, కోటీశ్వరులైన భక్తులకు, దాతలకు తిరుమల తిరుపతి దేవస్థానం తాజాగా బహుళప్రయోజనాలు చేకూర్చే దిశగా కార్యాచరణ రూపొందించింది. గతంలో గత పాలకమండళ్లు పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి కోటి రూపాయలు,1.50కోట్ల రూపాయలు దాతలు విరాళమిస్తే వారికి ఏడాదిలో ఆరుమందికి ఉదయాస్తమాన సేవదర్శనం టిక్కెట్ (తెల్లవారూజామున సుప్రభాతం నుండి సాయంత్రం సహస్రదీపాలంకారసేవ వరకు) ఆలయంలోపల కులశేఖరపడివద్ద నుండి వేంకటేశ్వరస్వామి కొలువైన ముందుకు వెళ్లి తనివితీరా దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించింది. అంతేగాక ఆభక్తులకు సుప్రభాతం, తోమాల, అర్చన సేవలు కొందరు గృహస్థభక్తులు, విఐపి బ్రేక్‌కు మరికొందరు గృహస్థభక్తులను దాత తీసుకెళ్లే ప్రయోజనం ఉండేది. ఇప్పుడు తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి వినూత్నంగా కొత్త ఆలోచన చేశారు. ఇప్పుడు కోటి రూపాయలు విరాళమిస్తే ఆ దాతలైన భక్తులు ఐదుగురికి ఏడాదిలో మరిన్ని ప్రయోజనాలు, దేవుని దర్శనం, >>2



# ఐఎఎస్‌ల పల్లెనిద్ర
### పాస్టర్ ప్రవీణ్ విషయంలో వైఎస్సార్సీ దుష్ప్రచారాన్ని తిప్పకొట్టండి
### కేబినెట్ సమావేశం తర్వాత మంత్రులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణ గ్రామం పేరుతో ఐఎఎస్‌లు పల్లె నిద్ర చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఉన్నతాధికారులు మూడు రోజులు, రెండు రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో సిఎం పలు అంశాలపై మాట్లాడారు. ప్రజలకు ఎంతో చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నామని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై చర్చించారు. శాఖలకు స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలనే అంశంపై మంత్రులతో మాట్లాడారు. ఆప్కాస్‌పై ఓ మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసే యోచనపై ఉన్నామని సిఎం తెలిపారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పొరుగు రాష్ట్రాల్లో నాలుగోవంతు కూడా అమలు చేయడం లేదని సిఎం వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆదేశించారు. ప్రతి శాఖ కేంద్ర పథకాలను అధ్యయనం చేసి రాష్ట్రానికి నిధులు వచ్చేలా ప్రయత్నం చేయాలని మంత్రులకు సీఎం సూచించారు. రుషి కొండ ప్యాలస్‌పైనా మంత్రులతో సిఎం చర్చించారు. రుషికొండపై జగన్ నిర్మించిన భవనాలను ఏం చేయాలన్న దానిపైనా మరోమారు చర్చించారు. మొదట మంత్రులంతా రుషికొండ ప్యాలస్‌ను సందర్శించాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఆ తర్వాత ఏం చేద్దామన్న అంశంపై మంత్రులు అభిప్రాయాలు చెప్పాలని సిఎం చంద్రబాబు తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైకాంగ్రెస్‌పార్టీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సిఎం మాట్లాడుతూ.. సిసి కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సిసి కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని విమర్శించారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్విని >>2

## పలు చోట్ల వర్షాలతో
# తగ్గిన ఉష్ణోగ్రతలు

**విజయవాడ, ఏప్రిల్3, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గురువారం ఎండవేడిమి నుంచి కొంత ఉపశమనం దక్కింది. పలు చోట్ల చల్లగాలులు వీచాయి. జల్లు వానలు పడ్డాయి. దీంతో ప్రజల గత కొద్దిరోజులుగా ఎండవేడిమి, వడగాలులు, తీవ్ర ఉక్కపోత పరిస్థితుల నుంచి బయటపడ్డారు. గత కొంత కాలం నుంచి రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి, వడగాల్పులు వణికిస్తున్నాయి. బయటికొస్తే ఎండ, లోపలుంటే ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ దశలో వాన కురవటం జనానికి ఊరటనిచ్చింది. పలుచోట్ల వర్షం పడటంతో వాతావరణం చల్లబడింది. దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలను అప్రమత్తం చేసింది.పలు జిల్లాల్లో ఉద్ధృతంగా పిడుగులు పడే అవకాశం ఉన్నట్టు తెలిపింది. దీంతో నంద్యాల, కర్నూలు, అన్నమయ్య, తిరు >>2

# రామానాయుడు స్టూడియో
## 34.4 ఎకరాలలో 15.7 ఎకరాలు రద్దు
### భూమి వినియోగ నిబంధనల ఉల్లంఘనకు వ్యతిరేకంగా కఠిన చర్యలు

# భూములు వెనక్కి

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించిన 34.44 ఎకరాల భూమిలో 15.17 ఎకరాల భూభాగాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖపట్నం రూరల్ మండలం మధురవాడ గ్రామం,సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించిన భూమి వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం 34.44 ఎకరాల భూమిని ఫిల్మ్ స్టూడియో, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి కోసం కేటాయించగా, సంస్థ తాజాగా 15.17 ఎకరాల భూమిని నివాస యాజమాన్యంగా మార్చేందుకు అనుమతి కోరింది.ఈ భూమి 13 సెప్టెంబర్ 2003న విడుదలైన జి.ఒ.ఎంఎస్. 963 ద్వారా కేటాయించబడింది. భూమిని కేవలం ఫిల్మ్ స్టూడియో అభివృద్ధి, అనుబంధ పరిశ్రమల స్థాపన కోసం ఉపయోగించాలనే నిబంధనలు విధించబడ్డాయి. అనంతరం, 5 జనవరి 2010న డాక్యుమెంట్ నం.16/2010 ప్రకారం రిజిస్ట్రేషన్ డీడ్ కూడా జారీ చేయబడింది. అయినప్పటికీ, సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 15.17 ఎకరాల భూమిని నివాస యాజమాన్యంగా మార్చేందుకు 2 మార్చి 2023న జివిఎంసీకి దరఖాస్తు సమర్పించింది.

ఈ వ్యవహారంపె సుప్రీంకోర్టు స్పెషల్ లీవ్ పిటిషన్ నం.1890/2024లో 9 ఫిబ్రవరి 2024న తీర్పు ఇచ్చింది. కోర్టు తాత్కాలిక ఉత్తర్వుల్లో భూమిని అసలు కేటాయించిన ప్రయోజనానికి విరుద్ధంగా వినియోగించరాదని స్పష్టం చేసింది. దీంతో, ప్రభుత్వం ఈ భూమి వినియోగ నిబంధనల ఉల్లంఘనపై సమీక్షించి, సంస్థ భూవినియోగ పరిమితులను తక్కువ చేసేందుకు >>2

04-04pg2exHMNWJQE.qxd:04-04pg2exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1





గురువారం బ్యాంకాక్‌లో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ప్రవాస భారతీయులు

## ప్రధానిమోడీకి థాయ్‌ప్రధాని విశిష్ట కానుక

**బ్యాంకాక్, ఏప్రిల్ 3:** థాయిలాండ్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్రమోడీకి ఆదేశ ప్రధాని పెటోంగ్టార్న్ షినవత్రా విశిష్ట కానుకలు అందచేసారు. బ్యాంకాక్‌లో జరిగిన ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ది వరల్డ్ తిపిటక సజ్జాయ ఫొనెటిక్ ఎడిషన్‌పేరుగల బౌద్ధగ్రంథాన్ని మోడీకి బహూకరించారు. ఈ చర్య భారత్‌థాయిలాండ్‌మధ్య బలమైన సాంస్కృతిక, భాషాపరమైన మతపరమైన సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తున్నదనిమోడీ కీర్తించారు. తిపిటక అంటే పాలీభాషలో మూడు బుట్టలు. ఇది బౌద్ధ ధర్మగ్రంథాలలోప్రధానం. బౌద్ధసన్యాసుల నియమాలు సూత్రాలు బోధనలు సంగ్రహించబడి ఉంటాయి. ఈగ్రంథం మొత్తం 108 సంపుటాలుగా ఉంది. థాయ్‌ప్రభుత్వం రాజు భూమిబల్ అతుల్యతేజ్(రామ-9), రాణి సిరికిట్ 70వ వార్షికోత్సవం సందర్భంగా 2016లో వరల్డ్ తిపిటక ప్రాజెక్ట్‌లోభాగంగా ఈప్రత్యేక ఎడిషన్‌ను ప్రచురించింది. పాలి, థాయ్ ఇలవులతో రూపొందించిన ఈ గ్రంథం తొమ్మిది మిలియన్లకుపైగా పదాలతో ఉంది. కచ్చితమైన ఉచ్ఛారణతో పఠిచేందుకు వీలుగా రూపొందించారు.

మోడీ స్పందిస్తూ ప్రధాని షినవత్రా నాకు తిపిటకను బహుమతిగా ఇచ్చారని, లార్డ్ బుద్ధుని పుణ్యభూమి అయిన భారత దేశం తరపున నేను దానిని వినయంగా స్వీకరించానన్నారు. గత ఏడాది భారత్ లార్డ్‌బుద్ధుని పవిత్ర అవశేషాలను, ఇద్దరు ప్రధానమతగురువులను థాయిలాండ్‌కు పంపించిందని గుర్తుచేసారు. సుమారు నాలుగు మిలియన్లప్రజలు ఈ అవశేషాలకు నివాళులర్పించారని తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. థాయ్ అధికారులు తెలిపిన వివరాలప్రకారం థాయ్ రాజులు బౌద్ధమత సంరక్షకులుగా నిలవడంతోపాటు తిపిటకను ఇతరదేశాలకు వ్యాప్తిచేయడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

## స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు

>> అందుబాటులోకి రానున్నాయి.

**2,000 మంది ఉపాధికి భరోసా**

నగరాల్లోని ప్రధాన కూడళ్లలో రోడ్లకు ఇరువైపులా తోపుడుబళ్లపై వ్యాపారాలు చేస్తున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు, నగరపాలక సంస్థల అధికారులు, రాజకీయ నాయకులు ఎవరికి కోపం వచ్చినా వారు తమ బళ్లను అక్కడి నుంచి తీసేయాల్సిందే. దీనివల్ల ఉపాధి కోల్పోతున్నారు. ఇలాంటి వారందర్నీ గుర్తించి స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లలో చోటు కల్పించనున్నారు. ఈ ఎనిమిది మార్కెట్ల ద్వారా 1600 మంది చిరు వ్యాపారుల ఉపాధికి భరోసా లభించనుంది. మరో 400 మందికి మార్కెట్ శుభ్రం చేయడం, కాపలాదార్లుగా, ఇతరత్రా పనుల్లో ఉపాధి కల్పించనున్నారు. ఇంటికి అవసరమైన వస్తువులన్నీ ఒకేచోట లభిస్తే చాలా సౌలభ్యంగా ఉంటుంది. వినియోగదారులకు నాలుగైదు చోట్లకు తిరిగే పని తప్పుతుంది. అన్ని వస్తువులూ ఒకేచోట కొని తీసుకెళ్లొచ్చుననే దిశలో ఎపి ప్రభుత్వం అటువంటి ప్రయత్నం చేస్తోందన్నారు.

## ధరల నియంత్రణ కోసం ప్రత్యేక కమిటీ

### పౌరసంబంధాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ,ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ధరల నియంత్రణ కోసం సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక కమిటీ వేశారని ఏపీ పౌరసంబంధాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు.ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతే ప్రతివారం వీటిపై సమీక్షిస్తున్నారు. వినియోగ దారులకు మెరుగైన సరుకులు అందించాలనే ఉద్దేశంతో మేము ఇతర శాఖల మంత్రులతో సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నాం. ఈ రైతు బజారును గతంలోనూ తనిఖీ చేశాను. ఇప్పుడు ఇక్కడ ధరలు అందుబాటులోకి వచ్చాయని వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేసే వారిని కఠినంగా శిక్షించేందుకు వారిపై పీడీ యాక్టులు పెడుతున్నాం. భవిష్యత్‌లో సిఎం, డిప్యూటీ సీఎంతో చర్చించి సరుకులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ధరల నిరోధానికి మంత్రులతో సిఎం చంద్రబాబు కమిటీ వేశారని నాదెండ్ల మనోహర్ గుర్తుచేశారు. ఎప్పటికప్పుడు తాము ఇతర శాఖల మంత్రులతో కలిసి రేట్ల నియంత్రణ చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం తరచూ సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ రైతు బజారును గతంలోనూ తనిఖీ చేశానన్నారు. ఇప్పుడు ఇక్కడ ధరలు అందుబాటులోకి వచ్చాయని వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారని నాదెండ్ల వెల్లడించారు. చౌక బియ్యం నిల్వ ఉంచే బఫర్ గోదాముల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన కెమెరాలు బిగించబోతున్నామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా నిరోధించేలా కాకినాడ యాంకరేజ్ పోర్టు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని ఎన్ఓసీ ఇచ్చిన తర్వాతే సదరు లారీలు నౌకలో లోడ్ చేసేలా కార్యాచరణ చేపట్టామన్నారు.

## ఈడెన్ గార్డెన్స్‌లో ఆరెంజ్ ఆర్మీ హ్యాట్రిక్ ఓటమి!

### 80 బంతుల తేడాతో కోల్‌కత్తా నైట్ రైడర్స్ జయభేరి



**కోల్‌కత్తా, ఏప్రిల్ 3:** ఐపిఎల్ 2025 సీజన్‌లో 15 వమ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు హ్యాట్రిక్ ఓటమిని మూటగట్టుకుంది. ఈడెన్‌గార్డెన్స్‌లోజరిగిన ఈమ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఆరువికెట్ల నష్టానికి 200 పరుగులుచేయగా తదనంతరం లక్ష్యఛేదనకు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కేవలం 120 పరుగులుమాత్రమే చేయగలిగింది. దీనితో కెకెఆర్‌జట్టు 80 పరుగుల తేడాతో విజయం నమోదుచేసింది. కెకెఆర్ బౌలర్లు ముందునుంచీ కూడా ఆరెంజ్ ఆర్మీకి చుక్కలుచూపించారు. 16.4ఓవర్లలో 120 పరుగులకే ఆలౌట్ అయ్యేలా కెకెఆర్ బౌలర్లు వ్యూహం అమలుచేసారు. హెన్రిచ్ క్లాసెన్ మినహా ఇతర బ్యాటర్లెవ్వరూ పెద్దగా రాణించలేకపోయారు. క్లాసెన్ 22 బంతుల్లో 33 పరుగులుచేసాడు. ఇందులో రెండుఫోర్లు రెండు సిక్సులుకూడా ఉన్నాయి. నితీష్‌కుమార్‌రెడ్డి 19, మెండిస్ 27 మినహా ఎవ్వరూ తమ బ్యాట్‌లతో ప్రతాపంచూపించలేకపోయారు. కోల్‌కత్తా బౌలర్లలో వరుణ్‌చక్రవర్తి, వైభవ్ అరోరాలు అద్భుతంగా బౌలింగ్‌చేసారు. చెరో మూడు వికెట్లు తీసి ఆరెంజ్ ఆర్మీ బ్యాటర్లకు ముచ్చెమటలు పట్టించారు. ఆండ్రూ రస్సెల్2, హర్షిత్‌రాణా, సునీల్ నరైన్ చెరొక వికెట్‌తీసారు. తొలుత బ్యాటింగ్‌చేసిన కెకెఆర్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 200 భారీ స్కోరుచేసింది. టాస్‌గెలిచిన ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్ కెకెఆర్‌కు అప్పగించింది. ప్రారంభ ఓవర్లలోనే కెకెఆర్ ఓపెనర్లను పెవిలియన్‌కు పంపించింది. మంచి ఫామ్‌లో ఉన్న క్వింటన్‌డీకాక్‌ను, ప్యాట్ కమ్మిన్స్ ఔట్‌చేసాడు. మరో ఓపెనర్ సునీల్ నరైన్‌ను మహ్మద్‌షమీ పెవిలియన్‌కు పంపించాడు. ఆ తర్వాత వచ్చిన రహానె రఘువంశీతోకలిసి స్కోరుబోర్డు చక్కదిద్దారు. కెకెఆర్‌కు మంచి భాగస్వామ్యం ఇచ్చారు. చివరిలో వెంకటేశ్ అయ్యర్; రింకూసింగ్ బౌండరీలమోతతో టీమ్‌స్కోరును పరుగులు పెట్టించారు. వెంకటేశ్ అయ్యర్ కేవలం 29 బంతుల్లో 60 పరుగులుచేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో ఏడు ఫోర్లు 3 భారీ సిక్స్‌లు రాబట్టడం విశేషం. మరోవైపు రింకూసింగ్ 17 బంతుల్ల 32పరుగులుచేససాడు. వెంకీ, రింకూకలిసి చివరి ఐదు ఓవర్లలో 78 పరుగులు రాబట్టారు. వీరివల్లనే స్కోరు 200కి చేరింది. ఇక ఆరెంజ్ ఆర్మీ బౌలర్లలో పాట్‌కమిన్స్, షమీ, హర్షల్‌పటేల్; మెండిస్, జీషాన్ అన్సారి చెరోవికెట్ తీసారు.

## జలహారతి కార్పొరేషన్

>> యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్‌కు ఆమోదం, రూ.710కోట్ల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు ఆమోదం, ఎపి మీడియా అక్రిడేషన్ నిబంధనలు 2025కి ఆమోదం లభించింది.

నూతన సమగ్ర ఎపి స్టేట్ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025 నిబంధనలకు కేబినెట్ విస్తృత చర్చ తరువాత అంగీకారం తెలిపింది.. రాష్ట్రంలో త్రీస్టార్ సహా ఇతర ప్రీమియం హోటళ్ల అభివృద్ధికి బార్ లైసెన్స్ ఫీజును తగ్గించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.. బార్ లైసెన్స్‌ల ఫీజును రూ.25లక్షలకు కుదించారు. అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖలో వివిధ జీవోల రేటిఫికేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నాగార్జున సాగర్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్‌కు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఇచ్చిన ప్రతిపాదనల్ని ఆమోదించారు. నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఆమోదం. జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరంబనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పన. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతిలో పర్యటించనున్నారు.. ఆయన చేతుల మీదగా రాజధాని అమరావతి పనులను తిరిగి ప్రారంభించనున్నారు. అమరావతిలో అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించిన అంశాలపై సిఎం చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను ఆరా తీసారు. ప్రధాని పర్యటన ఖరారు కాగానే పూర్తిస్థాయి ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల పి4 కార్యక్రమం ప్రారంభించిన ప్రాంతంలో 50 ఎకరాలకు పైగా చదును చేయాలని చెప్పారు.. పార్కింగ్ ఏర్పాట్లకు ఇప్పటి నుంచే కసరత్తు చేయాలని సూచనలు చేశారు. గతంలో ప్రధాని పర్యటనల్లో పనిచేసిన అధికారుల జాబితా సిద్ధం చేసి.. వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించి.. డిజిపి, సిఆర్‌డిఎ అధికారులు, గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆ ప్రాంతాన్ని సందర్శించాలని ఆదేశించారు. సమగ్ర నివేదిక అందజేయాలని సూచించారు. గతంలో అమరావతి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన సమయంలో కూడా వివిధ పనుల నిర్వహణను, మంత్రులు, అధికారులతో కమిటీలను నియమించిన విషయాన్ని సాధారణ పరిపాలనశాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా గుర్తుచేశారు. ఇప్పుడు కూడా కమిటీలను వేయాలని సూచన చేశారు.

ఇక అన్ని రంగాల్లో డ్రోనులను వినియోగిస్తున్నందున కచ్చితంగా ఇందుకు ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ కావాలనే సిఎం చంద్రబాబు అభిప్రాయంతో మంత్రి మండలి ఆమోదించింది.సుదీర్ఘ చర్చ,విశ్లేషణ తరువాత ఎపి ఫైబర్‌నెట్ నుంచి ఎపి డ్రోన్ కార్పొరేషన్‌ను డీమెర్జ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఎపిడిసి (ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్)ను ఎపిఎస్ఎఫ్ఎల్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్) నుంచి సపరేట్ చేసి.. స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఎపిడిసి వ్యవహరించనుంది. మంత్రివర్గ సమావేశానికి ముందు ఆనవాయితీగా వస్తోన్న లోకేష్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం జరిగింది.. ఎపి రాజధాని అమరావతిలో సింగపూర్ బృందం పర్యటించింది. సిఎస్ విజయానంద్‌తో సమావేశమైన సింగపూర్ ప్రతినిధులు, ఇవాళ సిఎం చంద్రబాబు, లోకేష్‌ను కలవనున్నారు. సీడ్ కేపిటల్ నిర్మాణంలో ఏపీ ప్రభుత్వం, సింగపూర్ సహకారం ప్రభుత్వం కోరింది.ఈ అంశంపై మంత్రి మండలిలో కీలకంగా చర్చించారు.మంత్రి మండలిలో తీసుకుంటున్న నిర్ణయం ప్రజలకు చేరే విధంగా మంత్రులు,వారి ద్వారా ఎంఎల్‌ఏలు, అధికారులు కృషి చేయాలన్నారు..మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విద్యారంగంలో తీసుకుని వస్తున్న మార్పులు గురించి ప్రస్తావించారు.రాష్ట్రంలో శాంతి భద్రతల నియంత్రణ,ఈగిల్ టీమ్‌తో మత్తుపదార్థాల రవాణాదారుల అణచివేత, క్రైమ్ ఎగినెష్ట్ కేసుల నియంత్రణ తదితరంశాలపై హోంమంత్రి అనిత మాట్లాడారు.పురపాలక రంగంలో తీసుకుని వస్తున్న సంస్కరణలపై మంత్రి నారాయణ ప్రస్తావించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా వెంపాడులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.45 కోట్ల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపింది. పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును జలహారతి కార్పొరేషన్ పేరిట ప్రత్యేక వాహక ప్రాజెక్టుగా పరిగణిస్తూ ఎపి కేబినెట్ ఆమోదంతెలిపింది. ఈ సమావేశంలోవ్యవసాయ మంత్రి అచ్చెన్ననాయుడు, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వివిధశాఖల మంత్రులు, పాల్గొన్నారు.

## చట్టాలు ఉల్లంఘిస్తేనే 'రెడ్ బుక్'

>> అనుగుణంగా మనబిడ్డలను సిద్ధం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. 1994లో చంద్రబాబు తొలిసారి సిఎం అయినప్పుడు కొందరు ప్రత్యర్థులు కంప్యూటర్లు అన్నం పెడతాయా అంటూ అవహేళన చేశారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఐటి ఎన్నిలక్షలమంది యువత ఉద్యోగాలు చేస్తున్నారో కళ్లముందు కన్పిస్తోంది. చంద్రబాబు నాయుడు ఎంతో ముందుచూపుతో ఆలోచించి ఐటి టవర్, ఐఎస్ బి, జీనోమ్ వ్యాలీ, అవుటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్పోర్ట్ వంటివాటిని అభివృద్ధి చేశారు. ఫలితంగా ఈరోజు హైదరాబాద్ అంతర్జాతీయస్థాయి నగరంగా తయారైంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అదేస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారన్నారు. నిరుపేదలను పేదరికం నుంచి శాశ్వతంగా బయటకు తేవాలన్న లక్ష్యంతో పి4 విధానానికి రూపకల్పన చేసి, ఇటీవల ప్రారంభించారు. రైతులకు న్యాయం చేసే బాధ్యత మాది రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వరికి సంబంధించి గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడమేగాక కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్న ధాన్యానికి ఎప్పటికప్పుడే డబ్బు రైతుల ఖాతాల్లో జమచేస్తున్నాం. తక్కువ ధర పలికే కొన్నిరకాల మిర్చి కనీస మద్దతుధర రూ.11,500 అందజేస్తున్నాం. పసుపు ధరలకు సంబంధించి నేను దృష్టిసారించా. గిట్టుబాటు ధరలపై అచ్చంనాయుడు, నాదెండ్ల మనోహర్ లతో కూడిన కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. రైతు నష్టపోకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిదన్నారు. కొన్నిరకాల పంటల ఎక్కువగా వచ్చినపుడు మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో ధరలను స్థిరీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి లోకేష్ చెప్పారు

## ఎదురుదెబ్బ

>> అయితే కాకాణి పిటిషన్‌కు విచారణ అర్హత లేదని వాదించారు అడ్వొకట్ జనరల్ ఎస్సీ ఎస్టీ కేసులో మొదట స్పెషల్ కోర్టుకి వెళ్లాలన్న ఎజి కాకాణి నేరుగా హైకోర్టులో పిటిషన్ వేశారని ఆ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని వాదించారు. మొదట స్పెషల్ కోర్టు రిజెక్ట్ లేదా రిటర్న్ చేస్తే మాత్రమే హైకోర్టులో పిటిషన్ వేయాలి అంటుంది ప్రభుత్వం. గతంలో పలు కోర్టులు ఇచ్చిన జడ్జిమెంట్‌లు ఈ సందర్భంగా ఎజి ఉదాహరించారు.

## పిటిషన్ డిస్మిస్

>> షన్ దాఖలు చేశారు. అలాగే మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అనుబంధ పిటిషన్ సైతం వేశారు. అయితే దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును ఇవాళ్టి (ఏప్రిల్ 3)కి వాయిదా వేసింది. ఈ మేరకు మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.

## ఐఎఎస్‌ల పల్లెనిద్ర

>> యోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టిటిడిలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు.

స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకు రావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 04-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల సప్తమి రా.8.18
ఆరుద్ర తె.5.21
వర్జ్యం సా.5.26 - రా.7.03
దు.ఉ.8.29 - 9.18, 2) మ.12.36-1.25
శుభసమయం : ఉ.6.10-6.50
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృషభం :**అనుకోని సమస్యలు ఎదురైన అధికమించి ముందుకు సాగుతారు. ఖర్చులు పెరుగుతాయి.

**మిథునం:**ఋణాలు తీరుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా దాలుస్తాయి. శ్రమకు తగ్గిన ఫలితం కష్టమే.

**సింహం:**మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కన్య:** సంతానంనకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గంటారు.

**వృశ్చికం:** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో చురుకుగా పాల్గొంటారు. దైవదర్శనాలు వస్తు కొనుగోలు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణబాధలు తప్పవు.

**మకరం:** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శుభవార్తలు.

**మీనం:**ఋణాలు తీరి ఊరట చెందుతారు. జీవితభాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం న్యూఢిల్లీలో ఎవరెస్ట్ శిఖరం పర్వతారోహణకు జెండా ఊపుతున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## కోటి ఇస్తే భారీ ప్రయోజనాలు!

>> వసతి,ప్రసాదాలు అందించే దిశగా నూతన పథకం తీసుకువచ్చారు.

**రూ.కోటి విరాళమిస్తే బహుళ ప్రయోజనాలు:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక విధాలుగా ట్రస్ట్‌లు, పథకాలు అమలవుతున్నాయి. వీటిని పటిష్టంగా నిర్వహించి,పేదలకు మెరుగైన వైద్యసేవలు, విద్యాబోధన చేస్తోంది. కొత్తగా రూపొందించిన కార్యాచరణ మేరకు కోటిరూపాయలు విరాళమిచ్చిన దాతలకు టిటిడి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తుంది. తిరుమలలో ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల్లో మినహాయించి మిగిలిన రోజుల్లో కోటి విరాళమిచ్చిన భక్తులు తమకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ రూపొందించారు. కోటి విరాళమిచ్చిన దాతలకు జీవితకాలంలో దాతతోబాటు నలుగురికి ప్రతి ఏడాదిలో మూడురోజులు సుప్రభాతసేవ దర్శనాలు, 3రోజులు విఐపి బ్రేక్ దర్శనాలు,నాలుగురోజులపాటు సుపథం ప్రవేశ దర్శనం ద్వారా ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవం దర్శనం చేసుకోవచ్చు. వీటితోబాటు 10 పెద్ద లడ్డూలు, 20 చిన్నలడ్డూలు, ఒక దుప్పట, రవికె, 10 మహాప్రసాదం ప్యాకెట్లు బహుకరిస్తారు. ఏడాదిలో ఒకసారి దాతలైన భక్తులకు వేద ఆశీర్వచనం వంటి సౌకర్యం పొందవచ్చు. అంతేగాక తిరుమలకొండపై 3వేల రూపాయలు అద్దెతో కూడిన వసతి గదుల సదుపాయం మూడురోజులు కల్పిస్తారు. జీవిత కాలంలో దాతకు ఒకసారి ఐదు గ్రాముల బంగారు డాలర్, 50గ్రాముల వెండిడాలర్‌ను తగిన ఆధారాలను కార్యాలయంలో చూపి పొందవచ్చు.

**విరాళాలివ్వాల్సిన పథకాలు:**

దాతలు కోటిరూపాయలు విరాళాలివ్వాల్సిన టిటిడి ట్రస్ట్‌లలో కాటేజీ డొనేషన్ స్కీం, ఎస్వీప్రాణదానట్రస్ట్, ఎస్వీ విద్యాదనట్రస్ట్, బర్డ్ ట్రస్ట్, ఎస్వీ అన్నదానట్రస్ట్, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయాస్‌ట్రస్ట్, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్, శ్రీవాణి ట్రస్ట్, ఎస్వీబిసిట్రస్ట్, బాలాజీఆరోగ్యవరప్రసాదిని స్కీమ్‌లకుదాతలు విరాళాలు చెల్లించి సౌకర్యాలను పొందవచ్చని టిటిడి తెలిపింది. దాతలు టిటిడి వెబ్‌సైట్"డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి,ఇన్"లో ఆన్‌లైన్ ద్వారా విరాళాలు చెల్లించవచ్చు. ఆఫ్‌లైన్‌లో దాతలు విరాళాలను ఇఒ టిటిడి పేరున డిడి,చెక్‌లను తిరుమలలోని దాతల విభాగంలో (డోనార్‌సెల్)అందజేయాలి.

## విద్యుత్ ఛార్జీల తగ్గింపునకు చర్యలు

### ప్రతి ఇంటికి సోలార్‌ను అనుసంధానించేందుకు కృషి

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని గణనీయంగా తగ్గించేందుకు ఎపి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రాయోజిత పథకమైన పిఎం సూర్యఘర్ యోజన కింద ప్రతి ఇంటినీ సోలార్ ద్వారా విద్యుత్ వినియోగానికి అనుసంధానించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికిపైగా డ్వాక్రా మహిళలున్న నేపథ్యంలో వారి ద్వారా అంచెలంచెలుగా విస్తృత పరచాలని నిర్ణయించింది. తొలి విడతగా లక్ష మంది డ్వాక్రా మహిళల ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్‌ను అమర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటి ఏర్పాటు వల్ల కలిగే లబ్ధిపై గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ అధికారులు డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. సమ్మతి తెలిపిన వారికి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 80,000ల మంది సమ్మతి తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో 700 ఇళ్లపై సోలార్ ప్యానళ్లు అమర్చగా వాటిలో 400 గృహాలు డ్వాక్రా మహిళలవే ఉన్నాయి. ఇతర జిల్లాల్లోనూ ప్యానళ్ల ఇన్‌స్టాలేషన్ ప్రారంభమైంది.

పిఎం సూర్య ఘర్ యోజన గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది. దీని కింద 3 రకాల సామర్థంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. మూడు కిలోవాట్ల సామర్థం ఉన్న రూఫ్‌టాప్ ఏర్పాటు వ్యయం రూ.1.95 లక్షలు కాగా రాయితీ రూ.78,000లు వస్తుంది. రెండు కిలోవాట్లయితే రూ.1.40 లక్షలు కాగా రాయితీ రూ.60,000లు వర్తిస్తుంది. ఒక కిలోవాట్ వ్యయం రూ.70,000లు కాగా రూ.30,000ల రాయితీ లభిస్తుంది. లబ్ధిదారులు వారి ఇంటి విద్యుత్ వినియోగాన్ని బట్టి రూఫ్‌టాప్ సామర్థ్యాన్ని ఎంపిక చేసుకోవచ్చు. లబ్ధిదారు వాటా 10 శాతం పోనూ, మిగతా మొత్తాన్ని 7 శాతం వడ్డీపై బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించే బాధ్యతను సెర్ప్ అధికారులు తీసుకుంటున్నారు. ఒకవేళ లబ్ధిదారు 10 శాతం వాటా కూడా చెల్లించలేని స్థితిలో ఉంటే ఆ మొత్తాన్ని బ్యాంకు, స్త్రీనిధి, పొదుపు మొత్తం నుంచి అందించనున్నారు.

## స్టూడియో భూములు వెనక్కి

>> ప్రయత్నించిందని తేల్చింది. బిఎస్ఓ 24 ప్రకారం, భూమి వినియోగ పరిమితిని మార్చే హక్కు కేవలం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. జిల్లా స్థాయి అధికారులకు భూమి వినియోగ విధానాలను మార్చే అధికారం లేదని స్పష్టంగా పేర్కొంది. భూమి ప్రజా ప్రయోజనానికి అనుగుణంగా చిత్ర పరిశ్రమ అభివృద్ధికి మాత్రమే వినియోగించాలనే ప్రభుత్వ ఉద్దేశానికి విరుద్ధంగా, సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ నివాస యాజమాన్యానికి అనుమతి కోరడం స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనగా గుర్తించబడింది.ఈ అంశాన్ని పరిశీలించిన ప్రభుత్వం, సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించిన 34.44 ఎకరాల భూమిలో 15.17 ఎకరాల భూభాగాన్ని రద్దు చేయాలని నిర్ణయించింది. మిగిలిన భూమిపై నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం, భూమి కేటాయింపులో నిబంధనలు ఉల్లంఘిస్తే, దానిని రద్దు చేసి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని వెల్లడించబడింది.ప్రభుత్వ నిర్ణయం ప్రకారం, వైసిడిఎ , జివిఎంసీ వంటి సంస్థలు భూమి వినియోగ మార్పు దరఖాస్తులను ఆమోదించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వబడ్డాయి. విశాఖపట్నం జిల్లా కలెక్టర్, సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 15.17 ఎకరాల భూమిపై షోకాజ్ నోటీసు జారీ చేయాలని, భూమి రద్దుపై తుది నిర్ణయం తీసుకునే ముందు సంస్థకు సముచిత సమయం ఇచ్చి, వారి వాదన వినిపించే అవకాశం కల్పించాలనే సూచనలు ఇచ్చింది.ప్రభుత్వ నిర్ణయం మేరకు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ తుది చర్యలు తీసుకుని, వాటి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం, భూమి వినియోగ నిబంధనల ఉల్లంఘనకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా భూ కేటాయింపులపై సరైన నియంత్రణ తీసుకురావాలని స్పష్టమైంది.

## వర్షాలతో తగ్గిన ఉష్ణోగ్రతలు

>> పతి, ఎన్టీఆర్, అల్లూరి జిల్లాల్లో పిడుగులు పడతాయని వెల్లడించింది. ఉరుములతో వర్షం కురిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు చెట్ల కింద ఉండరాదని తెలిపింది.

కృష్ణా.ఎన్టీఆర్ జిల్లాలో వానలు పడ్డాయి.గన్నవరం పరిసరాల్లో వర్షం కురిసింది. దాదాపు అరగంట సేపు మోస్తరు జల్లులు పడ్డాయి. గత కొన్నిరోజులుగా ఉక్కపోతకు గురైన ప్రజలు వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రాంతంలో సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. అనంతరం ఆకాశం మేఘావృతమై వర్షం పడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ విపరీతంగా ఉండటంతో ప్రజల తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మధ్యాహ్నం తర్వాత వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో వర్షం కురిసింది.

కడప నగరంలో గత పది రోజుల నుంచి ఎండ వేడితో ప్రజలు అల్లాడిపోతున్నారు. 38, 39 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నేటి మధ్యాహ్నం నుంచి భిన్న వాతావరణం నెలకొంది. భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఏకధాటిగా 45 నిమిషాల పాటు భారీ వర్షం కురవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భారీ వర్షంతో నగరంలోని రోడ్లపై వర్షం నీరు వచ్చి చేరింది. మురికి కాలువలు పొంగి ప్రవహించాయి. ఎండ తీవ్రత అత్యధికంగా ఉన్న ప్రస్తుత రోజుల్లో ఈ స్థాయిలో వర్షం కురవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురవడంతో ఉష్ణోగ్రతలు తగ్గుతాయని ప్రజలు భావిస్తున్నారు. గుంటూరు.బాపట్ల.ఉమ్మడి గోదావరి జిల్లాల్లో వానలు పడ్డాయి.

# ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు పట్టాభిషేకం!

## దశాబ్దాల సమస్యను 10నెలల్లో పరిష్కరించా

## త్వరలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన: మంత్రి లోకేష్

**మంగళగిరి(గుంటూరుజిల్లా), ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** గతంలో మంగళగిరిలో జెసిబి పాలన చూశాం, ఎన్ డిఎ అధికారంలోకి వచ్చాక దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి ఉచితంగా శాశ్వత పట్టాలు అందించాలని నిర్ణయించాం, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని ఈరోజు ఉండవల్లిలో తొలిపట్టాను అందజేశానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో గత పదిహేనేళ్లుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి మంత్రి లోకేష్ ఇంటికెళ్లి బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...మంగళగిరిలో పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఇక్కడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కీలకమైన హామీ నెరవేర్చాన న్నారు.తొలివిడతగా 3వేలమంది శాశ్వత పట్టాలు అందజేస్తున్నట్టు ప్రకటించారు.ఘనవిజయంతో నా బాధ్యత పెరిగింది!2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి తొలిసారి పోటీచేసి 5,300 ఓట్లతేడాతో ఓడిపోయాను. మొదటి రోజు బాధపడ్డా, రెండో రోజునుంచి మంగళగిరి ప్రజల మనసు గెలిచేందుకు ప్రయత్నించా. గత అయిదేళ్లుగా సొంత నిధులతో నియోజకవర్గంలో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశామని వివరించారు. ఎన్నికల ప్రచారంలో 50వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరా. నన్ను గెలిపిస్తే చంద్రబాబు, పవనన్నతో పోరాడి నిధులు తెస్తానని చెప్పా. మంగళగిరి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 3వ అతి పెద్ద మెజారిటీ 91వేలతో నన్ను గెలిపించారు. ఈ ఘన విజయంతో నాలో కసి, బాధ్యత పెరిగింది. మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంరాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నిర్వహిస్తున్నాన్నారు. పార్కులు, ప్లేగ్రౌండ్లు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నాం, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవ ుతున్నాయనీ చెప్పారు. మంగళగిరిలో మోడరన్ రైతుబజార్ నిర్మాణం, లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆధునీకరణ, మంగళగిరి ప్రజల కల అయిన వంద పడకల హాస్పటల్ ను దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. త్వరలో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. స్థానిక సంస్థల నిధులు, సిఎస్ ఆర్ ఫండ్స్ తో గత పదినెలల్లో మంగళగిరి నియోజకవర్గంలో 50 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మంగళగిరిని టిడిపి కంచుకోటగా మారుస్తా చేనేతలకు అధునాతన సాంకేతికతపై శిక్షణ, డిజైనింగ్ కోసం కేంద్రప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నాం. స్వర్ణకారుల కోసం 75ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుచేసేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. దీనివల్ల స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకోసం చిత్తశుద్ధితో బాధ్యతగా పనిచేస్తున్నాం. ఎపిలోనే మంగళ



## ఎసిబి అధికారులకు చిక్కిన జిల్లా వైద్యాధికారి!

**శ్రీకాకుళం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి బాల మురళీకృష్ణ గురువారం ఏసీబీ అధికారుల చేతికి చిక్కారు. వివరాల్లోకి వెళ్లగా డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో పని చేస్తోన్న ఆదివరపు కాంతమ్మ దీర్ఘకాలపు సెలవుపై వెళ్లారు. ఆ సెలవును పూర్తి చేసుకుని తిరిగి విధుల్లో జాయిన్ అవ్వడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్మిషన్ ఇచ్చేందుకు లంచంగా రూ. 20వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు ఆయన దొరికిపోయేలా చేశారు. బాధితురాలు కాంతమ్మ ఈ విషయం గురించి ఏసీబీని ఆశ్రయించగా, అధికారులు ప్రణాళికాబద్ధంగా అడ్డుకున్నారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలోనే లంచం తీసుకుంటుండగా అధికారులు అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ వ్యవహారం నడిపిన సీసీ సురేష్‌కుమార్‌పైన కూడా కేసు నమోదైంది. ఈ దాడిలో డిఎస్పీ రమణమూర్తి, సీఐ రమణ, భాస్కర్ తదితరులు పాల్గొని విశాఖ ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నారు.

# తిరుమల సమాచారం

## మాట విననివారిని ఉపేక్షించొద్దు

### - భక్తులతో సంయమనంగా వ్యవహరించండి

### - అలిపిరి తనిఖీ కేంద్రంలో ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒ హర్షవర్ధన్‌రాజు

**తిరుమల,ఏప్రిల్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పవిత్రతను కాపాడటంలో పోలీసులు,విజిలెన్స్,టిటిడి సెక్యూరిటీతో భక్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ,టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒ వి.హర్షవర్ధన్‌రాజు కోరారు. నిబంధనలు పాటించని యాత్రికులను, వారి వాహనాలను కొండకు అనుమతించొద్దని, మాట వినని వారిని ఉపేక్షించొద్దని సూచించారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ భక్తులతో సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. తిరుమలకు మద్యం సేవించిన వ్యక్తులు యధేచ్ఛగా వాహనాల్లో అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని చేరుకోవడం, అలిపిరిలో తనిఖీలు పై గురువారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా ఎస్పీ ,టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒ వి.హర్షవర్ధన్‌రాజు ఆకస్మిక తనిఖీలు చేశారు. తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరచారి,తిరుపతి డిఎస్పీ శ్రీలత,అలిపిరి ఏవిఎస్‌ఒ ప్రభుతో కలసి ఆయన తిరుపతి నుండి వచ్చే ప్రైవేటు వాహనాలు, యాత్రికుల వాహనాలు, ద్విచక్రవాహనాలువెళ్ళే ప్రవేశ ద్వారాలను, విఐపి వాహనాలు వెళ్ళే ప్రవేశ ద్వారాన్ని పరిశీలించారు. ఇక్కడ వాహనాలను,యాత్రికుల లగేజీలను భద్రత సిబ్బంది తనిఖీ చేస్తున్న తీరును ఆయన గమనించారు. అలిపిరి తనిఖీ కేంద్రంలోసిసి కెమెరాలను తనిఖీ చేసి సూచనలిచ్చారు. ఇక్కడ భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, యాత్రికుల లగేజీలు, బ్యాగ్‌ల స్కానింగ్ మరింత నిశితంగా తనిఖీ చేయాలని విజిలెన్స్ సిబ్బందికి సూచించారు. తిరుమలకు వెళ్ళే ప్రతి వాహనాన్ని, ప్రతి ఒక్కరినీ మరింత క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే అనుమతించాలని ఏవిఎస్‌ఒ ప్రభుకు స్పష్టంగా ఆదేశాలిచ్చారు.



## గదిలో వదిలేసిన బంగారు గొలుసు అప్పగింత

**తిరుమల,ఏప్రిల్ ప్రభాతవార్తప్రతినిధి:** దైవదర్శనం కోసం వచ్చి హడావిడిలో గదిలో భక్తులు వదలివెళ్ళిన బంగారు గొలుసును టిటిడి సిబ్బంది నిజాయితీగా తిరిగి భక్తులకు అప్పగించారు. గురువారం మధ్యాహ్నం తిరుమలలో సన్నిధానం విశ్రాంతి భవనంలో గది 37లో నెల్లూరుకు చెందిన సురేష్ కుటుంబం బసచేసింది. గురువారం ఉదయం స్వామివారి దర్శనానంతరం గదిని ఖాళీచేసి వెళ్ళిపోయారు. గదిని శుభ్రం చేయడానికి వెళ్ళిన సిబ్బంది గమనించి 40గ్రాముల బంగారు గొలుసును పద్మావతి విశ్రాంతి భవనం విచారణ కార్యాలయం సూపరింటెండెంట్ భాస్కర్‌నాయుడు, మేనేజర్ కామేశ్వరరావు, ఆఫీస్ సబార్డినేట్ చంద్రశేఖర్‌కు అందజేశారు. దీన్ని వెంటనే భక్తుల చరవాణికి సమాచారం అందించి బంగారుగొలుసును తిరిగి అప్పగించారు. టిటిడి సిబ్బంది నిజాయితీని భక్తులు అభినందించారు.



## మద్యం మత్తులో భార్యపై భర్త దాడి

### - తల్లిని రక్షించబోయి తండ్రిని చంపిన కుమారుడు

**శ్రీరంగరాజపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** ఓ వ్యక్తి మద్యం మత్తులో భార్యపై దాడి చేశాడు. ఇది సహించని కుమారుడు తల్లిని రక్షించే ప్రయత్నంలో ప్రక్కనే పడివున్న ఇటుక రాయితో తండ్రిని కొట్టడంతో తండ్రి మృతి చెందిన సంఘటన గురువారం చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. ఎస్ఆర్ పురం మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంకు చెందిన శ్రీనివాసమందడి(60) మద్యంకు బానిసగా మారి ప్రతి రోజు మద్యం సేవించి భార్య జ్యోతితో గొడవపడేవాడు. ఈ క్రమంలో బుధవారం సైతంం శ్రీనివాసులు మందడి అతని భార్య జ్యోతిల మధ్య గొడవ తీవ్రం అయ్యింది. భర్త శ్రీనివాసులు మందడి తనకు చేతికి అందిన వస్తువులతో భార్య జ్యోతిపై దాడికి పాల్పడటం ప్రారంభించడంతో శ్రీనివాసులు మందడి కుమారుడు నాగరాజులు మందడి తండ్రి దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించి ఆవేశంతో ప్రక్కనే వున్న ఇటుక రాయితో తండ్రిపై దాడి చేశాడు. ఈ దాడిలో శ్రీనివాసులు మందడి తలకు తీవ్రంగా గాయాలు కావడంతో ఆయన మృతి చెందాడు. ఈ విషయంను నాగరాజు మందడి సమీప బంధువు సుబ్రమణ్యం మందడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హనుమంతప్ప, ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్‌లు సంఘటనా స్థలం చేరుకుని విచారించారు. మృతి చెందిన శ్రీనివాసులు మందడి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు

### - మంత్రి కొలను పార్థసారధి




**విజయవాడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని సమాచార పౌరసంబంధాలశాఖా మంత్రి కొలసు పార్ధసారధి తెలిపారు.ఏపీ సమాచారశాఖ ప్రచార ప్రాంగణంలో ఆయన గురువారం సాయంత్రం మీడియాతో మాట్లావారు. ఈ రంగాన్ని అభివృద్ధి పర్చడం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని వృద్ధి చేయడమే కాకుండా ఉపాధి అవకాశాలను పెద్ద ఎత్తున మెరుగు పర్చవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రంగం అభివృద్ధిపై దృష్టి సారించారు. టెంపుల్ టూరిజంకు కూడా పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. పర్యాటకులకు సరిపడా రూములు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ ఐదేళ్లలో దాదాపు 50,000 రూములను నిర్మించాలనే ఆలోచనలో పర్యాటక శాఖ ఉంది. ఫలితంగా రాష్ట్రంలోని 3 స్టార్ అంతకంటే ఎక్కువ కేటగిరీ హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజును రూ.66 లక్షల నుండి రూ. 25 లక్షలకు తగ్గించడానికి ఆమోదం కోసం యువజన సర్వీసులు, పర్యాటక సాంస్కృతిక శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పినట్లు వివరించారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని ఆతిథ్య రంగాభివృద్ధికి తగిన అనుకూల వాతావరణాన్ని కల్పించడమవుతుంది. ఆతిథ్య. పర్యాటక రంగం ఇతర రాష్ట్రాలకు దీటుగా అభివృద్ధి చెందడానికి ఊతం ఇస్తూ తద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించడంతో పాటు మరిన్ని ఉద్యోగ అవకాశలు కల్పించబడతాయి..యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ.. చాలా సంవత్సరాల తదుపరి ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున రాష్ట్రంలో నిర్వహించడం జరిగిందన్నారు.. రాష్ట్రంలోని అన్ని రకాల కళలను ప్రోత్సహించాలనే దృక్పథంతో ప్రభుత్వం ఉందన్నారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉగాది పురస్కారాలకు సంబంధించి జారీ చేయబడి అమలు చేయబడినట్లు వివరించారు..మౌలికవసతులు పెట్టుబడుల శాఖ.పరంగా . మెస్సర్స్ ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ దాదాపు ఒక లక్షా 35 వేల కోట్ల పెట్టు బడితో రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చేసిన ప్రతిపాదనకు ముందుకు వచ్చిందన్నారు. ఇందు కోసం వారు కోరిన విధంగా అనకాపల్లి జిల్లాలోని డిఎల్ పురం వద్ద 2.9 కి.మీ.ల వాటర్ ఫ్రంట్ తో ఒక క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకై ఆమోదం తెల్పడం జరిగింది. ఈ క్యాప్టివ్ పోర్టు అనుమతికై కాకినాడ గేట్వే పోర్టు లిమిటెడ్ (కెజిపిఎల్) కు సంబందించిన పోర్టు రాయితీ ఒప్పందంలోని క్లాజు నెం.30.1.1 (ఇండియన్ పోర్టు యాక్టు1908) ను సవరించడం జరిగింది. ఈ నిర్ణయం ద్వారా మొదటి దశలో ఏడాదికి 7.3 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థం గల స్టీల్ ప్లాంట్ ను రూ.55,964 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబడుతుంది. జనవరి 2029 నాటికి తొలి దశ ఉత్పత్తి ప్రారంభించాలనే టార్గెట్‌ను నిర్ధేశించడం జరిగింది. మొదటి దశలో దాదాపు 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి.

## కాలువలో ఈతకు వెళ్లి తిరిగి రాని లోకానికి.. ఇద్దరు యువకులు మృతి

**పత్తిపాడు ఏప్రిల్ 3 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి, ఏలేరు కాలువ పొర్లు వద్ద స్నానానికి దిగి ఇద్దరు యువకులు మృతి. జగ్గంపేట నుండి ఎనిమిది మంది యువకులు స్నానానికి వెళ్లారు.వీరిలో ఇద్దరు యువకులు దేవర జీవన్ (17) మొల్లి తరుణ్ (19)లు మృతి చెందారు.ఈ సంఘటన తెలిసిన వెంటనే జగ్గంపేటలో విషాద ఛాయలు అలుము కున్నాయి. స్థానిక పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీమ మీదుగా ముంబై-కన్యాకుమారి మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 3,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా ముంబై-కన్యాకుమారి-ముంబై మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై వీటి నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబ 01005ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 9,16,23,30వ తేదీల్లో ప్రతి బుధ వారం అర్ధరాత్రి 12.30గంటలకు ముంబై వీటీ నుంచి బయలుదేరి తరువాతిరోజు మధ్యాహ్నం 1.15గంటలకు కన్యాకుమారి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి నుంచి ముంబై వీటీ వెళ్లే నెంబర్ 01006ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 10,17,24,మే 1వ తేదీల్లో ప్రతి గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు కన్యాకుమారి నుంచి బయలుదేరి తరువాతి రోజు తెల్లవారుజామున 4-15 గంటలకు ముంబై వీటీ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో దాదార్,థానే,కళ్యాణ్, లోనవాలా,పూణే,దోన్డు,ఖుర్దువాడి,షోలాపూర్, కలబురిగి(గుల్బర్గ), వాడి,క్రిష్ణా,రాయచూరు, మంత్రాలయం,గుంతకల్లు,అనంతపురం, ధర్మవరం,యలహంక, క్రిష్ణరాజాపురం, బంగారుపేట్,తిరుపత్తూర్,సేలం,నమక్కల్,కర ార్,డిండిగుల్,కొడైకెనాల్,మధురై,విరుద్‌నగర్, సత్తూర్,కోవిల్ పట్టి,తిరుణ్ వేలి,వల్లియూర్, నాగర్ కోయిల్ స్టేషన్లలో నిలుస్తాయి.

## రికార్డు స్థాయిలో విద్యుత్ రైలింజన్ ఉత్పత్తి


**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 3,ప్రభాతవార్త** రాబోయే విద్యుత్ అవసరాలకు అనుగుణంగా రైల్వే శాఖ విద్యుత్ రైలు ఇంజన్(లోకోమోటివ్) లను ఉత్పత్తి చేయడంలో విద్యుత్ రైళ్ల కంటే వేగంగా పురోగమిస్తోంది. 2024-25ఆర్థిక సంవ త్సరంలో 1,681విద్యుత్ రైలు ఇంజన్లను ఉత్పత్తి చేసి అమెరికా సంయుక్త రాష్ట్రాలతో పాటు యూరప్,ఆఫ్రికా,ఆస్ట్రేలియా దేశాలను సైతం వెనక్కు నెట్టి భారత్ ముందుకు దూసుకు పోతుంది. చిత్తరంజన్‌లో కోమోటీవ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యూ) 700విద్యుత్ లోకో మోటివ్‌లను ఉత్పత్తి చేయగా, వారణాసిలోని బనారస్ లోకోమోటివ్ వర్క్స్(బిఎల్ డబ్ల్యూ)-477, పాటియాలా లోకోమోటివ్ వర్క్స్-304, మాధాపూరా, మరా హోస్రేహ్-100 చొప్పున మొత్తం 1,681 విద్యుత్ రైలు ఇంజన్‌లను ఉత్పత్తి చేశాయి.

## రెండోరోజు ఎసిబి విచారణకు హాజరైన ఐ అండ్ పిఆర్ మాజీ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి రెండో రోజు ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఏసీబీ ఇచ్చిన నోటీసుల మేరకు నిన్న బుధవారంఏసీబీ రిజనల్ కార్యాలయానికి విచారణకు వచ్చారు విజయ్ కుమార్. దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారణ కొనసాగింది. అయితే నిన్నటి విచారణకు విజయ్‌కు మార్ రెడ్డి సహకరించలేదని అధికారులు చెబుతున్నారు. ఈరోజు మరోసారి విచారణకు పిలిచారు. దీంతో ఇవాళ ఉదయం 10:30 గంటల తర్వాత రెండో రోజు విచారణకు విజయ్ కుమార్ హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సమాచార శాఖ కమిషనర్‌గా పనిచేసి విజయ్ కుమార్ రెడ్డి మొత్తం రూ.859 కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రకటన రూపంలో ఖర్చు చేయగా.. వాటిలో 50 శాతం వరకు కేవలం ఒక పత్రిక, మీడియాకు మాత్రమే కేటాయించారు. అంతే కాకుండా మిగిలిన 50 శాతం కూడా అత్యధిక శాతం వైకాంగ్రెస్ పార్టీ అనుకూలంగా పనిచేసే మీడియా సంస్థలకే కట్టబెట్టారు. ఈ కేసులోనే విజయ్‌కుమార్‌ను ఏసీబీ విచారిస్తోంది. 2019 - 24 మధ్యకాలంలో రూ.859 కోట్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసినట్టు విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. అప్పటి ఐ అండ్ పీఆర్ సమాచార కమిషనర్ విజయ్ కుమార్ నోటీసులు ఇచ్చారు. ఎవరి ప్రోద్భలంతో చేశారు.. ఎందుకు చేశారు అనే దాన్ని ఏసీబీ కూపీ లాగుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి విజయ్ కుమార్‌రెడ్డిని నిన్న కొన్ని ప్రశ్నలు అడుగగా.. ఆయన మౌనం దాల్చినట్లు తెలుస్తోంది. ఎలాంటి సమాధానం చెప్పకుండా ఉండటంతో గత ప్రభుత్వంలో మీడియాకు, వైసీపీ అనుకూల మీడియాకు ఇచ్చిన ప్రభుత్వ ప్రకటనల రికార్డులను కూడా ఆయన ముందు ఉంచి ప్రశ్నించారు. అయినప్పటికీ విజయ్ కుమార్ ఎలాంటి సమాధానాలు ఇవ్వనట్లు తెలుస్తోంది. దీంతో ఈరోజు మరోసారి విచారణకు రావాల్సిందిగా విజయ్ కుమార్‌రెడ్డికి ఏసీబీ అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఉదయం విచారణ నిమిత్తం ఏసీబీ ఆఫీసుకు వచ్చారు విజయ కుమార్‌రెడ్డికి వైకాంగ్రెస్‌పార్టీ అనుకూలంగా ఉన్న మీడియా సంస్థలకు ఎందుకు దోచిపెట్టారు.. ఎవరి ప్రోద్భలంతో, ఎవరు ఆదేశాల మేరకు ప్రభుత్వ ధనాన్ని దాదాదత్తం చేశారని విజయ్ కుమాంరెడ్డిని ప్రశ్నించి.. ఆయన నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేయనున్నారు.

## 5న విజయవాడలో ఆర్ట్‌గ్యాలరీ

**విజయవాడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** ఈనెల 5న విజయవాడ ఐటిఐ కాలేజ్, స్కూల్ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆవరణలో ఇండియా ఆర్ట్ వన్‌డే వర్క్‌షాపును నిర్వహిస్తామని డ్రీం వర్క్ ఆర్ట్‌గ్యాలరీ డైరెక్టర్ పి రమేష్ గురువారం విజయవాడలో మీడియాకు తెలిపారు. తమ సంస్థ, విజయవాడ స్కూల్ఆఫ్ ఆర్కిటెక్చర్ , ఏపి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా ఈ ప్రదర్శన వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి 150 మంది ప్రముఖ చిత్రకారులు పాల్గొనే ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనే యువ చిత్రకారులు, ఆర్ట్ టీచర్లు, చిత్రకారులు, కార్టూనిస్టులకు షీట్, రంగులు అందిస్తామన్నారు. బ్రష్‌లు వారే తెచ్చుకోవాలన్నారు. కళాశాల విద్యార్థుల చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు అదేరోజు శనివారం బహుమతులందిస్తామన్నారు. వివరాలకు 9393949596 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కుమార్, గోళ్ళ నారాయణరావు, సుబ్బారావ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.




:మీడియాతో మాట్లాడుతున్న రమేష్

## డాక్టర్ చీటీ లేకుండా.. మత్తు మాత్రలు అమ్మొద్దు : ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి** :డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మార్గనిర్దేశకత్వంలో ఈగల్ పనిచేస్తుందని ఐజీ ఆకే రవికృష్ణ అన్నారు. డ్రగ్స్ కంట్రోల్ అసోసియేషన్ ఆధర్యంలో రాష్ట్ర సీమాంధ్ర డ్రగ్స్ డీలర్స్ అసోసియేషన్‌తో మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన డ్రగ్స్ నియంత్రణపై జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్రంలో నిబంధనలు అతిక్రమించిన 58 మందుల షాపులను గుర్తించామన్నారు: ఈగల్, డ్రగ్స్ కంట్రోల్ శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, పోలీసు శాఖలు సంయుక్తంగా ఆపరేషన్ గరుడను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ దాడుల్లో 158 మందుల షాపులు నిబంధనలు అతిక్రమించారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్.ఆర్.ఎక్స్, ఎక్స్ఆర్.ఎక్స్ డ్రగ్స్ ఎటువంటి ప్రిస్కిప్షన్స్ లేకుండా మెడికల్ షాపుల్లో విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మందుల అమ్మకం, కొనుగోలుకు సంబంధించిన బిల్ బుక్ సంబంధిత వ్యక్తులపై కేసులను నమోదు చేస్తాం: కాలం చెల్లిన మందులను నిరక్షరాస్యులు, పిల్లలు, వృద్ధులకు డిస్కౌంట్స్ పేరుతో అమ్ముతున్నట్లు "ఈగల్" బృందం గుర్తించిందన్నారు. అటువంటి మందుల షాపులపై ఎన్డీపీఎస్ అండ్ డ్రగ్ కాస్మోటిక్ యాక్ట్ ప్రకారం సీజ్, వార్నింగ్ మెమో, లైసెన్సులను రద్దు చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై కేసులను నమోదు చేస్తామని ఐజీ ఆకే రవికృష్ణ హెచ్చరించారు. ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్(మత్తు మాత్రలు) విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని, రాష్ట్రంలో మత్తు మహమ్మారిని తరిమేసే యజ్ఞంలో భాగంగా పోలీసులతో కలిసి గంజాయిని బాగా కట్టడి చేశామని చెప్పారు. మత్తుకు అలవాటు పడ్డ యువత మెడికల్ షాపుల్లో ఎన్ఆర్ఎక్స్ మందులు కొని విచ్చలవిడిగా వినియోగిస్తుండటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. అందుకని ఆ రకమైన మందులు డాక్టర్ సిఫారసు చీటీ లేకుండా ఎవ్వరూ విక్రయించవద్దని ఆదేశించారు. ఇటీవల ఆపరేషన్ గరుడ పేరుతో ఈగల్, డ్రగ్ కంట్రోల్, విజిలెన్స్ విభాగాలు ఉమ్మడిగా నిర్వహించిన సోదాల్లో 158 మెడికల్ షాపుల్లో పలు అక్రమాలు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా నిషేధిత మందులు విక్రయిస్తే ప్రజల్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అయితే, ఈగల్ ఐజీ చర్యల వల్ల రాష్ట్రంలో ఎన్ఆర్ఎక్స్ మందులు తప్పనిసరిగా వాడాల్సిన రోగులు ఇబ్బంది పడుతున్నారని వాటి విక్రయదారులు చెబుతున్నారు. గంజాయి, డ్రగ్స్ విక్రేతల్ని అరెస్టు చేసి మత్తును అదుపు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, మెడికల్ స్టోర్లపై పడటం విచిత్రంగా ఉందంటున్నారు. ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ విక్రయాలను తాము పూర్తిగా ఆపేశామని, అయితే, యువత ఆన్‌లైన్‌లో వాటిని బెంగళూరు, హైదరాబాద్ నుంచి తెప్పించుకొంటున్నారని చెబుతున్నారు.




డాక్టర్ చీటీ లేకుండా అటువంటి మందులు ఇవ్వొద్దని డ్రగ్ డీలర్లకు ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ సూచించారు. మీ దృష్టికి వస్తే 1972 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయండి: ఎవరైనా నిషేధిత మందులను విక్రయిస్తున్నట్లు దృష్టికి వస్తే 1972 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ నగేష్ బాబు, డీజీ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ప్రసాద్, సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యవర్గ సభ్యులు, ఈగల్ కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు జనసేనమద్దతు : డీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. వక్ఫ్ చట్టాన్ని ఆధునీకరించడం లక్ష్యంగా పెట్టుకున్న బిల్లుకు అనుకూలంగా ఓటు వేయాలని పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ ఎంపీలను ఆదేశించారు. ఇదే విషయాన్ని పవన్ కళ్యాణ్"ఎక్స్" వేదిక స్పష్టం చేసారు. ఈ చట్ట సవరణ ముస్లిం సమాజానికి మేలు చేస్తుందని జనసేన విశ్వసిస్తోంది. ఈ మేరకు లోక్ సభలోని జనసేన ఎంపీలకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ లో పాల్గొనాలని జనసేన పార్లమెంట్ సభ్యులకు తెలిపారు. వక్ఫ్ చట్టంలో సవరణలకు సంబంధించిన బిల్లును 31 మంది సభ్యులతో జైంట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసి సమీక్షించారు. సంబంధిత వర్గాలతో విద్యావంతులతో, పాలన రంగ నిపుణులతో చర్చించి ఈ బిల్లును రూపొందించారు. బ్రిటిష్ కాలంనాటి వక్ఫ్ చట్టాన్ని నేటి కాలానికి తగిన విధంగా క్రమబద్ధీకరించడం ద్వారా విస్తృత ఫలితాలు దక్కుతాయి. ఈ వక్ఫ్ సవరణ బిల్లుకు ఇవ్వాలి అని పవన్ కళ్యాణ్ మద్దతు తెలిపారు. వక్ఫ్ బిల్లు ముస్లిముల ప్రయోజనాలను కచ్చితంగా కాపాడుతుందన్నారు.తమ పార్టీ వక్ఫ్ బిల్లు అంశాన్ని క్షుణంగా అధ్యయనం చేసిన తరువాతనే మద్దతు ప్రకటించింది.సామాజికంగా ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా మార్పులు అవసరమన్నారు.

## రూ.12లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 3,ప్రభాతవార్త** నూతన ఆర్థిక సంవత్సరం 2025-26 ఈ నెల (ఏప్రిల్) 1 నుంచి ప్రారంభమైంది. మంగళవారం నుంచే కొత్త ఆదాయపు పన్ను విధానం (న్యూ ట్యాక్స్ రిజీమ్), పాత ఆదాయపు పన్ను విధానం (ఓల్డ్ ట్యాక్స్ రిజీమ్)లో బడ్జెట్ 2025లో చేసిన మార్పులు అమలులోకి వచ్చాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్‌లో పన్ను విధానంలో రూ.12లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి పన్నును రద్దుచేసిన విషయం తెలిసిందే. అదే సమయంలో పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో ఇప్పుడు పాత పన్ను విధానం లాభదాయకమా..? లేక కొత్త పన్ను విధానం శ్రేయస్కరమా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టిజి భరత్

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ బుధవారం రాత్రి ఢిల్లీలో కలిశారు. ఈసందర ్భంగా కర్నూలు నుండి ముంబాయికి మరియు కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైల్వే సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టీజీ భరత్ తెలిపారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు కర్నూలు రాజధానిగా ఉన్న విషయాన్ని గుర్తుచేస్తు ఈప్రాంతాన్ని రైల్వేపరంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేయాలని విన్నవించారు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA, Visakhapatnam invites the following tenders on "e" Procurement Platform for 6 No. of works with a total ECV of Rs. 104.14 Lakhs with last dates varying from 16-04-2025 & 17-04-2025.

For further details logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

టెండర్ రిఫరెన్స్ నం.HIL/BTI/BIO/2/2024-25, తేది : 13.03.2025

వెబ్‌సైట్ https://hil.abcprocure.com/EPROC & CPP పోర్టల్ ద్వారా కింది ఐటమ్‌కు ఆన్‌లైన్ టెండర్ ఆహ్వానించబడుతుంది

| క్ర.సం. | వివరణ | బయానా రూ. |
|---|---|---|
| 1. | "LSTK (FY 2024-25), ఈవెంట్ ID నం. 57753 Bacillus thuringiensis var. istraelensis (Bit) పై ఆధారిత బయో-లార్విసైడ్ ప్లాంట్ యొక్క ట్రయల్ రన్ మరియు పరీక్ష, కమిషనింగ్, స్థాపన సరఫరా, తయారీ / ఫ్యాబ్రికేషన్, డిజైన్" | రూ.20,00,000/- |

దయచేసి మా వెబ్‌సైట్ www.hil.gov.inని దర్శించండి

CBC 02101/11/0001/2526

వార్త

విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించేవాడు మూర్ఖుడు.

-లావోసు

# తెలుగింట సన్న బువ్వ!


అఖిలాంధ్ర ప్రజానీకానికి ఇప్పుడు సన్నరకం బియ్యం చేరువయ్యాయి. తెలంగాణలో సన్నబియ్యం పేరు మారుమోగిపోతోంది. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో నిరు పేదలు ఈ ఉగాదిని సన్నబియ్యం పండగగా జరుపుకున్నాయి. దారిద్ర్యరేఖ దిగువనున్న వారందరికీ సన్నరకం బియ్యం అందించడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రతిష్ఠాత్మక పథకాన్ని సిద్ధంచేసింది. జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద రాష్ట్రంలోని రేషన్‌కార్డులు ఉన్నవారందరికీ సన్న బియ్యం అందుతుంది. దీనికోసం కేంద్ర ప్రభుత్వం కొంత సమకూర్చినా, బియ్యం ధరలో వ్యత్యాసం వల్ల రాష్ట్రప్రభుత్వ ఖజానాపై రూ.2858 కోట్లు భారం పడుతుంది. రేషన్ కార్డులపై ఒక్క కుటుంబ సభ్యునికి నెలకు ఆరుకిలోలు చొప్పున సన్నరకం నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇస్తారు. 1980వ దశకంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటలా భోజనం పెట్టాలన్న సంకల్పంతో కిలో రెండు రూపాయల బియ్యాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి పేద ప్రజలు తమకు మంచి బువ్వ దొరకుతోందని ఆనంద పడేవారు. కాలక్రమేణా దాని రూపురేఖలు మారిపోయి దొడ్డు బియ్యం చేతికొచ్చాయి. కొంతకాలం దొడ్డు రకం బియ్యం అందినా తినలేని పరిస్థితి ఉండేది. దిగువ మధ్య తరగతి ప్రజలు రేషన్ కార్డును ఉనికిలో ఉంచుకోవడంకోసం తమబియ్యాన్ని రేషన్‌షాపుల్లో వదిలేస్తే తిరిగి మిల్లులకుచేరి రీసైక్లింగ్ బియ్యంగా మార్కెట్‌కు చేరేవి. ఇప్పుడు ఆపరిస్థితి లేదు. పక్కా సన్నరకం బియ్యం నేరుగా ప్రతి పేదవాడి ఇంటికి చేరుతున్నాయి. మళ్లీ ఇన్నాళ్లకు అలనాటి ఆనందాన్ని కలిగించే విధంగా సన్నబియ్యంతో వండిన అన్నాన్ని విస్తరిలో చూసుకొని 'అన్నం పరబ్రహ్మ స్వరూపం'గా కళ్ళకద్దుకుని బహుదానందపడుతున్నారు. వారి కళ్ళల్లో ఆనంద బాష్పాలు చూడగలుగుతున్నారు. గతకాలపు దొడ్డు బియ్యాన్ని కనీసం పశువులు తినేందుకు కూడా పనికిరాదని ప్రజలు తిరస్కరించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడైతే అలాంటి పరిస్థితి లేదు. సన్నబియ్యం తన చేతికందగానే పాయస పరమాన్నాలు వండుకున్న సందర్భాన్ని ఆయా కుటుంబాలు ఎంతో ఆనందంగా స్వీకరిస్తున్నాయి. ఈసారైనా తాము సన్న బియ్యం తినగలుగుతున్నామని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు ఇకముందు కూడా ఇదే విధంగా సాగాలని వారు కోరుకుంటున్నారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 85శాతం కుటుంబాలకు సన్న బియ్యం అందుతాయి. అంటే 3.10కోట్ల మంది లబ్ధిదారులకు చేరుతాయి. గతంలో రూ.10,665కోట్లు వెచ్చించినా దొడ్డు బియ్యమే గతి. చివరకు కోళ్ల ఫారాలకు, బీరు కంపెనీలకు దారి మరళ్లాయని అపప్రథ ఉండేది. నిజానికి ఆ దొడ్డు బియ్యంలో ఎటువంటి పోషకాలు లేవు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 1723 రేషన్ దుకాణంలో 2.91 లక్షల మంది కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. సన్న బియ్యం పథక రచనకు ముందుగానే సన్నబియ్యం పండించే రైతులను సన్నబియ్యం వరి రకాన్ని పండించేందుకు ప్రోత్సాహకాలు అందచేసింది. క్వింటాకు 500రూపాయలు అదనంగా బోనస్ ఇస్తామని ప్రకటించారు. మద్దతు ధరతో బాటు బోనస్ కూడా రావడంతో రైతులందరూ సన్న బియ్యం సాగుకు ముందుకు వచ్చారు. ఆ మేరకే వారి పథకం ప్రకారం నేడు సన్నబియ్యం పథకం సజావుగా సాగేందుకు వీలుగా తెలంగాణలోనే సన్న బియ్యం పండించడం సాధ్యమైంది. సన్న బియ్యం పంపిణీ ఆచరణలో అవరోధాలు దాటుకుంటూ ఒక యజ్ఞంగా చేపడితేనే తప్ప ఈ పథకం పేదలకు నిర్విరామంగా చేరే అవకాశం. ఈ విషయంలో ప్రభుత్వం ఎక్కువ జాగ్రత్తలుతీసుకోవాల్సి ఉంది. ఇదేపరిస్థితి కొనసాగి రైతులందరికీ సన్న బియ్యం అందించగలిగితే దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ప్రారంభించేందుకు మొగ్గుచూపుతాయి. ఈవిధంగా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పేదలకు అందించేందుకు ఒక మార్గదర్శకంగా తెలంగాణ వైపు దేశం అంతా చూసే అవకాశం ఉంది. ప్రాథమిక విద్యనభ్యసించే పసిపిల్లలకు, గర్భిణులు, బాలింతలకు వెరసి మొత్తం 10.8లక్షలు లబ్ధిదారులకు ఏటా24 వేల మె.టన్నులు సన్నబియ్యం సరఫరా చేస్తోంది. ఈ విధంగా సన్నబియ్యం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంచింది. ఇది మాత్రం కొత్త ప్రయోగమే. పేదలకు పంచ భక్ష్యపరమాన్నాలు అందించలేకపోయినా సుష్టుగా తినగలిగే సన్న బియ్యం ఇవ్వడం మేలైన ఆలోచన. దానితో పాటు ఉప్పు, పప్పు చింతపండు నిత్యావసర వస్తువుల కిట్ కూడా అందుతుంది. గతంలో దొడ్డు బియ్యం సానబట్టి సాధారణ మార్కెట్‌కి చేరిపోయేవి. ఎవరూ దొడ్డు బియ్యానికి ఆశపడే వారు కాదు. ఈ సారి అలాంటి పరిస్థితి లేకుండా పర్యవేక్షణ లోపం లేకుండా అమలు జరిగితే తెలంగాణలో నిరుపేదలంతా సౌఖ్యంగా భోజనం తినగలుగుతారు. అలాంటి పరిస్థితి దేశవ్యాప్త పౌరులందరికీ లభించేందుకు తెలంగాణ ఒక మార్గదర్శకం కావాలి. ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్న భోజన పథకం వరకే సన్నబియ్యాన్ని అందించే ఏర్పాట్లు చేస్తుంటే తెలంగాణ మాత్రం అతి పెద్ద ఆర్థిక భారాన్ని తలకెత్తుకుంది. ఆర్థిక పరిస్థితి సరిగా లేని తరుణంలో బియ్యం పంపిణీ హర్షదాయకం. అంతేకాదు ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు లక్ష టన్నుల బియ్యం ఎగుమతి చేసే స్థాయికి చేరింది. త్వరలో తెలంగాణ ప్రపంచ దేశాల్లో 'రైసు హబ్' గా మారే అవకాశాన్ని ఆహ్వానిద్దాం!

మీరు తప్ప మీకు శాంతిని ఎవరూ ప్రసాదించలేరు. సిద్ధాంతాలు పాలనలో విజయాన్ని సాధించినప్పుడే మీకు మానసిక శాంతి లభిస్తుంది.



ఎమర్సన్

మన శక్తియుక్తుల్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. కానీ వినాశనానికి కాదు.



షేక్స్పియర్

# విశ్వవిద్యాలయాలను కాపాడుకోవాలి

*విశ్వవిద్యాలయాలు విద్యా కేంద్రాలుగా మాత్రమే కాదు అవి ప్రకృతి వనరులు, పర్యావరణ పరిరక్షణ కేంద్రాలుగా ప్రభుత్వాలు గుర్తించాలి. 400 ఎకరాల భూమికి సంబంధించిన వివాదాన్ని సృష్టించింది విశ్వవిద్యాలయం కాదు, విద్యార్థులు కాదు అలాగే పర్యావరణాన్ని రక్షించేవిధంగా అభివృద్ధి జరగాలని రాహుల్ గాంధీ ఆలోచన కాబట్టి అందరికీ ఆమోద యోగ్యమైన పరిష్కారాన్ని సూచించవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను తీర్చిదిద్ది బడ్జెట్ నిధులను కేటాయించి క్రమం తప్పకుండా బోధనా సిబ్బందిని నియమించి మౌలిక వసతులను కల్పించి విద్యా ప్రమాణాలను పెంచి విశ్వవిద్యాలయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాల పైనే ఉన్నది. ఆ విధంగా ప్రభుత్వాలు ఆలోచన చేసి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కాపాడుతాయని ఆశిద్దాం.*



డాక్టర్ తిరుణహరి శేషు

విద్యా వ్యవస్థలో విశ్వవిద్యాలయాలకు ఒక ప్రత్యేక గౌరవం ఉంది. విజ్ఞాన కర్మాగారాలుగా బోధనలో పరిశోధనలో నూతన ఆవిష్కరణలకి విశ్వవిద్యాలయాలు వేదికలుగా నిలబడ్డాయి. ఇటీవల కొత్త నలంద విశ్వవిద్యాలయ క్యాంపస్‌ని ప్రారంభిస్తున్న సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంఅంటే ఒక గౌరవం, విలువ, అద్భుతమని చెప్పారంటే విద్యా వ్యవస్థలో విశ్వవిద్యాలయాలకి ఎంత ప్రాధాన్యత ఉందో అర్థమవుతుంది. విజ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేసే విశ్వవిద్యాలయాలను కాపాడుకోవటం ఒక సామాజిక బాధ్యతగానే చూడాలి. ఒకనాడు అద్భుతాలు సృష్టించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వాల అలసత్వం వలన నేడు తమ పూర్వ వైభవాన్ని కోల్పోతున్నాయి. 2024 నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) జాబితాలో మొదటి పది స్థానాలలో దేశంలో ఏ ఒక్క విశ్వవిద్యాలయం స్థానం దక్కించుకోలేకపోయిందంటే విశ్వవిద్యాలయాల ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఎన్ఐ ఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో మొదటి వంద ర్యాంకులలో తెలంగాణ రాష్ట్రం నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సియు) 28వ ర్యాంక్ ఉస్మానియా విశ్వవిద్యాలయం 43వ ర్యాంకును దక్కించుకున్నాయి. గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నుండి విశ్వవిద్యాలయాలకు సహకారం దక్కక పోవటం వలన విశ్వవిద్యాలయాలు తమ పూర్వ వైభవాన్ని కోల్పోతున్నాయనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం కేటాయించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయనే ఆరోపణలు, విశ్వవిద్యాలయాలకు చెందిన భూములను ప్రభుత్వాలు ఇతరత్రా అవసరాలకు వినియోగించటంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరుఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీదా! తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్నిదా! అనే వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆ భూమిని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చరల్ కార్పొరేషన్ (టిజిఐఐసి) ద్వారా అభివృద్ధి చేసి పారిశ్రామిక అవసరాల కోసం వినియోగించాలనే ప్రభుత్వ నిర్ణయం పట్ల హెచ్‌సియు విద్యార్థుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. విశ్వవిద్యాలయానికి చెందిన 400 ఎకరాల భూమిని కేంద్రప్రభుత్వ సహకారంతో నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004లో ఐ ఎం జి భారత్ అకాడమీ ప్రైవేట్ సంస్థకి అప్పగించడం జరిగింది. బదులుగా రాష్ట్ర ప్రభుత్వం గోపనపల్లి వద్ద 397 ఎకరాల భూమిని హెచ్ సియుకి అప్పగించారు. ఎన్నికలకి ముందు



నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విలువైన విశ్వవిద్యాలయ భూమిని హడావుడిగా ప్రైవేట్ సంస్థకి కట్టబెట్టటానికి తీసుకున్న నిర్ణయాన్ని 2006లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడంతో ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూఐఎంజి సంస్థ కోర్టులను ఆశ్రయించటం 2024లో హైకోర్టు సుప్రీం కోర్టులు ఐఎంజి సంస్థకి కేటాయించిన భూమిని ప్రభుత్వానికి చెందిన భూమిగానే తీర్పుఇవ్వటంతో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న 400ఎకరాల భూమిపై యాజమాన్య హక్కు ఎవరిది? అనేది ఒక వివాదం అయితే స్వాధీనం చేసుకున్న భూమిపై ఉన్న జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తూ పర్యావరణానికి నష్టం చేసే విధంగా ప్రభుత్వం ఆ భూమిని వినియోగంలోకి తేబోతుంది? అనేది మరొక అభ్యంతరం. జై తెలంగాణ, జై ఆంధ్ర ఉద్యమాల నేపథ్యంలో 6 పాయింట్ ఫార్ములాలో భాగంగానే 1973లో హెచ్ సియు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 2300 ఎకరాల భూమిని కేటాయించింది ఆ కేటాయించిన భూమిలో నుండే 2004లో రాష్ట్రప్రభుత్వం 400 ఎకరాల భూమిని తీసుకొని ఐఎంజి సంస్థకి కేటాయించింది కాబట్టి సాంకేతికంగా కోర్టు తీర్పులు ప్రభుత్వ భూమిగా పరిగణించినా ఆ భూమి విశ్వవిద్యాలయానికి చెందినదే అని విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారుల వాదన. 400ఎకరాల భూమి విషయంలో విశ్వవిద్యాలయ విద్యార్థుల నుండి పర్యావరణ వేత్తల నుండి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఇలాంటి సున్నితమైన విషయంలో ప్రభుత్వం పట్టుదలకు పోకుండా పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాటి ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నుండి సేకరించిన భూమి తిరిగి విశ్వవిద్యాలయానికి కేటాయించటం సమంజసం. ఈ విషయంలో ప్రభుత్వం వెనుకకు తగ్గటం అంటే ప్రభుత్వం ఓడిపోయినట్టు కాదు ప్రజా ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి విలువ ఇచ్చి తననిర్ణయాన్ని పునఃసమీక్ష చేసుకున్నట్లుగానే భావించాలి. గతప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ భూములను వాడుకోవాలని భావించినప్పుడు విద్యార్థుల నుండి వచ్చిన వ్యతిరేకతతో ప్రభుత్వం తన ఆలోచనను విరమించుకున్న విషయాన్ని గమనించాలి. కాకతీయ విశ్వవిద్యాలయంతో పాటు రాష్ట్రంలోని అనేక విశ్వవిద్యాలయాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయి కాబట్టి విశ్వవిద్యాలయాల భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. విశ్వవిద్యాలయాలు విద్యా కేంద్రాలుగా మాత్రమే కాదు అవి ప్రకృతి వనరులు, పర్యావరణ పరిరక్షణ కేంద్రాలుగా ప్రభుత్వాలు గుర్తించాలి. 400 ఎకరాల భూమికి సంబంధించిన వివాదాన్ని సృష్టించింది విశ్వవిద్యాలయం కాదు, విద్యార్థులు కాదు అలాగే పర్యావరణాన్ని రక్షించేవిధంగా అభివృద్ధి జరగాలని రాహుల్ గాంధీ ఆలోచన కాబట్టి అందరికీ ఆమోద యోగ్యమైన పరిష్కారాన్ని సూచించవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగాప్రభుత్వ విశ్వవిద్యాలయాలను తీర్చిదిద్ది బడ్జెట్ నిధులను కేటాయించి క్రమం తప్పకుండా బోధనా సిబ్బందిని నియమించి మౌలిక వసతులను కల్పించి విద్యా ప్రమాణాలను పెంచి విశ్వవిద్యాలయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాల పైనే ఉన్నది. ఆ విధంగా ప్రభుత్వాలు ఆలోచన చేసి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కాపాడుతాయని ఆశిద్దాం. •

# జలకాలుష్యంతో మానవాళికి ముప్పు

డాక్టర్. పి.ఎస్. చారి

నదులు పర్యావరణ వ్యవస్థకు కీలకమైనవని. అవి వరద నియంత్రణ, వాతావరణ మార్పు, జీవ వైవిధ్యానికి కూడా సహాయపడతాయి. కానీ ప్రపంచ వ్యాప్తంగా నదులు ప్రమాదంలో ఉన్నాయి. వాతావరణమార్పు, బాధ్యతారహిత అభివృద్ధి ప్రాజెక్టుల వల్ల అవి మరింతగా విచ్ఛిన్నం, కలుషితమవుతూ బలహీనపడుతున్నాయి. నదులు ప్రమాదంలో ఉన్నప్పుడు, మన సమిష్టి భవిష్యత్తు కూడా అంతే ప్రమాదంలో ఉంది. ఆరోగ్యకరమైన నదులు, పరిశుభ్రమైన నీటిని పొందడం మనందరినీ కలిపే ప్రాథమిక మానవ హక్కులు. మంచినీటి జాతులు 1970నుండి 83 శాతం క్షీణతను చూశాయి. ఇది భూసంబంధమైన లేదా సముద్ర వాతావరణాలలో అనుభవించిన క్షీణత రేటు కంటే రెండింతలు. ప్రపంచవ్యాప్తంగా నదుల క్షీణత, కాలుష్యం ఒక ముఖ్యమైన పర్యావరణ సమస్య. ఇది ప్రధానంగా పారిశ్రామికవ్యర్థాలు, శుద్ధిచేయని మురుగునీరు, వ్యవసాయ ప్రవాహం, ప్లాస్టిక్ వ్యర్థాలు, పట్టణీకరణ, అటవీ నిర్మూలన, తగ్గిన నీటివడపోత పెరిగినకోత, వాతావరణ మార్పు మొదలైన కారణాల వల్ల సంభవిస్తుంది. గంగా, యమునా సిటారమ్, యాంగ్జీ మతం జారియాచులో నది వంటి ప్రధాన నదులు ప్రపంచవ్యాప్తంగా అత్యంత కలుషితమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఇవి తరచుగా కలుషితమైన నీటి వనరుల కారణంగా జీవవైవిధ్యం కోల్పోవడం, నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు, పర్యావరణ అంతరాయం, జలజీవులు మానవ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. వాతావరణ మార్పు, భూ వినియోగం వల్లప్రపంచవ్యాప్తంగా 402 బేసిన్లలో నదీ ప్రవాహం తగ్గింది. ఇది2000 సంవత్సరం నుండి ఐదురెట్లు పెరుగుదల. పరిశోధకులు 89 దేశాలలో 75,000 కంటే ఎక్కువ నీటివనరులను సర్వేచేశారు. 40శాతానికిపైగా తీవ్రంగా కలుషితమైందని కనుగొన్నారు. ఒక నివేదిక ప్రకారం 90దేశాలు, ముఖ్యంగా ఆఫ్రికా, మధ్య, ఆగ్నేయాసియాలో నదీ క్షీణతను ఎదుర్కొంటున్నాయి. 2030నాటికి మానవాళిలో సగానికిపైగా కరువు, వరదలు, మురుగు నీటికాలుష్యం, తగినంత నీటినాణ్యత లేని దేశాలలో నివసిస్తారు. 47 దేశాలు అంతర్జల వనరుల నిర్వహణనిపూర్తిగా చేరుకున్నాయి. 63దేశాలు అంతర్జల వనరుల నిర్వహణ అమలును వేగవంతం చేయాలి. అయితే 73 దేశాలు అంతర్జల వనరుల నిర్వహణ కోసం పరిమిత సామర్థ్యాన్ని మాత్రమే కలిగి ఉన్నాయి. ప్రస్తుత పురోగతి రేటు ప్రకారం, ప్రపంచం 2049 నాటికి స్థిరమైన నీటి నిర్వహణను సాధిస్తుంది. దీనిఅర్థం 2030 నాటికి 100 కంటే ఎక్కువ దేశాలలో కనీసం 3.3 బిలియన్ల మంది ప్రజలు నీటి డిమాండ్లను సమతుల్యం చేయడానికి అసమర్థమైన పాలనను కలిగిఉండే అవకాశం ఉంది. భారతదేశంలో నదీకాలుష్యం నిర్వహణ భారతదేశంలో కూడా నదీ క్షీణత కాలుష్యం ఒకముఖ్యమైన పర్యావరణ సమస్య. ప్రధానంగా శుద్ధిచేయని మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు, వ్యవసాయ వ్యర్థాలు సరికాని వ్యర్థాలను పారవేయడం వల్ల ఇది సంభవిస్తుంది. దీనివలన కలుషితమైన నీరు మానవ వినియోగానికి పనికిరాకుండాపోతుంది. గంగా యమునా వంటి ప్రధాన నదులలో జలచరాలకు హాని కలిగిస్తుంది. 60శాతం కంటే ఎక్కువ మురుగునీరు నేరుగా నదులలోకి విడుదలవుతుంది. ఇదిదేశవ్యాప్తంగా తీవ్రమైన కాలుష్య సమస్యలకు దోహదం చేస్తుంది. భారతదేశంలోని ప్రధాన నగరాలురోజుకు 38,354 మిలియన్లీటర్ల మురుగు నీటిని ఉత్పత్తి చేస్తాయి. కానీ పట్టణ మురుగు నీటిశుద్ధి సామర్థ్యం 11,786మాత్రమే. భారతదేశంలో సగటు వార్షిక వర్షపాతం దాదాపు 4000 బిలియన్ క్యూబిక్ మీటర్లు అయినప్పటికీ, మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల దాదాపు 1122 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటివనరులు మాత్రమే వినియోగానికి అందుబాటులో ఉన్నాయి. కాలుష్యం నీటి నాణ్యతను క్షీణింపజేస్తుంది. కాబట్టి ఈనీటిలో ఎక్కువభాగం సురక్షితం కాదు. నీటికాలుష్యం భారతీయ వినియోగదారులకు, దాని పరిశ్రమకు వ్యవసాయానికి అందుబాటులోఉన్న నీటి మొత్తాన్ని తీవ్రంగా పరిమితం చేస్తుంది. భారతదేశంలో నదీ నిర్వహణను ప్రధానంగా జలశక్తి మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుంది. ప్రధానంగా భారతదేశంలో అత్యంత కలుషితమైన నదులలో ఒకటైన గంగాను శుభ్రపరచడం, పునరుజ్జీవింప జేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఐక్యరాజసమితి జనరల్ అసెంబ్లీ 2021-2030ని పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ దశాబ్దంగా ప్రకటించింది. •

# ప్రజావాక్కు



## అదనపు సిబ్బందిని నియమించాలి

రానురాను పెరుగుతున్న జనాభాగృహాలు గృహాల సముదాయాలుఆకాశహర్మ్యాలు, పరిశ్రమలువ్యాపార వాణిజ్య కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు విస్తృతస్థాయిలో ఏర్పడి సమయానుకూలమైన యాజమాన్య పద్ధతులు పర్యవేక్షణ అవలంబించకపోవడం వలన ప్రస్తుతం గత కీర్తి ప్రతిష్టలకు నోచుకోవడం లేదు. నగరాన్ని ఉదయంలో శుభ్రపరచడానికి సఫాయి ఉద్యోగులు తమ శక్తి వంచన లేకుండా ఏకాలమైనా విధులనునిర్వహిస్తుంటారు. వీధులను ఉడ్చుటకు సంవత్సరానికి ఒకసారి చీపురు కట్టలను, రక్షణకు కావలసిన చేతిగ్లౌజులు, మాస్కులు, చేతులు శుభ్రం చేసుకోవడానికి హ్యాండ్ వాష్‌తో కూడిన కిట్స్‌ను అందజేసేవారని ఈఉద్యోగులు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఈ కిట్స్‌ను అందజేయడం లేదని వాపోతున్నారు.

-దండంరాజు రాంచందర్ రావు, పాత బోయినపల్లి

## పామాయిల్ సాగును పెంచాలి

పామాయిల్ సాగును ప్రభుత్వం పెద్ద ఎత్తున వ్యవసాయ శాఖ ద్వారా ఉపాధి హామీ ద్వారా చేపడుతోంది. దీనివల్ల రైతులకు లాభంతో పాటు విభిన్న పంటలు సాగులోకి వచ్చేఅవకాశంఉంది. ఖమ్మంజిల్లాలో రెండుచోట్లా పామాయిల్ పరిశ్రమలు ఫామ్ చేయడం ఇందులో భాగం. దీనివల్ల స్థానికంగా ఉపాధిఅవకాశాలు పెరగడంతో పాటు రవాణా వ్యయం రవాణా సమయం తగ్గేఅవకాశం ఉంది. దీనివల్ల స్థానికంగానే నూనె ఉత్పత్తి కేంద్రాలు కూడా ప్రభుత్వ ఆధీనంలోని స్వయం సహాయక బృందాలు ద్వారా క్రయవిక్రయాలు జరిపించి వాటిని బలోపేతం చేయడానికి అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

## భారీ జరిమానాలు విధించాలి

రాష్ట్రంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడుతున్న వార్తలు నిత్యంపత్రికల్లో వస్తున్నాయి. కేసులు నమోదు చేస్తున్నారు. అయితే అందువలన అక్రమ తరలింపు ఆగే పరిస్థితిలేదు. అలాగే పట్టుబడిన బియ్యం కాలం గడిచే కొద్దీ పురుగు పట్టి ఎందుకూ పనికి రాని ప్రమాదంఉంది. అధికారులు చట్టపరమైన చర్యలు వేగవంతం చేసి, పట్టుబడిన బియ్యాన్ని వేలం వేయాలి. అక్రమాలకు పాల్పడిన వారికి భారీ జరిమానాలు విధించాలి.

- జి.రామకృష్ణ, ఏలూరు జిల్లా

## శాస్త్రం ఎన్నటికి తప్పకాదు

మార్చి 30వ తారీఖు ఉగాది పండుగ జరుపుకున్నాము. శ్రీ క్రోధికి వీడ్కోలు చెప్పి శ్రీ విశ్వావసుకు స్వాగతం పలికాము. రాజకీయ పార్టీలు అయిన కాంగ్రెసు, బి.ఆర్.ఎస్., బి.జె.పి. తెలుగుదేశం, వై.యస్.ఆర్.సి.పి. వారు ఉద్దండ పండితులను తమ పార్టీల కార్యాలయాలకు ఆహ్వానించారు. వారు విశ్లేషించి వినిపించిన పంచాంగ శ్రవణం పార్టీలకు శ్రవణానందకరంగా ఉంటే టి.వి.ల ముందు కూర్చుని వింటున్న వారికి కంపరం పుట్టించింది. ఎందుకంటే ఆ జ్యోతిష శాస్త్రవేత్తలు తమను పిలిచిన పార్టీలవారిని అతీతంగా పొగుడుతూ ఆకాశానికి ఎత్తేశారు పదవిలో నున్న పార్టీలు అమోఘంగా పాలిస్తున్నాయని, పదవి కోల్పోయిన పార్టీలు త్వరలోనే పాలనను చేపడతారని గట్టిగా శ్లాఘిస్తూ ఉద్ఘాటించారు. జ్యోతిష్య శాస్త్రం తర్కానికిచక్కని పరమాద్భుతమైన పురాతన సైంటిఫిక్ విద్య. రాబోయే చంద్ర సూర్యగ్రహణాలను గణించి రచించిరాసిన పంచాంగం ప్రకారం శ్రవణం చేస్తున్నప్పుడు, ఈ పండితులు చెప్పేవి ఒక రీతిగా లేవు. శాస్త్రంఎన్నటికీ తప్పుచెప్పదు. చెప్పేవారిలో దోషాలుంటే విని ఆచరించే వారు అనుభవించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ప్రజలతో చర్చించండి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోఉన్న12.769 గ్రామాలలో అధికారి ప్రజలతో చర్చకార్యక్రమం నిర్వహించాలి. ప్రతి అధికారి గ్రామాలలోని ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించాలి. కొన్ని రకాల దరఖాస్తులను ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలి. ప్రతి అధికారి ప్రతిగ్రామంలో పర్యటించే విధంగా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేవిధంగా కృషిచేయాలి. ప్రజల సమస్యలను ప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరిగితిరిగి విసిగివేసారిపోకుండా ప్రభుత్వ అధికారులే ప్రజలవద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరించేవిధంగాకార్యక్రమాలను రూపొందించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## నానాటికీ తీసికట్టుగా మానవ సంబంధాలు

మానవ సంబంధాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి. సంసార బంధాలు కూడాధర్మం తప్పుతున్నాయి. భార్యా భర్తలు వివాహేతర కారణాలవల్ల ఒకరినొకరిని హతమార్చడం, అలాగే ఆస్తితగాదాలతో హత్యలకుపాల్పడడం, ఈఅర్ధాంతర మరణాలు, అనైతిక సంబంధాలను అరికట్టే చర్యలు తీసుకోవాలి.

- ఎన్.గోపికృష్ణ, హైదరాబాద్

# భారీ దిగుమతులతో నష్టాల్లో కోకో రైతులు

కె. శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్‌లో 75 వేల ఎకరాలలో కోకో తోటల సాగు ఉంది. ఏలూరుజిల్లాతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కొబ్బరి, ఆయిల్ పామ్ తోటల్లో కోకో అంతర పంటగా ఉంది. ప్రపంచ కోకో ఉత్పత్తిలో మన దేశం ప్రపంచంలో 20దేశాల్లో 20వ స్థానంలోఉంది. మన దేశ అవసరాలకు తగిన విధంగా ఇక్కడ ఉత్పత్తి లేదు. 80 శాతం కోకోను ఇతర దేశాల నుండి మన దేశం దిగుమతి చేసుకుంటున్నది. ప్రపంచ కోకోఉత్పత్తిలో 70శాతం ఘనా, ఐవరీ కోస్ట్, నైజీరియా, కామెరూన్ వంటి పశ్చిమ ఆఫ్రికా దేశాలదే. ఘనా, ఇండోనేషియా దేశాల నుండి మనం అత్యధికంగా కోకోను దిగుమతి చేసుకుంటున్నాం. కోకోను చాక్లెట్లు, కేకులు, వివిధ ఆహార పదార్థాల తయారీలో ఉపయోగిస్తున్నారు. మనం ఉత్పత్తి చేసిన కోకో గింజలను కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో మోండలీజ్ (క్యాడ్బరీ) ప్రధాన కొనుగోలు కంపెనీగాఉంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇస్తున్నామని కంపెనీలు చెబుతున్నాయి. గత సంవత్సరం కంపెనీలు పోటీపడి అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కిలో గింజలను రూ.1040/ వరకు కొనుగోలు చేశారు. గత సంవత్సరం రైతుకు కిలో కోకో గింజలకు సరాసరి ధర రూ.749లు వచ్చింది. రాష్ట్రంలో 1992 నుండి కోకోతోటల సాగు ఉన్నా ఈవిధంగా ధర వచ్చిన సందర్భాలు లేవు. ఎన్నో కష్టనష్టాలకు గురై రైతులు కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నారు. ఈ సంవత్సరం కంపెనీలు సిండికేట్‌గా మారి అంతర్జాతీయ ధర ఇవ్వడం లేదు. పైగా అన్ సీజన్ (వర్షాకాలపు) గింజలు కొనుగోలు చేయడం లేదు. సీజన్ కోకో గింజలు ధర రోజురోజుకీ తగ్గించి వేస్తున్నారు. కంపెనీలు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉంది. మార్చి 6న ఏలూరు కలెక్టరేట్ ముందు వందలాది మంది కోకో రైతులు మహాధర్నా నిర్వహించారు. గుంటూరులోని ఉద్యానశాఖ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రాలు అందజేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇచ్చి కోకో గింజలు కొనుగోలు చేయాలని, పాత గింజలు వెంటనే కొనాలని, కంపెనీలు రైతులను పెడుతున్న ఇబ్బందులను తదితర సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోకో రైతులు కోరినా కంపెనీలు కనీసంగా పట్టించుకోలేదు. కోకో రైతులు సంఘటితంగా లేకపోవడం వలన కంపెనీలు సిండికేట్‌గా మారిఇబ్బంది పెడుతున్నాయి. కంపెనీలు రైతులను ఇబ్బందులు పెట్టే ధోరణితోనే ఉన్నాయి. పాత గింజల కొనుగోలుపై కంపెనీలు స్పష్టత ఇవ్వడం లేదు. కంపెనీలు మాత్రం అన్ సీజన్ గింజలు కొనలేమని, నాణ్యత లేదని బుకాయిస్తూ రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయి. అధికారులు, ప్రభుత్వం కూడా కంపెనీలు కొనాలని గట్టిగా చెప్పే పరిస్థితి కనిపించడం లేదు. ఒకవేళ చెప్పినా కంపెనీలు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇంతకుముందు లేని గ్రేడింగ్ విధానాన్ని ముందుకు తీసుకువచ్చారు. నాణ్యతాప్రమాణాలు గురించి మాట్లాడుతున్నారు. కంపెనీలు కొత్త గింజలు కొంటామని పాత గింజలు కొనలేమని చెప్పడం అన్యాయం. కొత్త గింజలు రూ.650 నుండి రూ.600 లకు ఇప్పుడు రూ. 550 లకు, రూ.500లకు ధర తగ్గించారు. ఈ ధర మరింత తగ్గిస్తామని కంపెనీలు రైతులను బెదిరిస్తున్నాయి. అన్ సీజన్ గింజలను రూ.200 నుండి రూ.240 లకు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ



కొనుగోలు కూడా నామ మాత్రమే. కోకో పంటను అత్యధికంగా సాగుచేస్తున్న ఏలూరు జిల్లాలోని ఒక్క పెదవేగి మండలంలోనే 500 టన్నుల వరకు అన్ సీజన్ (పాత గింజలు) రైతుల వద్ద నిల్వ ఉన్నాయి. మొత్తంగా 2 వేల టన్నుల వరకు పాత కోకోగింజలు రైతులు వద్దనే ఉండిపోయాయి. అన్ సీజన్, సీజన్ గింజలకు కొద్ది తేడా ఉన్నా ఇప్పటివరకు కంపెనీలు అవేమీ పట్టించుకోకుండా కొద్ది తేడాతో కొనుగోలు చేశాయి. ప్రస్తుతం పాత గింజలు కొనుగోలు చేయడం లేదు. అక్కడక్కడ కొనుగోలు చేసినా చాలా తక్కువ ధర ఇస్తున్నాయి. రైతులు గత్యంతరం లేక అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతుల వద్దనున్న గింజలు కొనుగోలు చేయకుండా వివిధ కంపెనీల ప్రతినిధులు, గింజల కొనుగోలుదారులు ఫోన్లు కూడా ఎత్తడం లేదు. ఇంటింటికి వచ్చి రైతులను బ్రతిమలాడి కోకో గింజలు కొనుగోలు చేసిన ట్రేడర్లు, కంపెనీల ప్రతినిధులు మొఖం చాటేస్తున్నారు. పైగా నిల్వ ఉంచిన గింజలను 'పచ్చళ్ల పట్టుకోండి' అంటూ రైతులను ఎగతాళి చేస్తూ అవమానిస్తున్నారు. సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఇటీవల ఎరువులు, పురుగు మందులు ధరలు, కూలీ ఖర్చులు పెరిగాయి. కోకో గింజలు ధర పెరిగిన తర్వాత కౌలురేట్లు పెరిగాయి. ప్రస్తుతంఎకరా కోకో తోటలకు రూ.లక్ష నుండిరూ.లక్ష 50వేల వరకు కౌలు ఉంది. ఎకరాకు ఎరువులు, పురుగు మందులు, కూలీఖర్చులు రూ.60వేల వరకు ఖర్చు అవుతున్నాయి. ప్రస్తుతం కౌలు రైతులు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కంపెనీలు సిండి కేట్‌గా మారి రైతులను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వం తగినంతగా జోక్యం చేసుకోకపోతే కోకో రైతులు తీవ్రసంక్షోభంలో కూరుకుపోతారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కంపెనీలు రైతుకు తగిన ధర ఇవ్వడంలేదు. కాబట్టి వ్యత్యాసపు ధరప్రభుత్వం చెల్లించే విధంగా రైతును ఆదుకునే విధంగాచర్యలు చేపట్టాలి. మన దేశ అవసరాలకు లక్షా20వేల టన్నుల అవసరం కాగాఇక్కడ దేశీయంగా ఉత్పత్తి జరుగుతున్నది 35 వేల టన్నులు మాత్రమే. మిగిలిన కోకోను దిగుమతి చేసుకుంటున్నాము. కోకో గింజల కంటే కోకో పొడి, బట్టర్ రూపంలో అత్యధికంగా దిగుమతులు జరుగుతున్నాయి. కంపెనీలు తమకు కావలసిన కోకోను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుని ఇక్కడ కోకో రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నాయి. ఎగుమతులు దిగుమతులు విధానంవలన కోకో రైతులు నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం వైపు నుండి తగిన జోక్యం లేదు. విదేశీ కోకో గింజల దిగుమతులు నిలుపుదలకు ఎటువంటి చర్యలు చేపట్టడంలేదు. ఫలితంగా దేశీయంగా రైతు నష్టపోవాల్సివస్తోంది. బహుళజాతి కంపెనీల కబంధహస్తాల్లో కోకో రైతు నలిగిపోతున్నాడు. ధర గురించి అడిగితే అధికారులు సప్లై డిమాండ్ సూత్రం చెబుతున్నారు. 80శాతం కోకోనుదిగుమతి చేసుకుంటున్న మనదేశంలో సప్లైఉన్నట్లా లేనట్లా? డిమాండ్ ఉన్నది గానీ సప్లైలేదు. మరి ఈ పరిస్థితుల్లో కోకో రైతుకు మెరుగైన ధర రావాల్సిన అవసరంఉంది. ఎందుకు రావడం లేదో సమాధానం లేదు. గత సంవత్సరం ఘనాలో పంట దెబ్బతిని దిగుబడులు లేవు కాబట్టి అంతర్జాతీయంగాకోకోకు డిమాండ్ పెరిగింది. ఈ సంవత్సరం ఆఫ్రికన్ దేశాల్లో దిగుబడులు పెరిగాయి కాబట్టి ధరతగ్గిందని చెప్తున్నారు. అయినా ప్రస్తుతం కిలో కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర రూ.700వరకు ఉంది. ఈధర రైతుకు రావడం లేదు. పైగా కంపెనీలు రైతులనుండి గింజలు కొనుగోలు చేయడం లేదు. ఇక్కడ రైతులు సంఘటితంగా లేకపోవడం వలన కంపెనీలు రైతులను నిలువుగా దోచుకుంటున్నాయి. కోకో గింజలకు కేంద్రప్రభుత్వం కనీసం మద్దతుధర ప్రకటించడం లేదు. •

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

04-4Pg5.qxd:04-4Pg5.qxd 1/1/02 5:54 AM Page 1



# బెంగాల్‌లో 25 వేల టీచర్ల నియామకాలు రద్దు

## మమతాబెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు షాక్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్లపై దర్యాప్తు చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ 25 వేల టీచర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఆ నియామకాలను రద్దు చేస్తూ గతంలో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సిజెఐ జస్టిస్ సంజీవ్‌ఖన్నా ధర్మాసనం సమర్థించింది. ఈ కుంభకోణంపై గతేడాది ఏప్రిల్‌లో కోల్‌కతా హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ (ఎస్‌ఎల్‌ఎస్‌టి) టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీనికింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

దీనిపై విచారణ జరిపిన సిజెఐ ధర్మాసనం ఫిబ్రవరి 10న తీర్పును రిజర్వులో పెట్టింది. తాజాగా తీర్పును వెలువరించింది. ఆ నియామక ప్రక్రియను కలుషితమైనది, కళంకమైనదిగా అభివర్ణించింది. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. ఆ నియామకాలు చెల్లవని స్పష్టం చేసింది. అయితే, ప్రభావిత ఉపాధ్యాయులకు కాస్త ఊరట కల్పించింది. ఈ నియామక ప్రక్రియ కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు అప్పటివరకు అందుకున్న వేతనాలు, ఇతర భత్యాలను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని వెల్లడించింది.

ఇక, మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే, దివ్యాంగ ఉపాధ్యాయులకు మానవతా కోణంలో ఊరట కల్పించింది. వారి విధుల్లో కొనసాగొచ్చని స్పష్టం చేసింది.

ఇక, ఈ కుంభకోణం వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని గతంలో హైకోర్టు సిబిఐని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ దీదీ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏప్రిల్ 4న విచారణ జరుపుతామని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ ప్రయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీకోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23లక్షల మందికిపైగా హాజరయ్యారు. తర్వాత ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు.

ఈ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థా ఛటర్జీని ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.



## ట్రంప్ సుంకాలపై కేంద్ర సర్కారు స్పందనేమిటి?

### లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ దిగుమతులపై సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌లపై కేంద్ర సర్కారు స్పందన తెలియజేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. గురువారం లోక్‌సభలో మాట్లాడిన రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్నారు. దీనిపై కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈసందర్భంగా భారత్-చైనా వివాదాన్ని ఆయన ప్రస్తావిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. 'చైనా భారత్‌కు చెందిన 4 వేల కి.మీ.పైగా భూభాగాన్ని ఆక్రమించింది. దీనిపై ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపదిముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. అక్కడి రాయబారి ద్వారా ఈ విషయం బయటపడింది. దాన్ని తిరిగి తీసుకోవాలి' అని రాహుల్ పేర్కొన్నారు.

ఇక, రాహుల్ వ్యాఖ్యలకు బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ గట్టిగా బదులిచ్చారు. ఎవరి హయాంలో చైనా ఈ ప్రాంతాన్ని అధీనంలోకి తీసుకుందో అందరికీ తెలుసన్నారు. ఢోక్లాపై ప్రతిష్ఠంభన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి సూప్ ఎవరుతాగారో తెలుసని రాహుల్‌పై విమర్శలు చేశారు. ఇలాంటి అంశంపై రాజకీయాలు చేయడంవల్ల ఏఫలితం ఉండదన్నారు. గతంలో జరిగిన తప్పిదాలకు వారి (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) సమాధానం చెప్పాలన్నారు.

అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లతో పోలిస్తే.. తాము సగం మేర మాత్రమే వసూలు చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ క్రమంలో భారత్ తమకు వాణిజ్య భాగస్వామి అని చెబుతూనే.. ట్రంప్ సుంకాల బాంబు వేశారు. భారత్ తమ ఉత్పత్తులపై సగటున 52 శాతం సుంకం విధిస్తున్నందున, తాము 27 శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు.



## తుర్కియేలో చిక్కుకున్న విమానం

### 200 మంది మిలిటరీబేస్ ఎయిర్‌పోర్టులోనే..

**ముంబయి, ఏప్రిల్ 3:** లండన్‌నుంచి ముంబయికి రావాల్సిన విమానం తుర్కియేలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. దానితో అక్కడి మారుమూల విమానాశ్రయంలో బుధవారం రాత్రి నుంచి 200మంది భారత ప్రయాణీకులు చిక్కుకు పోయారు. లండన్‌నుంచి వర్జిన్ అట్లాంటిక్ విమానం ముంబయికి బయలుదేరింది. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా తుర్కియేలోని మారుమూల ప్రాంతంలోని దియార్‌బకిర్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. అయితే ల్యాండ్ అయ్యే సమయంలో సాంకేతిక సమస్య తలెత్తిందని ప్రయాణీకులు చెప్పారు. దాంతో సుమారు 20 గంటలుగా ప్రయాణీకులు అక్కడే చిక్కుకుపోయారు. వారిలో 200 మందికిపైగా భారతీయులున్నారని మీడియా కథనాలు తెలిపాయి. అయితే తిరిగి వారు ఎప్పుడు గమ్యస్థానం చేరతారనే దానిపై స్పష్టతలేదు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లగురించి విమానయాన సంస్థనుంచి ఎలాంటిప్రకటన రాలేదు. అయితే ప్రస్తుతం ఎదురైన సమస్యను పరిష్కరించేందుకు కావాల్సిన సౌకర్యాలు ఆ విమానాశ్రయంలో లేవని ఒక ప్రయాణీకుడు వాపోయాడు. సాధ్యమైనంత సత్వరమే రవాణా ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులను కోరారు. తమకు విమానాశ్రయంలో తగిన సౌకర్యాలు లేవని అది మిలిటరీ బేస్‌కావడంతో అక్కడినుంచి బయటకు వెళ్లడానికికూడా వీలు లేదని ఆయన వాపోయారు.

## థాయ్ ప్రజల జీవితంలో రామాయణం ఒకభాగం



### బ్యాంకాక్‌లో ప్రధాని మోడీ

**బ్యాంకాక్, ఏప్రిల్ 2:** థాయిలాండ్‌ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసంలోని గాథలు ఒక భాగమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. బిమ్స్‌టెక్‌సదస్సులో పాల్గొనేందుకు ప్రధానిమోడీ థాయిలాండ్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడుతూ థాయిలాండ్ ప్రజలతో భారత్ సంబంధాలు చిరకాలంగా పెనవేసుకుని ఉన్నాయన్నారు. దక్షిణాసియా ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన ఏడుదేశాల కూటమి అయిన బంగాళాఖాతప్రాంత బహుళరంగ, సాంకేతియ, ఆర్థిక సహకార కూటమి (బిమ్‌స్టెక్) సదస్సుకోసం రెండురోజులపాటు ప్రధానిమోడీ థాయిలాండ్‌కు వచ్చేసారు. థాయిలాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రతో భేటీ అనంతరం మోడీ మాట్లాడుతూ భారత్ థాయిలాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలతో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది. అయుతయనుంచి నలందావరకూ మేధావుల రాకపోకలు సాగించారని రామాయణ గాథలు థాయ్‌ప్రజల జీవితాల్లో ఒక భాగం అయ్యాయన్నారు. సంస్కృతి, పాళీ, భాషల ప్రభావం నేటికీ ఇరువురి సాంప్రదాయాల్లో ప్రతిబింబిస్తుందని నా పర్యటన సందర్భంగా 18వ శతాబ్దపు రామాయణ కుడ్యచిత్రాల ఆధారంగా ఒక స్మారక స్టాంపును విడుదలచేసిన థాయిలాండ్ ప్రభుత్వానికి మనసారా కృతజ్ఞతలు చెపుతున్నట్లు మోడీ పేర్కొన్నారు.

భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ ఇండో పసిఫిక్ విజన్‌లో థాయిలాండ్‌ది కీలక పాత్ర అని మోడీ అన్నారు. తమ రెండుదేశాలు అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయని విస్తరణ వాదాన్ని కాదని చైనానుద్దేశించి పరోక్ష వ్యాఖ్యలుచేసారు. ప్రస్తుత సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఇటీవల సంభవించిన భూకంపంలో మృతిచెందిన వారికి భారత్ తరపున సంతాపం తెలిపారు. ఈసదస్సుకు హాజరయిన దేశాల్లో థాయిలాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్; మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు కూడా వచ్చారు. బ్యాంకాక్‌పర్యటనలో భాగంగా మోడీ పదవ రామగా కూడా ప్రసిద్ధుడైన థాయ్‌రాజు మహా వజిరలాంగ్‌కోమ్‌ను కూడా కలుసుకున్నారు.

## కర్ణాటకలో ఓలా, ఊబర్, ర్యాపిడోలపై నిషేధం

**బెంగళూరు, ఏప్రిల్ 3:** రాష్ట్రంలో ఓలా, ఊబర్, ర్యాపిడోలకు చెందిన బైక్ ట్యాక్సీ సేవలను నిలిపివేయాలని, ఆరువారాల్లోపు రాష్ట్రప్రభుత్వం ఇందుకు సంబంధించిన కార్యాచరణ అమలుచేయాలని కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. ఉబెర్ ఇండియా సిస్టమ్స్, ఎఎన్‌ఐ టెక్నాలజీస్ (ఓలా), ర్యాపిడో వంటివి రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్నాయి. వారి దరఖాస్తులు 2022లోనే దాఖలుచేసాయి. టూవీలర్లను ట్రాన్స్‌పోర్టు వాహనాలుగా పరిగణించాలని దరఖాస్తుచేసాయి. హైకోర్టు జస్టిస్ శ్యామ్‌ప్రసాద్ ఈ దరఖాస్తులన్నింటినీ పరిశీలించి వాటిని డిస్మిస్‌చేసారు. ఓలా, ఉబేర్; రాపిడోలు వారివారి బైక్‌ట్యాక్సీలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వం కూడా వీటికి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని ఆదేశించింది. ఈ సంస్థలు దాఖలుచేసిన పిటిషన్ల విచారణలో తాత్కాలిక ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకుని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం ఆరువారాలపాటు మాత్రమే అనుమతి ఉంది. ఆ తర్వాత వాటిని రాష్ట్రంలో పూర్తిగా నిషేధించాలిస ఉంటుంది. 1988 మోటారు వాహణచట్టం సెక్షన్ 93 కింద రాష్ట్రప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసేంతవరకూ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకూడదని హైకోర్టు ఆదేశించింది. బైక్‌ట్యాక్సీలు అక్రమమని వాణిజ్య వాహనాలుగా ఎంతమాత్రం తిరగడానికి వీలులేదని వాదించింది. ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన హైకోర్టు ఆరువారాల్లోపు వీటినినిషేధించాలని ఆదేశాలు జారీచేసింది.

## జనంలేని దీవులపైనా ట్రంప్ ప్రతీకార సుంకాలు

### రష్యా, ఉత్తరకొరియా, బెలారస్‌లకు మినహాయింపులు

**వాషింగ్టన్, ఏప్రిల్ 3:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచదేశాలపై తమ సుంకాలనుప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అంటార్కిటికా దీవులపైనా ఆయన ట్యారిఫ్‌లు ప్రకటించారు. జనసంచారంలేని దీవులపైనా ఆయన సుంకాలు విధించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉంది. ఆస్ట్రేలియా నియంత్రణలోని హియర్డ్, మెక్‌డొనాల్డ్ ఐలాండ్‌లపై ట్రంప్ 10శాతం సుంకాలు విదిస్తున్నట్లుప్రకటించారు. ఈ చర్యపై ఆదేశ ప్రధాని ఆంతోని అల్బనీస్ తీవ్రంగ ఆస్పందించారు. ట్రంప్ ట్యారిఫ్‌లనుంచి భూమిపై ఎక్కడా రక్షణలేదని, ఇది స్నేహితుడు చేసే చర్యకాదన్నారు. యుఎస్ దిగుమతులపై తాము పరస్పర సుంకాలు విధించబోమన్నారు. ఈ దీవులు ఆస్ట్రేలియన్ భూభాగంలోనివిగా ఉండటమే ట్యారిఫ్ విధింపునకు కారణమని వైట్‌హౌస్ అధికారి అన్నారు. ఆస్ట్రేలియానుంచి ఈ దీవులకు చేరుకునేందుకు రెండు వారాల సమయం పడుతోంది. అగ్నిపర్వతాల క్రియాశీలక ప్రాంతాలైన ఇక్కడ ఎక్కువగా సీల్స్, పెంగ్విన్‌లు ఇతర పక్షులు ఆవాసం ఉంటాయి. శాశ్వత జనావాసం ఉండదు. ఇదిలా ఉంటే ఆర్కిటిక్ మహాసముద్రంలోని అగ్నిపర్వత ద్వీప్‌జాన్‌మాయెన్‌పైకూడా ట్రంప్ పదిశాతంసుంకం విధించారు. ఇది నార్వేలోని ట్రోమ్సోకు ఉత్తరాన 580మైళ్ల దూరంలో ఉంటుంది. ధృవపు ఎలుగుబంట్లు కూడా ఉంటాయి. పర్యాటకులకు మాత్రమే ఇక్కడ అనుమతి. నార్వే దిగుమతులపైనా ట్రంప్ 15 శాతం సుంకం విధించడం గమనార్హం. ఇప్పటికే చైనాపై 20శాతం అమలుచేస్తుంటే అదనంగా సుంకాల విధింపుతో మొత్తం చైనా దిగుమతులపై 54శాతం సుంకం విధించారు.

అదేవిధంగా రష్యాకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ దేశానికి అదనపు సుంకాలుప్రతీకార సుంకాలు లేవు. అదేమంటే ఇప్పటికే ఆంక్షలు అమలులో ఉన్నాయని చెపుతున్నారు. అదే విధంగా స్పెయిన్, మెక్సికో, కెనడాలపైనా సుంకాలు ముందునుంచి చెప్పినట్లుగానే విధించారు.

## లోక్‌సభలో బుల్‌డోజ్ చేసి వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించారు

### - సోనియా గాంధీ ధ్వజం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** వక్ఫ్ సవరణల బిల్లును లోక్‌సభలో బుల్‌డోజ్‌చేసారని కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ ఆరోపించారు. వివాదాస్పద పరిస్థితులు, ఉద్రిక్త వాతావరణం మధ్య లోక్‌సభలో వక్ఫ్‌సవరణ బిల్లు 2024 ఆమోదం పొందిందని అన్నారు. వక్ఫ్ బిల్లు విషయంలో తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని సోనియా తెలిపారు. ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన దాడిగా ఆమె అభివర్ణించారు. దేశ రాజకీయాల్లో తీవ్ర వివాదానికి కారణమైన వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. నేడు ఈ బిల్లు రాజ్యసభ ముందుకు వచ్చింది ఈ నేపథ్యంలో ఎగువ సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం అయింది. గురువారం ఉదయం పార్లమెంటు సెంట్రల్ హాలులోజరిగిన సమావేశంలోసోనియా మాట్లాడుతూ లోక్‌సభ ప్రొసీడింగ్స్ మొత్తం బుల్‌డోజ్‌చేసారని ఆరోపించారు. 12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్ష సభ్యులక ఎక్కువ అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ఈ బిల్లు దేశప్రయోజనాలు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ ఆందోళన వ్యక్తంచేసారు. ఈ బిల్లు ఎగువసభకు వెళ్లిందని, అక్కడ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ ఎంపిలకు సూచించారు. ప్రతిపక్ష పార్టీల సమన్వయంతో ఈ బిల్లును తిప్పికొట్టాలన్నారు. రాజ్యాంగాన్ని కేవలం కాగితానికి పరిమితంచేస్తూ మోడీప్రభుత్వం దేశాన్ని అగాథంలోకి నెడుతోందనిరాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమే బిజెపి ప్రధాన ఉద్దేశ్యమని సోనియా గాంధీ అన్నారు. కాగా వక్ఫ్‌సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం 12 గంటలకు ఈ బిల్లును కేంద్ర న్యాయ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 12 గంటలపాటు చర్చలుజరిపి అర్ధరాత్రి 12 వరకూ కొనసాగించారు.

## వాల్‌స్ట్రీట్‌కు సుంకాల ఎఫెక్ట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 3:** ప్రపంచదేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల జాబితాతో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అమెరికా వాల్‌స్ట్రీట్ మొత్తం బ్లడ్‌బాత్‌మాదిరిగా తయారయింది. ప్రతీకార సుంకాలమూలంగా వాణిజ్యయుద్ధానికి తెరతీసినట్లుగానే కాకుండా అగ్రరాజ్యం ఆర్థిక మాంద్యంలోకి వెళుతుందన్న భయాలునెలకొన్నాయి. ఇది అక్కడి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనితోప్రధానసూచీలు భారీగా పతనం అయ్యాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10గంటలకు డౌజోన్స్ 1500 పాయింట్లకుపైగా నష్టంతో 40,665 వద్దట్రేడ్‌అయింది. నాస్‌డాక్ సుమారు ఐదుశాతంమేర క్షీణిస్తే ఎస్‌అండ్‌పి 500 నాలుగుశాతం కుదేలయింది. ప్రధానమైన షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తుతున్నాయి. నైకీ 12శాతంమేర పతనం అయితే యాపిల్‌షేర్లు 9శాతం నష్టపోయాయి. ఐఫోన్లకు ప్రధాన సరఫరాదారుగా ఉన్నచైనాపై 54శాతం అమెరికా భారీ సుంకాలు విధించడంతో సప్లయిచెన్‌కు అవరోధంఏర్పడుతుందన్న ఆందోళనలతో ఆ కంపెనీలు షేర్లు భారీగా కుంగిపోయాయి. మరోవైపు చిప్‌తయారీ కంపెనీ ఎన్విఇడియా విషయంలోనూ ఇదే తరహా భయాలు నెలకొనడంతో ఆకంపెనీషేర్లుకూడా పతనం అవుతున్నాయి.

## బొలీవియాపై నిత్యానంద నజర్!

### భూ ఆక్రమణలకు పాల్పడటంతో సర్కారు అప్రమత్తం



**లాపాజ్(బొలీవియా), ఏప్రిల్ 3:** లైంగిక వేధింపులు, చిన్నారుల కిడ్నాప్ వంటి కేసులు ఎదుర్కొంటూ దేశం నుంచి పారిపోయిన నిత్యానంద స్వామి అజ్ఞాతంలోనే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దక్షిణ అమెరికా దేశం బొలీవియాపై ఇపుడు ఆయన కన్నుపడినట్లు తెలిసింది. అక్కడ భూఆక్రమణకు యత్నించిన నితానయనంద సన్నిహితులు స్థానిక తెగలతో భూమి లీజుకు సంబంధించి ఒప్పందాలుచేసుకున్నట్లు తేలింది. ఈ విషయం బహిర్గతం కావడంతో కైలాసతో సంబంధఉన్న 20మందిని అరెస్టుచేసిన అక్కడి అధికారులు వారి సొంత దేశాలకు పంపించారు. కైలాసతో సంబంధం ఉన్న కొందరు వ్యక్తులు ఇటీవల బొలీవియాలో పర్యటించారు. ఈ క్రమంలో కార్చిచ్చును ఎదుర్కొనడంతో స్థానిక ప్రజలకు సాయపడిన వీరు ఏకంగా అక్కడి భూమిపై కన్నేసారు. వాటి లీజుకోసం స్థానిక తెగలతో ఒప్పందాలుకూడాచేసుకున్నారు. అధనయక్షుడు లూయిస్ ఆర్స్‌తోనూ కైలాస ప్రతి నిధులు ఫోటోలు దిగారు. చివరకు రెండు లక్షల డాలర్లు చెల్లిస్తే ఒప్రాంతాన్ని 25 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేందుకు స్థానికతెగ ప్రతినిధి అంగీకరించారు. అయితే కైలాస ప్రతినిదులు మాత్రం వెయ్యిసంవత్సరాల లీజుతోపాటు అక్కడ గగనతల వినియోగం సహజవనరుల తవ్వకం వంటి అంశాలనుప్రతిపాదించారు. వీటిపై బొలీవియా పత్రిక ఒకటి ప్రముఖంగా కథనం ప్రచురించింది. అప్రమత్తం అయిన ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. కైలాసతో సంబంధం ఉన్న 20 మందిని అరెస్టుచేసింది. ఒప్పందాలను రద్దు చేసింది. ఈ వ్యక్తులను భారత్;చైనా, అమెరికాలకు పంపించివేసింది. వీరు పర్యాటకులుగా అనేకసార్లు బొలీవియాలోకి ప్రవేశించారని, ఈ క్రమంలోనే స్థానికులతో ఒప్పందాలుచేసుకున్నారన్నారు. గతఏడాది నవంబరునుంచికొంత మంది అక్కడే ఉండిపోయారని గుర్తించామన్నారు. బొలీవియా విదేశీ వ్యవహారాల మంత్రి మాట్లాడుతూ వివాదాస్పద యునైటెడ్ స్టేట్స్ ఆఫ్‌కైలాసతో ఎలాంటిదౌత్యసంబంధాలు కొనాసగించడం లేదన్నారు. నిత్యానంద కైలాస అనే ప్రాంతంలో ఆశ్రమం స్థాపించినట్లు వార్తలువచ్చాయి. ఈక్వెడార్ సమీపంలో ఒక చిన్నదీవిని కొనుగోలుచేసి దానికి కైలాసం అని పేరుపెట్టినట్లు నిత్యానందవెల్లడించారు. ఒకకేసుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం కూడా నిత్యానంద ఈక్వెడార్‌లో ఉన్నట్లు హైకోర్టుకు తెలిపింది.

## ఆస్తులు వెల్లడించడానికి సుప్రీంకోర్టు జడ్జిలు ఓకే

### ఫుల్ కోర్టు సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తమ ఆస్తులను బహిర్గతం చేసేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో ఈ ప్రతిపాదనకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించారు. ఇటీవల న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్లకట్టల వివాదం నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఏప్రిల్ 1న సుప్రీంకోర్టు న్యాయమూర్తులంతా సమావేశమయ్యారు. అందులో తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేందుకు వారంతా సుముఖత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 30 మంది జడ్జీలు తమ ఆస్తులకు సంబంధించి డిక్లరేషన్లను సమర్పించారు. వీటిని త్వరలోనే సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందపర్చనున్నారు. అయితే ఇదంతా స్వచ్ఛందంగా జరుగుతున్న ప్రక్రియేనని సుప్రీంకోర్టు వెబ్‌సైట్ వెల్లడించింది.

ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. సుప్రీంకోర్టు జడ్జీలు ప్రమాణస్వీకారం చేయగానే తమ ఆస్తుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి సమర్పించాలని ఉంటుంది. అయితే, వాటిని బహిర్గతం చేయాలన్న తప్పనిసరి నిబంధనేదీ లేదు. సుప్రీం వెబ్‌సైట్‌లో న్యాయమూర్తుల ఆస్తుల డిక్లరేషన్ల కోసం ఇప్పటికే ఓ సెక్షన్ ఉంది. కానీ, గత కొన్నేళ్లుగా అందులో ఎలాంటి అప్‌డేట్స్ లేవు. తాజా నిర్ణయంతోనే త్వరలోనే సుప్రీం న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు బహిర్గతం కానున్నాయి. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేసిన జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో భారీఎత్తున నోట్ల కట్టలు బయటపడినట్లు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్ని ప్రమాదం జరగడంతో.. ఆర్పేందుకు వెళ్లిన సిబ్బందికి అనుకోకుండా అక్కడ భారీగా నోట్ల కట్టలు దర్శనమిచ్చాయి. ఇది వివాదాస్పదం కావడంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీచేస్తూ కేంద్ర న్యాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మరోవైపు.. ఈ వ్యవహారంపై విచారణకు సుప్రీంకోర్టు కమిటీ ఏర్పాటు చేసింది.

## రన్యారావుకు బులియన్ మర్చంట్ సకారియా జైన్ సాయం!

### గోల్డ్‌స్మగ్లింగ్‌లో వెలుగులోకి వస్తున్న మరికొన్ని నిజాలు



**బెంగళూరు, ఏప్రిల్ 3:** కన్నడ నటి రన్యారావు బంగారం అక్రమరవాణా కేసులో డిఆర్‌ఐ తన రిమాండ్ రిపోర్టులో మరికొన్ని ఆసక్తికర అంశాలు వెల్లడించింది. ఆభరణాల వ్యాపారి సాహిల్ సకారియా జైన్ కీలకపాత్ర పోషించారు. బంగారం అక్రమ లావాదేవీల విషయంలో ఆమెకు సహకరించడమే కాకుండా హవాలా నగదు బదలీలకూ సాయం చేసినట్లు తెలిపింది. రూ.40 కోట్ల విలువైన 49.6 కిలోల బంగారం అక్రమ లావాదేవీల్లో రన్యారావుకు సహకరించడంలో సాహిల్ కీలకపాత్ర పోషించాడని తెలిపింది.

దుబాయ్‌కు సుమారు 38 కోట్లు, బెంగళూరులోని రన్యాకు రూ.1.73 కోట్ల హవాలా సొమ్మును బదలీచేయడంలో సాయంచేసినట్లు అంగీకరించాడు. మార్చి 4న రన్యా నివాసంలో పట్టుబడిన రూ.2.67 కోట్లనగదును దుబాయ్‌లో బంగారం కొని బెంగళూరులో విక్రయించడం ద్వారా ఆమెకు లాభంగా వచ్చిన హవాలా సొమ్ముగా తెలిపింది. ప్రతి లావాదేవీకి రూ.55వేల కమిషన్ తీసుకున్నట్లు సాహిల్ అంగీకరించాడని డిఆర్‌ఐ తన రిపోర్టులో తెలిపింది. ఈ ఏడాదిజనవరిలో రూ.11.56 కోట్లు విలువైన 14.56 కిలోల బంగారాన్ని అమ్మేందుకు హవాలా ద్వారా రూ.11 కోట్లు దుబాయ్‌కు బదిలీ చేసేందుకు రన్యాకు సహకరించాడు. ఆమెకూ రూ.55లక్షలు బదలీ చేసాడు. ఫిబ్రవరిలో రూ.11.81 కోట్లు విలువైన 13.43 కిలోల బంగారాన్ని విక్రయించేందుకు సాయంచేసాడు. అదేనెలలో రూ.11.25 కోట్ల హవాలా నిధులనుదుబాయ్‌కి రూ.55.81 లక్షలను బెంగళూరులోని రన్యారావుకు బదిలీచేసాడని డిఆర్‌ఐ వెల్లడించింది. సాహిల్‌కు చెందిన రెండు ఫోన్లు, లాప్‌టాప్‌నుంచి సేకరించిన ఆధారాలు ఈ వ్యవహారంలో ఆతడి పాత్రను తేటతెల్లంచేస్తున్నాయనిచెప్పింది.

# ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కక్షలు రేపేందుకే వైఎస్.జగన్ వస్తున్నారా?

## - కారు బాంబు..టివి బాంబులపై సమాధానం చెప్పి జిల్లాలోకి అడుగు పెట్టాలి : పరిటాల సునీత



అనంతపురంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో** ప్రశాంతంగా ఉన్న అనంతపురం జిల్లాలో కక్షలు రేపేందుకే వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు వస్తున్నారా..? కారుబాంబు, సూట్‌కేసు బాంబులు, ఆయన తండ్రి హాయాంలో జరిగిన మరో 40 హత్యలకు సంబంధించి సమాధానం చెప్పిన తర్వాతే జిల్లాలోకి అడుగు పెట్టాలని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత డిమాండ్ చేశారు. దివంగత నేత పరిటాల రవీంద్ర హత్యలో కూడా వైఎస్.జగన్‌కు సంబంధం ఉందని, ఈ విషయంలో సిబిఐ కూడా విచారణ చేసిందని ఆమె ఆరోపించారు. ఈ నెల 8వ తేదిన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో వైసిపి కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వైఎస్ జగన్‌రానున్న నేపథ్యంలో టిడిపి నేత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గురువారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సూట్‌కేసు బాంబు గురించి బాగా తెలుసని ఆయన అప్పట్లో పరిటాల రవిని హత్య చేసేందుకు ప్రయత్నించారన్నారు. కారుబాంబు సంఘటనలో 24 మందిని పొట్టన పెట్టుకున్నారని ఇందులో జర్నలిస్టులు కూడా ఉన్నారని ఆమె గుర్తు చేశారు. తోపుదుర్తి సోదరులు ఎప్పుడు మాట్లాడినా టివి బాంబు గురించి ప్రస్తావిస్తుంటారని, కారుబాంబు, సూట్‌కేసు బాంబుల గురించి మాట్లాడరా అని ఆమె ప్రశ్నించారు. కారుబాంబు సంఘటనలో తోపుదుర్తి సోదరులు జైలుకు కూడా వెళ్లి వచ్చారని ఆమె వెల్లడించారు. వైఎస్.జగన్ జిల్లాకు వచ్చేటప్పుడు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి జిల్లాలోకి రావాలన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కక్షలు రేపేందుకే జగన్ వస్తున్నారని ఆయనప్రశ్నించారు. మా ప్రాంతం ప్రశాంతంగా ఉందని ఆమె వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో వాస్తవంగా ఏం జరిగింది, అని తెలుసుకోకుండా ప్రకాష్‌రెడ్డి చెప్పిన మాటలు విని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు వస్తున్నారని ఆమె ఆరోపించారు. లింగమయ్యతోపాటు మీరు పరామర్శించాల్సిన వారు చాలా మంది ఉన్నారని, ఆయన వచ్చే టప్పుడు సూట్‌కేసులో కొన్ని జతల దుస్తులు ఎక్కువ పెట్టుకుని రావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా వైఎస్.జగన్‌కు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మాజీ ఎమ్మెల్యే వల్ల నష్టపోయిన వైసిపి నాయకులు చాలా మంది ఉ న్నారని వారిని కూడా పరామర్శిస్తే మంచిదన్నారు. తోపుదుర్తి గ్రామానికి చెందిన మహేశ్వర్‌రెడ్డి అనే యువకున్ని రైలు పట్టాలపై పడుకోబెట్టి చంపారని, ఆ కుటుంబంతోపాటు జి.కొత్తపల్లి మాజీ సర్పంచు మోహన్‌రెడ్డిపై హత్య యత్నం చేశారని, సిద్ధం సభలో ఫోటోగ్రాఫర్ కిష్ణపై నిర్దాక్షిణ్యంగా దాడి చేశారని, ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ విషయంలో ఎంతో మందిని మోసం చేసి తోపుదుర్తి సోదరులు భూములు లాక్కున్నారని వారందరినీ కూడా పరామర్శించాలన్నారు. ఎంపిపి ఎన్నికల్లో సుధాకర్ యాదవ్ నిజాయితీగా వ్యవహరిస్తే ఆయనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా అని ప్రశ్నించారు.

# రాంబిల్లి ఫేజ్2లో లారెస్ ల్యాబ్స్ సంస్థ బల్క్‌డ్రగ్స్ పరిశ్రమల ఏర్పాటు



ల్యారెస్ ల్యాబ్స్ ప్రతినిధితో సీఎం చంద్రబాబు

**విజయవాడ ఏప్రిల్ 3.ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి జిల్లా గోరపూడి గ్రామంలోని ఐపీ రాంబిల్లి ఫేజ్2లో లారెస్ ల్యాబ్స్ సంస్థ బల్క్ డ్రగ్స్ పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. లారెస్ ల్యాబ్స్ దాదాపు రూ. 5,000 కోట్లు ఇక్కడ పెట్టుబడిగా పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 7,500 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ల్యారెస్ ల్యాబ్స్ ఇప్పటికే విశాఖ పరిసర ప్రాంతాల్లో 2007 నుంచి పెట్టుబడులు పెడుతూ వస్తోంది. ఇప్పటివరకు రూ.6,500 కోట్లతో తయారీ యూనిట్లు నెలకొల్పగా, 10 వేల మందికి ఉద్యోగాలు దక్కాయి. లారెస్ ల్యాబ్స్ సంస్థకు బెంగళూర్, హైదరాబాద్‌లో కూడా యూనిట్లు ఉన్నాయి. సంస్థ విస్తరణలో భాగంగా రాంబిల్లిలో పరిశ్రమలు పెడుతోంది. ఫర్మంటేషన్, క్రాప్ సైన్స్ కెమికల్స్, గ్రీన్ కెమిస్ట్రీ వంటి స్పెషాలిటీ కెమికల్స్ ఉత్పత్తి చేయనుంది. ఏపీలో సంస్థ విస్తరణపై కొద్ది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వంతో లారస్ ల్యాబ్స్ సంప్రదింపులు జరుపుతోంది. లారస్ ల్యాబ్స్ సీఈవో చావా సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చావా నరసింహారావు ఈ రోజు సిఎం చంద్రబాబును సచివాలయంలో కలిశారు. భూకేటాయింపులు జరిపినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ విధానమని చెప్పిన ముఖ్యమంత్రి... భూ కేటాయింపులతో పాటు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని... సాధ్యమైనంత త్వరగా క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభించాలని కోరారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా పెద్దఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# హెల్మెట్ల వాడకం విషయంలో పోలీసు చర్యలు ఫలిస్తున్నాయి: హైకోర్టు

**విజయవాడ ఏప్రిల్ 03 ప్రభాతవార్త ప్రతినిధి:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు వినియోగించేలా చూసే విషయంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. హెల్మెట్ల వాడకంలో కొంత పురోగతి కనిపిస్తోందని పేర్కొంది. హెల్మెట్లపై అవగాహన కల్పించడం, ధరించని వారికి జరిమానాలు వేయడంలో కొన్ని జిల్లాల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదని అభిప్రాయపడింది. ఆ జిల్లాల ఎస్పీలకు తగిన సూచనలు చేయాలని డీజీపీని ఆదేశించింది.పోలీసులు అవగాహన కార్యక్రమాలు, తనిఖీలను కొనసాగించాలని స్పష్టం చేసింది. పత్రికల్లో ప్రకటనలు, ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించింది. శాంతి భద్రతలు ట్రాఫిక్ విభాగం ఒకే వింగ్‌లో ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. ట్రాఫిక్ విభాగం ప్రత్యేకంగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడింది. ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు హెల్మెట్ ధరించకపోవడం వల్లఎంత మంది చనిపోయారన్న వివరాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. హెల్మెట్లు దరించకపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు మృతి చెందుతున్నారని, మోటారు వాహన చట్టాన్ని అమలు చేసేలా పోలీసులను ఆదేశించాలంటూ న్యాయవాది తాండవ యోగేష్ హైకోర్టులో పిల్ వేశారు. బుధవారం జరిగిన విచారణలో యోగేష్ వాదనలు వినిపించారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు చేసి ఉల్లంఘనలకు పాల్పడినవారికి చలానాలు విధిస్తున్నారన్నారు. వాహనదారుల నుంచి ఈ చలానాల సొమ్ము 72% వసూలు చేసి ప్రకాశం జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. విజయనగరం, తూర్పుగోదావరి శ్రీకాకుళం జిల్లాలు 4 శాతం చొప్పున మాత్రమే వసూలు చేశాయన్నారు. పోలీసులు రహదారులపైకి వచ్చి తనిఖీలు చేయకపోతే మోటారు వాహన చట్టాలను ఉల్లంఘించేవారిని ప్రోత్సహించినట్లవుతుందని పేర్కొంది.



తెల్లజిల్లేడు, మారేడు, తులసీదళాలతో పుష్పార్చనలందుకుంటున్న దుర్గమ్మ

# వైభవంగా దుర్గమ్మకు పుష్పార్చన

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 3, ప్రభాత'వార్త'** అలంకార ప్రియురాలయిన దుర్గమ్మవారికి గురువారం తెల్లజిల్లేడు, మారేడు, తులసీదళాలతో ప్రత్యేక పుష్పార్చన నిర్వహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా ఇఒ కె రామచంద్ర మోహన్ పండితులతో కలిసి దుర్గమ్మవారికి నిర్వహించే పుష్పార్చనకు సంబంధించిన పుష్పాలను నూతనంగా నిర్మించిన పూజామండపంకు మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనోచ్చారణల నడుమ తీసుకొచ్చారు. అక్కడ దుర్గమ్మ వారు పుష్పార్చనలందుకుని భక్తులను అనుగ్రహించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- వేదోక్తంగా శ్రీ సుబ్రహ్మణ్య కళ్యాణం: దుర్గమ్మవారి ఆలయంలో చైత్రమాసం శుద్ధ షష్టి సందర్భంగా శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవం వేదోక్తంగా నిర్వహించారు. దేవతలకు సర్వసైన్యాధిపతి అయిన సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు. కళ్యాణ క్రతువు పూర్తయిన తరువాత ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్ధ, ప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా రు.2,18,00,698లు లభించినట్లు ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. 355గ్రాముల బంగారం, 6కెజిల 374 గ్రాముల వెండి కూడా భక్తులు కానుకలుగా దుర్గమ్మకు సమర్పించారన్నారు. ఇఒ తో పాటు డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, పోలీసులు, ఎస్‌పిఎఫ్, ఆలయాధికారులు ఈ లెక్కింపుల కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు పరికరాలు పంపిణీ

**వెదురుకుప్పం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన పరికరాలను ఎస్ఎస్ఎ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పచ్చికపల్లంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎస్ఎ వారు అందించిన ఎయిడ్స్ అండ్ అప్లైన్స్ (వీల్ చైర్, హియరింగ్ కిట్టు, రోలేటర్‌సిపి చైర్) ను గురువారం ఎంఈఓ-2 డి.దామోదరం చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించింది.

# వివేకా హత్య కేసులో సాక్షులకు రక్షణ కల్పించాలి : వైఎస్ షర్మిల

**విజయవాడ ఏప్రిల్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు పై ఏపీసీసీ అద్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి బెయిల్‌పై ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వివేకా కుమార్తె సునీతకు ఇద్దరు పిల్లలున్నారు. ఆమె ప్రాణాలకు రక్షణ లేదు. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం ఉంది. ఇటీవల నాకు తెలిసిన విషయాలు నన్ను ఆలోచింపజేస్తున్నాయి. అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై ప్రభుత్వ అఫిడవిట్‌లో పలు అంశాలు ఉన్నాయి. విచారణ అధికారులను ఆయన పిలిపించుకొని బెదిరించారని అఫిడవిట్‌లో ఉంది. తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవినాష్ సంతకాలు చేయించినట్లుగా ఉంది. అవినాష్ బెయిల్‌పై ఉన్నందునే సునీతకు న్యాయం జరగడం లేదు. సాక్షులను బెదిరించి ఒత్తిడి తెస్తున్నా. బెయిల్ రద్దు చేయట్లేదు. వివేకాను సునీత, ఆమె భర్త చంపించారని తప్పుడు రిపోర్టు ఇచ్చారు. హత్య జరిగిన సమయంలో ఘటనాస్థలిలో ఉన్నది అవినాష్ రెడ్డే అని వైఎస్ షర్మిల అన్నారు.

## గొల్లపూడి వద్ద శాటిలైట్ రైల్వేస్టేషన్ నిర్మించాలి: దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ ఏప్రిల్ 03 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వేస్టేషన్‌లో రద్దీ తగ్గించడానికి అక్కడికి సమీపంలోని గొల్లపూడి వద్ద శాటిలైట్ రైల్వేస్టేషన్ నిర్మించాలని ఏపీ భారతీయజనతాపార్టీఅధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌కు విజ్ఞప్తి చేశారు. ఆమె ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఈ మేరకు కేంద్రమంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఉత్తర-దక్షిణ భారత దేశాలను కలిపే విజయవాడ రైల్వేస్టేషన్‌లో రాజధాని అమరావతి కారణంగా భవిష్యత్తులో ట్రాఫిక్ పెరిగే అవకాశం ఉంది. అమరావతి అవసరాలు తీర్చేందుకు గొల్లపూడి వద్ద శాటిలైట్ రైల్వేస్టేషన్ నిర్మించే అంశాన్ని పరిగణలోనికి తీసుకోవాలి అని ఆమె కోరారు.

# ఎయిడ్స్ నియంత్రణలో ఎపి భేష్: న్యాకో తాజా నివేదికలో 7వ స్థానానికి చేరిన రాష్ట్రం

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఎయిడ్స్ నియంత్రణలో పనితీరు బాగా మెరుగుపర్చుకుని 7వ స్థానానికి చేరుకున్నట్లు ఏపీశాక్స్ వెల్లడించింది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణా సంస్థగతేడాది ఏప్రిల్- డిసెంబర్ మధ్య మెరుగైన పనితీరును కనబర్చడం ద్వారా 17వ ర్యాంక్ నుండి పైకి ఎగబాకిన ఏపీశాక్స్ ఈ కాలంలో ఎయిడ్స్ ను నియంత్రించడంలో ఏపీ కృషిని న్యాకోప్రశంసించింది. వివిధ ప్రమాణాల విషయంలో ఎపిశాక్స్ సాధించిన ఫలితాల్ని న్యాకోవెల్లడించింది. గతేడాది ఏప్రిల్, డిసెంబర్ మధ్యకాలంలో ఎపి శాక్స్ 90 శాతం నిధులను ఉపయోగించుకుంది ఖైదీల స్క్రీనింగ్‌ను మెరుగుపరచడంపై ఎపి శాక్స్ ఇప్పుడు దృష్టి సారించింది. 2004 నుండి ఏపీలో దాదాపు 2,25,000 మంది ఎయిడ్స్ బాధితుల్ని గుర్తించారుఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం 202425 సంవత్సరానికి

గాను ఎపి శాక్స్ కు న్యాకో రూ.127 కోట్లు ఇచ్చింది ఎయిడ్స్ వ్యాధిని నియంత్రించడంలో మంచి పని తీరును కనబర్చినందుకు ఎపి శాక్స్ పీడీ డాక్టర్ ఎ.సిరిని, సిబ్బందిని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ అభినందించారు.

# ఎయిర్ ట్యాక్సీ తయారుచేసిన అభిరామ్‌కు సిఎం చంద్రబాబు అభినందన

**విజయవాడ, ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి:**ఎయిర్ ట్యాక్సీ తయారుచేసిన అభిరామ్‌కు సీఎం చంద్రబాబు అభినంద అమరావతి, ఏప్రిల్ 03 : ముఖ్యమంత్రి చంద్రబాబును గుంటూరుకు చెందిన మ్యాగ్నమ్ వింగ్స్ సీఈఓ అభిరామ్ చావా కలిశారు. ఇటీవల తాను తయారుచేసిన ఎయిర్ ట్యాక్సీ గురించి సచివాలయంలో సీఎంను కలిసి వివరించారు. ఈ సందర్భంగా అభిరామ్‌ను సీఎం అభినందించారు. ఎయిర్ ట్యాక్సీ వివరాలు, సెక్యూరిటీ ఫీచర్స్, తయారీకి అయిన ఖర్చు వంటి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రెండుసీట్ల సామర్థంతో ఈ ఎయిర్ ట్యాక్సీని తయారు చేశానని అభిరామ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు సివిల్ ఏవియేషన్ అనుమతుల కొనసాగిస్తామన్ని అన్నారు.

# జిల్లాల వారీగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సమీక్ష

## కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నేతలతో చర్చ



పార్టీ ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేస్తున్న మాజీ సిఎం కెసిఆర్

**మర్కుక్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ, పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణపై మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పార్టీ ముఖ్యనేతలతో గురువారం మండల పరిధి ఎర్రవల్లిలోనితన వ్యవసాయ క్షేత్రంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రెండు జిల్లాల ముఖ్య నాయకులకు దిశ నిర్దేశం చేశారు. భవిష్యత్ కార్యాచరణ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం, పలు అంశాలపై చర్చించారు. రజతోత్సవ బహిరంగ సభకు పెద్దఎత్తున కార్యకర్తలను సమీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వరంగల్ సభ నుండే కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం ప్రారంభమవుతుందని, ఆ దిశగా ముందుకు సాగుదామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, జోగు రామన్న, మాజీ ఎంపిలు బోయినపల్లి వినోద్‌కుమార్, జోగినపల్లి సంతోష్‌కుమార్, ముఖ్య నేతలు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, ఎల్.రమణ, కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, జివి.రామకృష్ణారావు, తోట ఆగయ్య, బాల్క సుమన్, సతీష్‌కుమార్, రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, పుట్ట మధు, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్‌రావు, దావా వసంత, చెల్మెడ లక్ష్మీ, నరసింహారావు, జాన్సన్‌నాయక్, రామకృష్ణారెడ్డి, రమాదేవి, కిరణ్ కొమ్మెర, విలాస్, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఎస్ఎస్‌సి పరీక్షలు

## 13వ తేదీతో ముగియనున్న మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మార్చి 21 నుంచి ప్రారం భమైన ఎస్ఎస్‌సి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. నేటి(శుక్ర వారం)తో 10వ తరగతి వార్షిక పరీక్షలు ముగియనున్నాయి. ఈ నెల 2తో ప్రధాన పరీక్షలు ముగియగా.. ఒకేషనల్, ఓఎస్ఎస్‌సి పరీక్షలతో కలిపి నేటితో మొత్తం పరీక్షలు ముగియనున్నాయి. గురువరం జరిగిన ఒకేషనల్, ఓఎస్ఎస్‌సి పేపర్-1 పరీఓలకు 98.67 శాతం మంది విద్యార్థులు హాజర య్యారు. రాష్ట్రంలో ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2650 పరీక్షా కేంద్రాలనను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఈ నెల 2న జరిగిన సోషల్ స్టడీస్ పరీక్షతో 10వ తరగతికి చెందిన ప్రధాన పరీక్షలు ముగియగా.. ఈ నెల 3, 4 తేదిల్లో ఓఎస్ఎస్‌సి లాంగ్వేజెస్ పరీక్షలు జరగనున్నాయి. నేటితో మొత్తంగా ఎస్ఎస్‌సి పరీక్షలు ముగుస్తాయి.

# నేటితో ముగియనున్న ఎస్ఎస్‌సి పరీక్షలు

## 13వ తేదీతో ముగియనున్న మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మార్చి 21 నుంచి ప్రారం భమైన ఎస్ఎస్‌సి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. నేటి(శుక్ర వారం)తో 10వ తరగతి వార్షిక పరీక్షలు ముగియనున్నాయి. ఈ నెల 2తో ప్రధాన పరీక్షలు ముగియగా.. ఒకేషనల్, ఓఎస్ఎస్‌సి పరీక్షలతో కలిపి నేటితో మొత్తం పరీక్షలు ముగియనున్నాయి. గురువరం జరిగిన ఒకేషనల్, ఓఎస్ఎస్‌సి పేపర్-1 పరీఓలకు 98.67 శాతం మంది విద్యార్థులు హాజర య్యారు. రాష్ట్రంలో ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2650 పరీక్షా కేంద్రాలనను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఈ నెల 2న జరిగిన సోషల్ స్టడీస్ పరీక్షతో 10వ తరగతికి చెందిన ప్రధాన పరీక్షలు ముగియగా.. ఈ నెల 3, 4 తేదిల్లో ఓఎస్ఎస్‌సి లాంగ్వేజెస్ పరీక్షలు జరగనున్నాయి. నేటితో మొత్తంగా ఎస్ఎస్‌సి పరీక్షలు ముగుస్తాయి. రాష్ట్రంలో మార్చి 21 నుంచి ప్రారం భమైన 10వ తరగత వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం మార్చి 26 నుంచి ప్రారంభమైంది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా లాంగ్వేజెస్ పరీక్షలు ముగియగానే జవాబు పత్రాల మూల్యాంకనాన్ని మార్చి 26నే ప్రారంభించారు. రాష్ట్రంలోని 19 సెంటర్లలో స్పాట్ వాల్యు యేషన్ కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 5.05 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఎస్ఎస్‌సి మూల్యాంకనాన్ని ఏప్రిల్ 13 వరకు ముగించాలని అధికారులు భావిస్తున్నారు. మూల్యాం కనం పూర్తయిన తరువాత.. ఏప్రిల్ నెలాఖరులోగానీ.. మే మొదటి వారంలోగానీ ఎస్ఎస్‌సి ఫలితాలను విడుదల చేయడానికి పాఠశాల విద్య శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

# ఫ్లాట్‌లు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాల్సిందే

## సుప్రీంకోర్టు ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 3:** హైదరాబాద్ నగరంలోని ఇందూ, రాంకీ, మంజీరా ప్రాజెక్టుల్లో ఫ్లాట్‌లు కొనుగోలు చేసినవారికి 4 వారాల్లో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాల్సిందేనని తెలంగాణ హౌసింగ్ బోర్డుకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గతంలో వై.ఎస్.కు సన్నిహితులైన వారి కంపెనీలతో హౌసింగ్ బోర్డు ఒప్పందాలను చేసుకుని విలువైన భూములను అప్పగించింది. ఒప్పందం ప్రకారం ప్రాజెక్టును పూర్తి చేసినటువంటి కంపెనీలు బోర్డుకు రావాల్సిన వాటా సొమ్ము చెల్లించకపోవడం వల్ల ఫ్లాట్ కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ చేయడానికి హౌసింగ్ బోర్డు నిరాకరించింది. ఫ్లాట్లు కొనుగోలు చేసినవారు 2 దశాబ్దాలుగా చేస్తున్న న్యాయపోరాటానికి అత్యున్నత న్యాయస్థానం తెరదించింది. ఇందూ ఈస్టర్న్ ప్రావిన్స్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కొనుగోలు చేసిన ఫ్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేసివ్వకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.వేణుగోపాల్‌రెడ్డి అనే వ్యక్తితో పాటు మరొకరు గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన హైకోర్టు డెవలపర్ అయిన ఇందూ ప్రాజెక్ట్స్‌తో ఉన్న వివాదంతో అమాయకులైన కొనుగోలుదారులకు ఇబ్బందులు సృష్టించరాదని, వారికి ఫ్లాట్‌లను రిజిస్ట్రేషన్ చేయాలని, రూ.10 వేలు జరిమానా చెల్లించాలంటూ తీర్పు వెలువరించింది.

# దేశరాజధానిలో కాంగ్రెస్ బిసి నేతలు బిజీబిజీ

## కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్రతో భేటీ

## పార్లమెంట్‌హాల్‌లో సోనియాతో సమావేశం

## రాహుల్‌కు జంతర్‌మంతర్ దీక్ష గురించి వివరించిన బిసి నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** తెలంగాణలో బిసి రిజర్వేషన్ 42శాతం పెంచే అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పొందుపరిచేందుకు కాంగ్రెస్ బిసి ప్రజా ప్రతినిధులు న్యూఢిల్లీలో తీవ్రకసరత్తుచేస్తూ గురువారం బిజీబిజీగా గడిపారు. పిసిసి ఆధ్వర్యంలో జంతర్‌మంతర్ వద్ద బుధవారం ఢిల్లీలో చేపట్టిన బిసి సంఘాల మహాధర్నాకు ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ హాజరు కాకపోయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతోపాటు బిసి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇండియా కూటమికి చెందిన కనిమొళి వంటి పొరుగు రాష్ట్రాల నేతలు హాజరుకావడంతో మహాధర్నాకు ఆశించిన దానికంటే ఎక్కువ రాజకీయ మైలేజి వచ్చింది. తెలంగాణ బిసి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మహాధర్నా సక్సెస్ ఉత్సాహంతో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ నేతృత్వంలో కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రి డా.వీరేంద్రకుమార్‌ను గురువారం ఉదయం కలిసి రాష్ట్రంలో శాస్త్రీయంగా కులగణన సర్వేచేపట్టిన తీరును, దానికి అనుగుణంగా 42శాతం బిసిలకు రిజర్వేషన్ పెంచుతున్నామని వివరించారు. తెలంగాణ శాసనసభలో బిజెపి ఎమ్మెల్యేలు కూడా బిసి రిజర్వేషన్‌కు మద్దతు ఇవ్వడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని కేంద్ర మంత్రికి టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, కొండసురేఖ,విప్‌లు ఆదిశ్రీనివాస్,బీర్ల ఐలయ్యలు ఎంపి మల్లురవి కేంద్ర మంత్రితో మాట్లాడుతూ జాతీయపార్టీకి చెందిన బిజెపి ఎమ్మెల్యేలు శాసనసభలో బిల్లుకు మద్దతు తెలిపిన క్రమంలో పార్లమెంట్‌లో కూడా జాతీయ పార్టీ బిజెపి సహకరించి తొందరగా బిల్లు పాస్ చేస్తుందనే విశ్వాసంతో ఉన్నా మని దానిని ఆచరణలో పెట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంకు శాసనసభలో ఆమోదించిన బిల్లును పంపామని వారు తెలిపారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ సంతోషం వ్యక్తంచేశారు. పార్లమెంట్ హాల్‌లో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీతో మంత్రులు పొన్నంప్రభాకర్, కొండసురేఖ, ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి బిసిడిక్లరేషన్ అమలుకు తెలంగాణలో చేస్తున్న కృషిని వివరించారు. తెలంగాణలో గత పదిహేను నెలలుగా ప్రజాస్వామిక పాలన కొనసాగిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పులు ప్రజలు ఎండగడుతూ ముందుకు పోతున్నామని వివరించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత, ఎఐసిసి అగ్ర నేత రాహుల్‌గాంధీ వద్దకు చేరుకొని బిసి రిజర్వేషన్ 42 శాతానికి పెంచి తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందు పరిచేలా చర్యలు తీసుకోవాలని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ కోరారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ నేతృత్వంలో లోక్‌సభ ప్రతిపక్షనేత ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీతో భేటీ అయిన తెలంగాణ బిసి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎంపి అనిల్‌యాదవ్, విప్‌లు అది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నాయకులు వివరిం చారు. తెలంగాణ కుల గణన చేపట్టి అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏకగ్రీవంగా ఆమో దం తెలిపిన విషయాలు తెలిపారు. ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద బిసి సంఘాల దీక్ష తదితర అంశాలను పిసిసి అధ్య క్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం, కొండా సురేఖ తదితరులు వివరించగా ఆయన విన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం 04 ఏప్రిల్ 2025




## స్నేహ సంధ్య ఏజ్ కేర్ స్వచ్ఛంద సంస్థను సందర్శించిన వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

వివరాలు 8లో..





## విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో అభినందన కార్యక్రమం

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాత వార్త :**

2024-25 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ 82.62 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ చేసి, నూతన రికార్డ్ ను నెలకొల్పింది. పోర్ట్ ఈ ఘనతను సాధించడంలో భాగస్వాములైన వారిని ప్రత్యేకంగా అభినదించేందుకు ఈ సమావేశాన్ని పోర్ట్ బోర్డు రూంలో గురువారం నిర్వహించారు. ఉద్యోగుల సంఘాలు, స్టీవడోర్లు, టెర్మినల్ ఆపరేటర్లు, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ సంస్థలు, దిగుమతిదారులు, ఎగుమతిదారులు, కార్మిక సంఘాలు, పోర్ట్ వ్యాపార

తరువాయి 8లో..

## రసవత్తరంగా మారుతున్న జీవీఎంసీ రాజకీయం

- పిల్లా శ్రీనివాసు మేయర్ కావటానికి టిడిపి కార్పొరేటర్ల సుముఖంగా ఉన్నారా
- మేయర్ పీటం కోసం అదే పార్టీకి చెందిన కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ కూడా పావులు కదుపుతున్నట్టు తెలుస్తుంది
- మేము సైతం అంటున్న కాపు వర్గానికి చెందిన కార్పొరేటర్లు.
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలసిన కాపు కార్పొరేటర్లు
- నారా లోకేష్ సైతం విశాఖ అభివృద్ధిపై దృష్టి సాధించడంతో కూటమి వైపు మగ్గుచూపుతున్న నాయకులు
- పట్టువదలని వైసీపీ
- 19 నా అవిశ్వాసం నిగ్గేనా!!



**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాత వార్త :**

మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) రాజకీయం మహా రసవత్తంగా మారింది. తాను మేయర్ ను కాబోతున్నాను అనుకుంటున్న టిడిపి కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు కలలు నెరవేరునున్నాయా? అంటే కూటమి కార్పొరేటర్లే ఒక చిరునవ్వు న

8 లో

## బహిరంగ ధూమపానం వద్దు

### స్కూల్స్ , కాలేజీల దగ్గర పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై కఠిన చర్యలు
### విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**

విశాఖ నగరంలో బహిరంగ ప్రదేశంలో ధూమపానం చేసే వారిపై విద్యా సంస్థలకి 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సీపీ డా.శంఖబ్రత బాగ్చి తగు ప్రాతిపదిక రూపొందించారు. సిగరెట్లు , ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం ప్రభావ వంతంగా అమలు చేయడానికై, జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం , రాష్ట్ర ప్రజా ఆరోగ్య శాఖ సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో జిల్లాలోని పోలీసు అధికారులకి విశాఖ నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం సమగ్ర శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో పొగాకు వ్యతిరేకంగా పోరాడటంలో పోలీసు అధికారులందరూ పొగాకు కు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా సీపీ డా.శంఖబ్రత బాగ్చి, మాట్లాడుతూ పొగాకు సంబంధిత వ్యాధుల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 48 వేల మరణాలు సంభవిస్తున్నాయని విచారం వ్యక్తం

తరువాయి 8లో..

## అనకాపల్లి జిల్లాలో క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం

### ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ స్టీల్స్ ఏర్పాటు చేయబోయే ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఎగుమతుల కోసం ప్రత్యేకంగా సొంత పోర్టు ఏర్పాటుకు నేడు క్యాబినెట్ ఆమోదం

### కూటమి ప్రభుత్వం కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ సి.ఎం రమేష్

**అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాత వార్త :**



గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం డిఎల్ పురం వద్ద 2.9 కి.మీ.ల వాటర్ ఫ్రంట్ తో ఒక క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకై ఆమోదం తెలుపునందుకుగాను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్

తరువాయి 8లో..

## రామానాయుడు స్టూడియోకు భూముల రద్దుపై నోటీసులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**




భూముల రద్దు పై రామానాయుడు స్టూడియోకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు గురువారం జారీ చేసింది. ఈ మేరకు రెవిన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్ పి సిసోదియా ఉత్తర్వులు జారీ చేశారు. స్టూడియోలో నివాస స్థలాల అంశంపై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాలు భూమి కేటాయింపులు రద్దు చేయాలని నిర్ణయించింది. ఏ అవసరం పై ఇచ్చిన భూమిని ఆ అవసరం పై వాడాలని వాటిని అప్రయోజనాలకు వాడితే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. సినిమా స్టూడియో నిర్మాణం వాటి అవసరాల కోసం మాత్రమే కేటాయించిన 34.44 ఎకరాల భూమి వాడాల్సి ఉండగా అందులో 15.17 ఎకరాలు భూమి లేఔట్ కోసం గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటిని వ్యతిరేకిస్తూ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. తగినంత సమయం ఇచ్చి తర్వాత తగు చర్యలు తీసుకోవాలని నోటీసులో పేర్కొన్నారు.

## డోలీ మోతలు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం

- రూ. 456 కోట్లతో రోడ్లు అభివృద్ధి, నిర్మాణాలు:
- 26 వంతెలన నిర్మాణానికి మంజూరు:
- ఉపాధి హామీలో జిల్లా అగ్రస్థానం:
- ప్రపంచ రికార్డు సాధనకు
- 18 వేల మందితో యోగా:
- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:

**పాడేరు,ఏప్రిల్3,ప్రభాతవార్త:**



జిల్లాలో మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మించి డోలీ మోతల రహితంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రూ.456 కోట్లతో రహదారులు అభివృద్ధి, కొత్త రోడ్లు నిర్మాణాలు, 26 వంతెనల నిర్మాణాలను మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేసారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అభివృద్ధి, ఉపాధికల్పన, మలేరియా నివారణ చర్యలు, ముందస్తు చర్యలను వేసవిలో తాగు నీటి సమస్యల పరిష్కారానికి చేపట్టిన వివరించారు. 1కోటి 48 మందికి ఉపాది పనులు కల్పించడానికి లక్ష్యంగా నిర్దేశించి 1 కోటి 61 లక్షల మందికి పని కల్పించి ఉపాధి పనుల్లో జిల్లా అగ్రస్థానం లో నిలపడం జరిగిందన్నారు. రూ.737.32 కోట్ల కూలీలకు వేతనాలు చెల్లించడం జరిగిందన్నారు. ఉపాధి కూలీలకు

తరువాయి 8లో..




భీమిలి మండలం చిట్టివలసలో దివిస్ ల్యాబ్ ఆర్థిక సాయంతో ఆధునీకీకరించిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని ప్రారంభించి అక్కడ కల్పించిన వసతులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్



## చిన్న వ్యాపారాలకు తోడుగా నిలవాలి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**గొలుగొండ, ఏప్రిల్ 3, ప్రభాత వార్త :**

గొలుగొండ మండలంలోని లింగంపేట ఉత్సవాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సందర్శించారు. చిన్న వ్యాపారులను ప్రోత్సహించేలా ప్రేరణనిచ్చారు. అక్కడ అతి తక్కువ పెట్టుబడితో స్టీల్ ఉత్పత్తులు విక్రయిస్తున్న ఓ రోడ్డు వ్యాపారిని కలుసుకుని, అతని కృషిని అభినందించారు. అలాంటి శ్రమజీవులను ప్రోత్సహించడం మన అందరి

తరువాయి 8లో..

## నాసాలో ఎన్‌పడి నారాయణ స్కూల్ విద్యార్థుల ఘనత



**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాత వార్త :**

నాసా( రి సెర్చ్ విభాగంలో) ఎన్‌పడి నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆయుష్ ప్రాజెక్టులో ప్రపంచ స్థాయిలో బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ ధనలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి అరుదైన ఘనత సాధించిన తమ విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో, ఎంతో కృషి పట్టుదలతో, వారు ఎంతో ప్రతిభను కనబరిచారని తెలిపారు. విజేతలైన విద్యార్థులు తంగేటి బాల ఆదిత్య, ఆదిరెడ్డి నిహాల్ నాయుడు,నర్నిమల్లి జాయ్ చెర్రీ, ఇయ్యపు యువల్, ధనుష్, ధరనేశ్వర్, కుశాల్ సాయి, యోగేంద్ర లను అభినందించారు. అలాగే ఏజీఎం రాజ్ కుమార్, హై స్కూల్ కోఆర్డినేటర్ శ్రీరామ్ నరేష్, ప్రతాప్, ఇంచార్జ్ సుభాని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



### మాజీ ఎంపీ ఎంవివి నిర్మాణ భవనాల్లో

## ఈడీ సోదాలు

**( విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త ):**

వైసీపీ నేత, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కు ఈడీ అధికారులు బిగ్ షాకిచ్చారు. ఈ మేరకు విశాఖపట్నంలోని నిర్మాణంలో ఉన్న పలు భవనాల్లో సోదాలు చేపట్టారు . ట్రైకూన్ జంక్షన్ వద్ద ఉన్న పలు భవనాల్లో అధికారులు రెండు బృందాలుగా విడిపోయి ముమ్మరంగా తనిఖీలు చేసారు . అయితే, గత సంవత్సరం అక్టోబర్ 19న ఎంవీవీ సత్యనారాయణ కు సంబంధించి విశాఖ లోని లాసన్స్

తరువాయి 8లో..

## స్నేహ సంధ్య ఏజ్ కేర్ స్వచ్ఛంద సంస్థను సందర్శించిన వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాత వార్త :**
గంభీరం వద్ద స్నేహ సంధ్య ఏజ్ కేర్ పేరిట నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమాన్ని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ సందర్శించారు. గురువారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ జాయింట్ కమిషనర్ కె రమేశ్ తో కలిసి ఆశ్రమం పరిశీలించారు. నిర్వాహకులు నరేష్ కుమార్, సాంబశివరావులు సంస్థ ప్రత్యేకతల గురించి వివరించారు. సుమారు 90 ఇన్ పేషెంట్స మరియు 150 బెడ్ల సామర్థ్యం కలిగి, వృద్ధులకు అందించే సేవలు, వసతి, వైద్యం, భోజనం వంటి అంశాలు తెలియజేశారు. భవన నిర్మాణ అనుమతులు గురించి వివరించారు. దీనిపై స్పందించిన వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ వృద్ధాప్య సమయంలొ వృద్ధులకు వచ్చే సమస్యలకు ఇక్కడ అత్యంత ఆధునిక పరికరాలతో పునరావాసం తో పాటుగా చికిత్స కల్పించటం ఎంతో గొప్ప విషయమన్నారు.

## మధ్యతరగతికి ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్

### అనకాపల్లి - విజయనగరంలలో ప్లాట్ల అభివృద్ధి
### ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు ప్రత్యేకం



**( విశాఖపట్నం - ప్రభాత వార్త )**
మధ్య తరగతి ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ లను అభివృద్ధి చేస్తున్నట్టు వీఎమ్మార్డీయే చైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమీషనర్ కేఎస్ విశ్వనాథన్ ప్రకటనలో తెలిపారు . స్మార్ట్ టౌన్ షిప్ లలో భాగంగా ఎంఐజి లేఅౌట్లను అనకాపల్లి జిల్లాలోని అద్దూరు గ్రామంలో 19.99 ఎకరాల విస్తీర్ణంలో 146 ప్లాట్లను, విజయనగరం జిల్లా గరివిడి గ్రామంలో 21.30 ఎకరాల విస్తీర్ణంలో 212 ప్లాట్లను , విశాఖ జిల్లా పాలవలస గ్రామంలో 76.96 ఎకరాల విస్తీర్ణంలో 472 ప్లాట్లను వీఎమ్మార్డీయే ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. వాటిలో మురుగు నీరు శుద్ధి చేయు వ్యవస్థ, భూగర్భ మురుగు కాలువలు, బిటి ,సీసీ రహదారులు, త్రాగునీరు సదుపాయం, పార్కు వంటి అత్యంత ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి లేఅవుట్ మొత్తం ప్లాట్లలో 10 శాతం ప్రభుత్వ ఉద్యోగులకు 5 శాతం ప్లాట్లను ప్రభుత్వ పెన్షనర్లకు కేటాయించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ ఉద్యోగస్థులకు కేటాయించిన 10 శాతం ప్లాట్లకు ధరలో 20 శాతం రాయితీ కూడా ఇస్తున్నామని అన్నారు. అదే విధంగా గురువారం వీఎమ్మార్డీయే చిల్డ్రన్ ఏరినా లో జరిగిన ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ ఎంఐజి లేఅవుట్లు ఈ - లాటరీ ద్వారా మొదటి సారిగా అద్దూరులో 25 మంది, గరివిడిలో 3 మంది అలాగే పాలవలసకు ఇప్పటివరకు మొత్తం 472 ప్లాట్లకుగాను మూడు విడతలు గా జరిగిన లాటరీలలో 226 ప్లాట్లను కేటాయించడం జరిగిందని నిర్వహించిన నాల్గవ ఈ - లాటరీలో 113 మంది దరఖాస్తు దారులకు ప్లాట్ల నంబర్లను కేటాయించటం జరిగిందని, కావునా ఆసక్తి గల వారు %ఒఒఒ.ఎఅఅ్ఞుూుఅ౯ఒఞఅ.ౖఱపీఱ.ఱఅ% ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా, ప్లానింగ్ అధికారిణి చామంతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో అభినందన కార్యక్రమం

(7వ పేజీ నుంచి తరువాయి)
వర్గాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ఉద్యోగులు, వ్యాపార భాగస్వాములు, ఇతర స్టేక్‌హోల్డర్లు అందరి సహకారం, అంకితభావం, కృషి వల్లనే పోర్ట్ గత ఆర్థిక సంవత్సరపు రికార్డును అధిగమించి నూతన రికార్డ్ ను నెలకొల్పిందని అన్నారు. "ఈ విజయాన్ని సాధించడం వెనుక విశాఖపట్నం పోర్ట్ అథారిటీ లో ప్రతిఒక్కరి భాగస్వామ్యం ఉందని ఈ విజయం అందరికీ చెందుతుందని ఆయన వెల్లడించారు. ఉద్యోగులు, స్టీవడోర్లు, టెర్మినల్ ఆపరేటర్లు, పీపీపీ భాగస్వాములు, దిగుమతిదారులు, ఎగుమతిదారులు, కార్మిక సంఘాలుప్రతి ఒక్కరి కృషి ఎంతో కీలకం అని అన్నారు. . పోర్ట్ పనితీరును మెరుగుపర్చేందుకు, వాణిజ్య వృద్ధికి తోడ్పడేందుకు భారత ప్రభుత్వ పోర్ట్స్, షిప్పింగ్ %డ% వాటర్‌వేస్ మంత్రిత్వ శాఖ, స్థానిక యంత్రాంగం, కస్టమ్స్, రైల్వే శాఖలు అందించిన మార్గదర్శకత మరియు సహకారాన్ని అభినదించారు. పోర్ట్ మంత్రిత్వ శాఖకు ప్రత్యేకంగ "చైర్ పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖపట్నం పోర్ట్ తన సామర్థ్యాన్ని మరింత పెంచుకుని 2025-26 ఆర్థిక సంవత్సరానికి 90 ఎంటీపీఏ కార్గో టార్గెట్ సాధించేందుకు కట్టుబడి ఉందని, దేశంలో మేజర్ పోర్టులలో అగ్రశ్రేణి లో కొనసాగేందుకు నిరంతరం కృషి చేయాలని చైర్ పర్సన్ పిలుపునిచ్చారు.

## డోలీ మోతలు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం

(7వ పేజీ నుంచి తరువాయి)
రోజుకి రూ.300 లు నుండి రూ..307లు వేతనం పెంచడం జరిగిందన్నారు. రూ. 20 కోట్ల వ్యయంతో 104 చెక్ డ్యాం మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. సాగునీరందుతుందన్నారు. 7 వేల ఎకరాలకు మలేరియా నివారణకు ప్రజలకు సహకారం అందించాలని అన్నారు. ఈనెల 15 వ తేదీ నుండి 2086 గ్రామాలలో దోమల మందులు పిచికారీ పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో మందులు వినియోగించాలని చెప్పారు. 2030 నాటికి మలేరియా రహిత జిల్లాగా ప్రకటించడానికి ప్రణాళిలు తయారు చేసామన్నారు. ఈ ఏడాది 3 లక్షల 50 వేల దోమ తెరలు పంపిణీ చేయడానికి అన్ని చర్యలు చేపట్టామన్నారు.

**లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణ:-**
లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు విస్తరించడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశించారన్నారు. ఈ ఏడాది 30 వేల ఎకరాల్లో నీడి తోటలు పెంచడానికి అవసరమైన ప్రక్రియ జరుగుతోందన్నారు.

**మంచి సమస్యల సమాచార కేంద్రాలు ఏర్పాటు**
ఈ వేసవి లో తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో ఉన్న మూడు ఐటిడి ఏలలో టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసామని తాగునీటి సమస్యలపై సమాచారం అందిస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. తాగునీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ప్రతి రోజు స్వయంగా పర్యవేక్షిస్తామని అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో 1800 425 6828,పాడేరు ఐటిడి ఏ లో 08935250833, రంపచోడవరం ఐటిడి ఏ 619004 252 123 చింతూరు ఐటిడి ఏ లో 81215 29228 సమాచార కేంద్రాల ఫోను నంబర్లకు సమాచారం అందిస్తే 24 గంటల్లో తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

**ప్రపంచ రికార్డు సాధించడానికి అన్ని ఏర్పాట్లు:-**
ఈనెల 7 వ తేదీన అరకువ్యాలీ డిగ్రీ కళాశాల మైదానంలో 18 వేల మంది విద్యార్థులతో 108 సూర్య నమస్కారాల యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డు సాధించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. లండన్ నుండి యోగా పర్యవేక్షణ బృందం వచ్చి సూర్య నమస్కారాలను పర్యవేక్షిస్తుందన్నారు. యోగాసనాల వలస విద్యార్థుల్లో సామర్థ్యాలు పెరిగుతాయన్నారు. ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, ద్వమా పిడి డా. విద్యా సాగర్, యోగా గురు పతంజలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వ్యాపారాలకు తోడుగా నిలవాలి

(7వ పేజీ నుంచి తరువాయి)
బాధ్యతగా ఆయన అన్నారు. "చిన్న వ్యాపారులకూ ప్రోత్సాహం ఇవ్వాలి, వారి జీవనోపాధిని బలోపేతం చేయాలి" అని ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించిన ఆయన, తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పండగలు, తీర్థాలలో చిన్న చిన్న వ్యాపారస్తులు తమ వ్యాపారాలతో సందడి చేసేవారని, కానీ ఇప్పుడు ఆ ఆనవాయితీ తగ్గిపోతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరల ఆ సంస్కృతిని తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. చిన్న స్థాయి వ్యాపారులు బలపడాలంటే, ప్రజలంతా కలిసి వారిని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో ఆలయ పరిసరాల్లోని వ్యాపారులను సందర్శించి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అక్కడ గాజులు, ఇత్తడి, స్టీల్ పూజా సామాగ్రిని స్వయంగా కొనుగోలు చేసి, వారికి సంఘీభావం తెలియజేశారు. "ప్రతి ఒక్కరూ చిన్న వ్యాపారులను ప్రోత్సహించాలి, వారి కృషికి మనం చేయూతనివ్వాలి" అని స్పీకర్ సూచించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలే

### విజిబుల్ పోలీసింగ్ లో టూటౌన్ సీఐ ఎర్రం నాయుడు



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**
శాంతి భద్రతలకు విఘాతం కలిగితే చర్యలు తప్పవని టూటౌన్ సీఐ ఎర్రం నాయుడు అన్నారు . గురువారం టూటౌన్ పరిదిలో ఆర్టీసీ కాంప్లెక్స్ ,రైల్వే క్వార్టర్స్ ప్రాంతాలలో ఆయన సిబ్బందితో కలిసి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికులు,ఆటో డ్రైవర్స్ , స్థానికులతో ఇంటరాక్ట్ అయ్యారు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాలకు,గొడవలకు పాల్పడవద్దని బిక్షాటన చేసే వారికి హెచ్చరించారు. . అలా చేస్తే చర్యలు చేపడతామన్నారు .

## సంగివలస పోలమాంబ ఆలయంలో విరాళాలు అనధికార వ్యక్తి పర్సనల్ అకౌంట్ కు బదిలీ



**తగరపువలస ఏప్రిల్ 3 ప్రభాతవార్త**
తగరపువలస జాతీయ రహదారిపై వెలసిన పోలమాంబ ముగ్గురు అమ్మవారుల ఆలయంలో నిత్యం భక్తుల రద్దీతో ఉండే ఈ ఆలయంలో అధిక విరాళాలు వస్తూ ఉంటాయి. దేవాదాయ శాఖకు అధిక ఆదాయం వచ్చే ఆలయాల్లో తగరపువలస పోలమాంబ ఆలయం ఒకటి. అటువంటి ఆలయంలో ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఆలయంలో దేవాదాయ శాఖ పరంగా నియమించబడని ఒక ప్రైవేటు వ్యక్తి ఈ ఆలయంలో పనిచేస్తూ భక్తులు ఎవరైనా అకౌంట్ పే చేస్తామంటే తన వ్యక్తిగత ఫోన్ నెంబర్కు ఫోన్ పే చేయించుకోవడం, భక్తులు రసీదు అడిగితే నిరాకరించడం సంచలనంగా ఉంది. నిత్యం భక్తులతో రద్దీగా ఉండే ఆలయంలో జి. ప్రకాష్ అనే వ్యక్తి తన వ్యక్తిగత ఖాతాకు దేవాలయ సొమ్మును బదిలీ చేసుకోవడంపై మరియు భక్తులు ఆన్లైన్ ద్వారా ఫోన్ పే చేసిన అమౌంట్ కు రసీదు అడిగినా తాను ఇవ్వడానికి నిరాకరించడంపై భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా భక్తులు విరాళంగా ఇచ్చిన బియ్యం బస్తాలు ఆలయంలో భద్రపరచకుండా తన సొంత స్కూటీపై వేసుకొని వెళ్తుండడం కొంతమంది భక్తులు గమనించారు. అసలు అనాధికార వ్యక్తికి ఆలయంలో ఏ విధంగా అనుమతిచ్చారని, ఆలయంలో నేరుగా దేవాదాయ శాఖకు చెందవలసిన సొమ్ము విరాళాలు బయట వ్యక్తి చేతులకు చేతులు మారడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అనాధికార వ్యక్తి ఖాతాలో జమ అయిన సొమ్ము మొత్తాన్ని వెంటనే దేవాదాయ శాఖ వసూలు చేసి, ఆ సొమ్ము మొత్తాన్ని అమ్మవారికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రసవత్తరంగా మారుతున్న జీవీఎంసీ రాజకీయం

(7వ పేజీ నుంచి తరువాయి)
వ్వి తప్పుకుంటున్నారు. మరోవైపు మరో టిడిపి కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు చాప కింద నీరుల పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. ఎక్కువ శాతం కాపు కార్పొరేటర్లు కూడా ఉండడంతో వారు కూడా తమకు మేయర్ పదవి కాటాయించాలని అడుగుతున్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో కూటమి ఇచ్చిన అవిశ్వాస తీర్మానం ఎంతవరకు నెగ్గుతుంది అనేదానిపై ఒక సంసిద్ధత ఏర్పడింది. మరికొద్ది రోజుల్లో మేయర్ మారుతారా? లేదా? తేలిపోనుంది. మేయర్ పీఠం వైసీపీ నిలబెట్టుకుంటుందా? కూటమి తన్నుకు పోతుందా? ఎత్తులకు పై ఎత్తులతో మలుపులు తిరుగుతున్న మహా రాజకీయ వేదిక మలేషియాకు చేరుకుంటున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడా నికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే నిబంధనల ప్రకారం కౌన్సిల్ పదవీకాలం నాలుగేళ్లు పూర్తయ్యేవరకూ అవిశ్వాసం పెట్టడానికి వీలు లేదు. దీంతో సమయం కోసం వేచిఉండాల్సి వచ్చింది. నాలుగేళ్లు పూర్తయి పోవడంతో ఇప్పుడు కూటమి నేతలు వేగంగా పావులు కదిపారు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో 59 మంది వైసీపీ కార్పొరేటర్లు కౌన్సిల్ లోకి అడుగుపెట్టారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన గొలగాని హరివెంకట కుమారి మేయర్ పీఠం అధిష్టించారు. అయితే గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారింది. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థలను అడ్డదారిలో తమ గుప్పిట్లోకి తెచ్చుకుంటున్న కూటమి ప్రభుత్వం జీవీఎంసీ పైనా కన్నేసింది. అధికారంలోకి వచ్చినప్పటినుంచి వైసీపీ కార్పొరేటర్లకు వల వేసింది.17 మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరిపోయారు. వైసీపీకి మద్దతుగా ఉన్న ఇద్దరు ఇండిపెండెట్లు కూడా టీడీపీకే జై కొట్టారు. దీంతో కేవలం 29 మంది కార్పొరేటర్లే ఉన్న టీడీపీ బలం 48కి పెరిగింది. అలాగే మరో ఏడుగురు వైసీపీ కార్పొరేటర్లు, ఒక ఇండిపెండెంట్ జనసేన గూటికి చేరారు. జనసేనకు ముగ్గురు కార్పొరేటర్లే ఉండేవారు. ఇప్పుడు ఆ పార్టీ బలం పెరిగింది. బీజేపీక్ ఒకే ఒక కార్పొరేటర్ ఉండేవారు. ఇప్పుడు మరో ఇండిపెండెంట్ బీజేపీలో చేరారు. సీపీఎం, సిపిఐలకు ఒకొక్క కార్పొరేటర్ ఉన్నారు. పార్టీ ఫిరాయింపులతో జీవీఎంసీలో బలాబలాలు మారి పోయాయి. కూటమి బలం 61కి పెరిగింది. వైసీపీ బలం 34కి పడిపోయింది. అయితే ఈ 34 మందిలో వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె అయిదవ వార్డు కార్పొరేటర్ ప్రియాంక పార్టీకి దూరంగా ఉంటున్నారు. 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి పార్టీలోనే ఉన్నారని వైసీపీ చెబుతుండగా ఆమె టీడీపీకే జై కొట్టారని కూటమి నేతలు చెపుతున్నారు. మేయర్ పీఠం దక్కించు కోవాలంటే 2/3వ వంతు సభ్యుల మెజార్టీ ఉండాలి. జీవీఎంసీలో మొత్తం 98 మంది సభ్యులు కాగా వంశీకృష్ణ శ్రీనివాస్ ను వైసీపీ ఎమ్మెల్సీ చేసింది. దీంతో 97 మంది సభ్యులే ఉన్నారు. 97 మంది కార్పొరేటర్లతో పాటు జీవీఎంసీ పరిధిలోని ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక రాజ్యసభసభ్యుడు, నలుగురు ఎమ్మెల్సీలు కలిపి మొత్తం 14 మంది ఎక్స్ అఫీషియో సభ్యులకుఓటు హక్కు ఉంటుంది. వీరితో కలిపి మొత్తం 111మంది ఓటు వెయ్యాలి. వీరిలో 2/3 వంతు సభ్యులు అంటే 74 మంది అవిశ్వాసానికి మద్దతుగా ఓటు వెయ్యాలి. అయితే ప్రస్తుతానికి కూటమికి 61 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ ఆఫీషియో సభ్యుల బలముంది. కూటమికి ప్రస్తుతం 72 ఓట్లు ఉన్నాయి. అవిశ్వాసం నెగ్గాలంటే మరో రెండు ఓట్లు కావాలి. అయితే మరో ఇద్దరు సభ్యుల మద్దతు తమకు ఉందని కూటమి నేతలు చెబుతున్నారు. అయినప్పటికీ మరో 4 మంది కార్పొరేటర్లు కూటమికి మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మంత్రి నారా లోకేష్ విశాఖ అభివృద్ధిపై అమరావతి తర్వాత మరి అంత మగ్గుచూపుతున్నారు. దీంతో ఓటమి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఇప్పటికే చాలామంది నాయకులు వైసీపీ నుండి కూటమిలో చేరారు. సీపీఎం ఓటింగ్ కు దూరంగా ఉంటున్నట్టు ఇప్పటికే ప్రకటించింది. సిపిఐ నిర్ణయం మాత్రం ఇప్పటికీ చెప్పలేదు. మొత్తానికి అవిశ్వాస తీర్మానం రాజకీయం రకరకాల మలుపులు తిరుగుతోంది. కార్పొరేటరలందరినీ మలేషియా తీసుకువెళ్లి శిబిరం ఏర్పాటు చేయాలని టీడీపీ నేతలు భావిస్తున్నారు. అయితే మేయర్ పీఠం ఆశిస్తున్న పీలా శ్రీను మాత్రం ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రస్తుతానికి కూటమి మేయర్ పై మాత్రమే అవిశ్వాస తీర్మానం ఇచ్చింది. డిప్యూటీ మేయర్ల పై ఇంకా అవిశ్వాస తీర్మానం నోటీసులు కూడా ఇవ్వలేదు. కూటమి లోనే పదవుల కోసం మల్లగుల్లాలు పడుతుండటంతో కథ ముందుకు సాగడం లేదు.

## బహిరంగ ధూమపానం వద్దు

(7వ పేజీ నుంచి తరువాయి)
చేశారు. కోట్పా పైన నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు పోలీసు అధికారులకు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో సహాయపడుతుందన్నారు. కాట్పా చట్టం లోని సెక్షన్ 6 (బి) ప్రకారం విద్యాసంస్థలకి 100 యార్డులు (300 ఫీట్ల) పరిధిలో పొగాకు విక్రయించడం నిషేధం అని తెలిపారు. పెద్ద వయస్కుల వారు పొగాకు వ్యసనపు విషపు కోరల్లో చిక్కుకున్నప్పటికీని, పిల్లల్ని పొగాకు వ్యసనపరులు కాకుండా రక్షించడం , వాళ్ళని పొగాకు ఉత్పత్తులకు అలవాటు కాకుండా నిరోధించడం మన కర్తవ్యం అని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఏపీ పోలీసుల నిబద్ధతను అభినందిస్తూ, డాక్టర్ ఉమాశంకర తంత్రవాహి మాట్లాడుతూ, 90 శాతం నోటి , ఊపిరితిత్తుల క్యాన్సర్లు నేరుగా పొగాకు ఉత్పత్తుల వాడకం వల్లనే కారణం అవుతున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు వాడకాన్ని అరికట్టడంలో రాష్ట్రంలోని వైద్యులందరూ చేస్తున్న సమిష్టి కృషి కంటే పోలీసులు అమలు చేసే నివారణ చర్యలు ఎక్కువమంది ప్రాణాలను రక్షించగలవని ఆయన వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 శాతం పెద్దలు (15 సంవత్సరముల పైబడిన వాళ్ళు) ఏదో ఒక రూపంలో పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్నారన్నారు. ఈ ప్రయత్నాలకు అనుగుణంగా సీపీ నగర పరిధి లోని అన్ని పోలీస్ స్టేషన్లలో "నో స్మోకింగ్" బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ(అడ్మిన్) డాక్టర్ వి.బి. రాజ్ కమల్ గారు,శివకృష్ణ పల్లె, డిప్యూటి మేనేజర్ సంబంద్ హెల్త్ ఫౌండేషన్, అండ్ వైజాగ్ పోలీస్ కమిషనరేట్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల నుంచి పోలీస్ అధికారులు, రాష్ట్ర - జిల్లా స్థాయి వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ ఎంవివి నిర్మాణ భవనాల్లో ఈడీ సోదాలు

(7వ పేజీ నుంచి తరువాయి)
బే కాలనీ లోని ఇల్లు, కార్యాలయంతో పాటు మధురవాడలోని ఎంవీవీ సిటి కార్యాలయంలో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా ఆయన వ్యక్తిగత ఆడిటర్ జీవీ ఇంట్లో కూడా సోదాలు చేశారు. మధురవాడలో భూమి కొనుగోళ్లకు సంబంధించి తనిఖీలు చేసినట్లుగా అధికారులు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా మళ్లీ మాజీ ఎంపీ ఎంవివి నిర్మాణ భవనాల్లో ఈడీ సోదాలు జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## అనకాపల్లి జిల్లాలో క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం

(7వ పేజీ నుంచి తరువాయి)
సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ దాదాపు ఒక లక్షా 35 వేల కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మొదటి దశలో ఏర్పాటయ్యే ఈ ఉక్కు పరిశ్రమకు అనుసంధానంగా 20.5 మిలియన్ మెట్రిక్ టన్స్ పెర్ యానమ్ సామర్థ్యం గల క్యాప్టివ్ పోర్టు ను రూ.5,816 కోట్లు వ్యయంతో జనవరి 2029 కల్లా ఏర్పాటు చేయడం ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు అదే విధంగా ఏడాదికి 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల రెండో దశ స్టీల్ ప్లాంట్ అనుసంధానంగా రెండో దశ క్యాప్టివ్ పోర్టు ను రూ.5,380 కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయబడుతుంది అని దీని ద్వారా ఐదు వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించబడతాయి అని మన అనకాపల్లి జిల్లా యువతకు పుష్కలంగా ఉపాధి కల్పించడం కొరకు కూటమి ప్రభుత్వం నిజంగా కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## వృద్ధులకు అత్యంత ఆధునిక పరికరాలతో చికిత్స అందించడం గొప్ప విషయం

### - స్నేహ సంధ్య ఏజ్ కేర్ స్వచ్ఛంద సంస్థను సందర్శించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



**(విశాఖపట్నం - ప్రభాత వార్త):**
గంభీరం వద్ద స్నేహ సంధ్య ఏజ్ కేర్ పేరిట నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమాన్ని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ సందర్శించారు. గురువారం ఉదయం వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ కె రమేశ్ తో కలిసి ఆశ్రమం పరిశీలించారు. నిర్వాహకులు నరేష్ కుమార్, సాంబశివరావులు సంస్థ ప్రత్యేకతల గురించి వివరించారు. సుమారు 90 ఇన్ పేషెంట్స , 150 బెడ్ల సామర్థ్యం కలిగి, వృద్ధులకు అందించే సేవలు, వసతి, వైద్యం, భోజనం వంటి అంశాలు తెలియజేశారు. భవన నిర్మాణ అనుమతులు గురించి వివరించారు. దీనిపై స్పందించిన వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ వృద్ధాప్య సమయంలొ వృద్ధులకు వచ్చే సమస్యలకు ఇక్కడ అత్యంత ఆధునిక పరికరాలతో పునరావాసం తో పాటుగా చికిత్స కల్పించటం ఎంతో గొప్ప విషయమన్నారు.

## సబస్టేషన మరమ్మత్తులు నిమిత్తం మూడు గ్రామాలకి విద్యుత్ నిలుపదల.

**పద్మనాభం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
మండలంలో బోనిగ్రామం వద్ద ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ లో పాండ్రంగి, సామయ్యవలస ఫీడర్లు మరమ్మత్తులు నిమిత్తం ఈనెల 4 వతేదీన పాండ్రంగి, సామయ్యవలస,మునివానిపాలెం గ్రామాలకు ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు విద్యుత్ ను నిలిపివేయనున్నట్లు డి ఈ ఈ పి.శ్రీనివాసరావు చెప్పారు.

## భీమిలిలో గర్భిణీలకు సాధారణ ప్రసవంపై అవగాహన కార్యక్రమం


**భీమునిపట్నం ఏప్రిల్ 3 ప్రభాతవార్త**
భీమిలిసామాజిక ఆరోగ్య కేంద్రంలో గురు వారం గర్భిణీలకు వైద్యులు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవం వల్ల కలిగే ప్రయోజనాలపై, అందిస్తున్న అనేక రకాల సేవలను ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎం.ఫణి కుమార్ , స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ పి. విజయ శ్రీ, మరియు హెడ్ నర్స్ ఎం.వినుత వివరించారు.
సాధారణ ప్రసవం అయ్యేందుకు ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు.
గర్భం దాల్చాక ఎటువంటి ఆహారం తీసుకోవాలి,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవంవల్ల తల్లి, బిడ్డ క్షేమంగా ఉండడంతో పాటు ప్రభుత్వ పరంగా ఎన్నో ప్రోత్సాహకాలు అందుతాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## గంటా చేతుల మీదుగా 3,89,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**భీమునిపట్నం ఏప్రిల్ 3 ప్రభాత వార్త**
భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా గురువారం భీమిలి నియోజకవర్గం లో 3,89,500 రూపాయల సీఎం రిలీఫ్ చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. ఈ చెక్కులను అందుకున్న బాధితులు భీమిలి మండలం టి.నగరపాలెం గ్రామానికి చెందిన మరుపల్లి.తేజ్,తన్వేష్ కు 49,000 రూపాయలు, 3వ వార్డు కు చెందిన వియ్యపు. రఘునాథ్ యాదవ్ కు 49,000 రూపాయలు, 8వ వార్డు కు చెందిన పాతి.మురళికు 2,91,500 రూపాయలు చెక్కులు చొప్పున మొత్తం 3,89,500 వారి బంధువులకు స్థానిక నాయకులతో కలిసి భీమిలి శాసనసభ్యులు గంటా. శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డిఎఎన్ రాజు, టి.నగరపాలెం మాజీ సర్పంచ్ పొట్నూరు.రాము, 8వ వార్డు అధ్యక్షులు గోపి, కార్పొరేటర్ లొడగల. అప్పారావు, సెక్రటరీ దొరబాబు, తెలుగు మహిళా నాయకురాలు మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో జార్జియా రాష్ట్రంలో స్పీకర్, కౌన్సిల్ మెంబర్స్, ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ భేటీ





**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాత వార్త :**
అమెరికాలో జార్జియా రాష్ట్రంలో స్పీకర్, కౌన్సిల్ మెంబర్స్, ప్రజాప్రతినిధులతో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ సమావేశమయ్యారు. ప్రజలకు కల్పించే సేవలపై , ప్రస్తుత స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. అమెరికా పర్యటించారు. జార్జియా రాష్టానికి చెందిన హౌస్ ఆఫ్ స్పీకర్ జాన్ బర్న్స్, జాన్ క్రీక్ కౌన్సిల్ మెంబర్ బాబ్ ఎర్రమిల్లి, సూ హాంగ్ రెప్రజెంటేటివ్ శ్రీని ఆవుల, రెప్రజెంటేటివ్ కార్టర్ బారెట్, రెప్రజెంటేటివ్ టాడ్ జోన్స్‌తో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధుల ఆలోచన విధానాల పట్ల కాసేపు ముచ్చటించారు. ప్రజలకు ప్రభుత్వం అందజేసే సేవలపై అడిగి తెలుసుకున్నారు.

## ఏప్రిల్ 8 న పద్మనాభం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం.

**పద్మనాభం, ఏప్రిల్ 3 , ప్రభాతవార్త :**
పద్మనాభం మండల పరిషత్ సమావేశం మందిరంలో ఈ నెల 8వ తేదీన ఉదయం పది గంటలకు ఎంపీపీ కంటుబోతు రాంబాబు ఆధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంను నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కె.విజయకుమార్ చెప్పారు. ఈ సమావేశానికి సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మండల స్థాయి పలు శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

## మద్దిగ్రామం పల్లెగెడ్డ వద్ద ఢీకొన్న రెండు కార్లు.



**పద్మనాభం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
మండలంలో మద్దిగ్రామ పల్లెగెడ్డ సమీపంలో గురువారం విజయనగరం, సింహాచలం రోడ్డులో రెండు కార్లు ఢీకొనడంతో నలుగురికి స్వల్ప గాయాలైనట్లు పద్మనాభం పోలీసులు చెప్పారు. ఈ సంఘటనపై వారు అందించిన వివరాలు ప్రకారం విశాఖపట్నం నుండి వి.ఎం.ఆర్.డి.ఎ.సిబ్బంది ఎం.రాజేష్,మరొకరు, పద్మనాభం తహాశీల్దారు కార్యాలయానికి వస్తున్న కారు, విజయనగరం నుండి అనంతవరం గృహప్రవేశానికి రిటైర్డ్ తహాశీల్దారు సి.హెచ్.లక్ష్మీప్రసాదు, భార్య రమణమ్మ వస్తున్న కారు మద్దిగ్రామ పల్లెగెడ్డ సమీపంలో బలంగా ఢీకొన్నాయి.దీంతో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. అయితే నుజ్జునుజ్జైన కార్లులో ఉన్న బెలూన్లు ఓపెన్ అవడం వల్ల ప్రాణాలతో నలుగురు ప్రాణాలతో బయటపడ్డారు.విషయం తెలిసిన పద్మనాభం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో కేజీబీవి విద్యార్థుల ప్రాజెక్ట్ కు ద్వితీయ స్థానం



**ఆనందపురం, ఏప్రిల్3, ప్రభాతవార్త:**
ఆనందపురం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగిన కంప్యూటర్ కోడింగ్ నైపుణ్యాలు నేర్పించే అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ హ్యాకథాన్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించారు. విశాఖలోని హొటల్ గ్రీన్ పార్క్ హొటల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, విజయనగరం , శ్రీకాకుళం జిల్లాల నుంచి 27 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆనందపురం కేజీబీవి నుంచి ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎల్ శకుంతల, బి లేఖ్య , ఎల్ శశికళ విద్యార్థులు రూపొందించిన వేస్ట్ టు హెల్త్ ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి లభించింది. దీనికి ఫెసిలిటేటర్ గా పాఠశాల మ్యాథ్స్ ఉపాధ్యాయిని హైమావతి వ్యవహరించారు. ఈ హ్యాకథాన్లో వివిధ సమస్యలకు పరిష్కారాలను కోడింగ్ ద్వారా యానిమేషన్ రూపంలో విద్యార్థులు వివరించారు. రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించినందుకు అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ వారు పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయురాలను అభినందిస్తూ ఒక టీవీ రెండు లాప్ టాప్ లు, రెండు టాబ్స్, నాలుగు సర్టిఫికెట్స్ ఒక షీల్డ్ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమగ్ర శిక్ష ఏపీసి డాక్టర్ జే.చంద్రశేఖర్, జిసిడిఓ మేడం డాక్టర్ కలేషా బేగం, ప్రిన్సిపల్ లావణ్య విద్యార్థులను అభినందించారు.

## పద్మనాభం బి.జె.పి.ఇనచార్జ్ రవికుమార్ కి ఘన సత్కారం.



**పద్మనాభం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
పద్మనాభం మండలం బి.జె.పి.ఇనచార్జిగా నూతనంగా నియమితులైన రూపాకుల రవికుమారను గురువారం మండల పార్టీ కార్యాలయంలో మండల బి.జె.పి.అధ్యక్షురాలు టి.నాగమణి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. నాగమణితో పాటు నాయకులు ఉప్పాడ అప్పారావు,శోమేశ్వరరావు, వెంకటరావు, పేర్రాజు, మరగడ గౌరరెడ్డి రవికుమారను శాలువలతో ఘనంగా సత్కరించారు.పద్మనాభం మండలంలో బి.జె.పి.ని అభివృద్ధి చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**భీమిలి, ఏప్రిల్ 3: ప్రభాతవార్త**
జీవీఎంసీ 1, 2 వార్డుల్లో రూ.1.91 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఒకటో వార్డులో రూ. 12.58 లక్షలతో గణేష్ థియేటర్ నుంచి సంతపేట సచివాలయం మీదుగా కృష్ణా కాలేజీ కల్వర్టు వరకు రోడ్డు పునర్నిర్మాణం, రూ. 17.49 లక్షలతో బంగ్లా మెట్ట అంగన్వాడి ప్రాంతంలో సీసీ రోడ్లు ప్రతిపాదించారు. 2 వ వార్డు పరిధిలో రూ.1.05 కోట్లతో జాతీయ రహదారి నుంచి సంగివలస ప్రాధమిక పాఠశాల వరకూ రోడ్డు విస్తరణ, అలాగే జాతీయ రహదారి నుంచి వలందుపేట రామాలయం వరకు ఉన్న రోడ్డు పునర్నిర్మాణం చేపట్టనున్నారు. రూ. 19.20 లక్షలతో వి 9 అపార్ట్మెంట్ నుంచి అనిట్స్ కాలేజీ డబుల్ రోడ్ వరకూ, రూ. 28.20 లక్షలతో అక్షరి మెడోస్ నుంచి ఇడసారిపేట వరకు కొత్తగా బీటీ రోడ్లు, రూ.18.65 లక్షలతో గొల్లవీధి నుంచి సబ్బివానిపేట వరకు సీసీ రోడ్డు నిర్మించనున్నారు. భీమిలి నియోజకవర్గం పరిధిలోని జీవీఎంసీ వార్డులను రూ.108 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భంగా గంటా తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, పార్టీ నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్న రథం పరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు



**సింహాచలం ప్రభాతవార్త ఏప్రిల్**
3 2025... శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక కళ్యాణము సందర్భంగా స్వామివారి రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె .సుబ్బారావు వారి ఆదేశాలు మేరకు గురువారం స్వామివారి రథమును ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యాసాగర్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు , పాండు రంగారావు , రథము యొక్క ఫిట్నెస్ ను పరిశీలించారు. వీరితో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, బండారు రాంబాబు ,ఏఈ సూరిబాబు , అసిస్టెంట్ ఇంజనీర్ లోకేష్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## కారుణ్య నియామకాలు పొందిన 14 మంది పోలీసు కుటుంబ సభ్యులు

### సీపీ శంఖబ్రత ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వైనం సంక్షేమం పట్ల హర్షం వ్యక్తం



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**
కారుణ్య నియామకాలు పొందిన 14 మంది పోలీసు కుటుంబ సభ్యులు గురువారం నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ని మర్యాదపూర్వకంగా కలిశారు . ఏళ్ళ పాటు పెండింగ్ లో ఉన్న కారుణ్య నియమాకాలు విషయంలో సీపీ దృష్టి సారించి కలెక్టర్ తో పలు మార్లు చర్చలు జరిపారు. ఈ మేరకు 14 మంది పోలీసు కుటుంబ సభ్యులకు ఈ ఏడాది ఫిబ్రవరి 28 న కారుణ్య నియామకాలు అందజేశారు .ఈ మేరకు వారు సీపీ చూపిన సంక్షేమం పట్ల తమ హర్షాన్ని తెలియజేస్తూ ప్రత్యక్షముగా కలిసి, కష్ట సమయంలో తమకు తోడుగా నిలిచినందుకు సీపీ కి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు కార్పొరేషన్ రుణాలు కోసం ఇంటర్వ్యూలు

**ఆనందపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**
మండలంలోని ఆనందపురం, వెల్లంకి, వేములవలస, చందక గ్రామ పంచాయతీల పరిధిలోని రెవెన్యూ గ్రామాల నుండి కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఎంపీడీవో వి.జానకి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలను ఆనందపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారితో పాటు వేములవలస ఏపీజీవీ బ్యాంక్, వేములవలస ఆఫ్ బరోడా, వెల్లంకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆనందపురం బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల మేనేజర్లు కలిసి నిర్వహిస్తారని ఆమె తెలిపారు. మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఇంటర్వ్యూలు సోమవారం నిర్వహిస్తారని వివరించారు.

## వైఎస్ఆర్సీపి నాయకులు గండి రవిని కలిసిన మాకవరపాలెం ఎంపీపీ రుత్తలసర్వం



సబ్బవరం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

సబ్బవరం మండలం మొగల్పురం గ్రామంలో పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు గండి రవి స్వగృహంలో నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండల ఎంపీపీ ఎన్నికలలో నూతన ఎంపీపీగా గెలిచిన సందర్భంగా పెందుర్తి నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి నాయకులు గండి రవికుమార్ని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన మాకవరపాలెం ఎంపీపీ రుత్తల సర్వం, ఆయనతో పాటు మాకవరపాలెం మండల వైయస్సార్ పార్టీఅధ్యక్షుడు రుత్తల వాసు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ఆటిజంపై అవగాహన

నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



నక్కపల్లి భవిత కేంద్రంలో బుధవారం ఆటిజం డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మండల విద్యాశాఖాధికారితోపాటు ప్రముఖ ఫిజియో థెరపిస్ట్ సీ.హెచ్. అనూషలు పాల్గొని ఆటిజం నివారణపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ ఇటువంటి వ్యాధులకు గురైన వారిలో ఆత్మస్థైర్యాన్ని కల్పించడంతో పాటు,కొన్ని ప్రత్యేక ముందస్తు చర్యలద్వారా వారిలో సామాజిక నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు మనమంతా కృషిచేయాలన్నారు. వైద్యుల సలహాల మేరకు తగిన జాగ్రత్తలను పాటిస్తే ఈ సమస్యలనుండి పిల్లలను కాపాడుకోవచ్చన్నారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ సీ.హెచ్.అనూష మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల విషయంలో తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. శిశువు జన్మించిన ఆరునెలలు తల్లిపాలను అందించడం వలన పోషకాహారలోపాన్ని నివారించవచ్చన్నారు. రోజువారీ తినే ఆహారంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, విటమిన్లు, తగిన మొత్తంలో ఉండేలా చూడాలన్నారు జింక్, ఐరన్ ఉండే ఆహారం ఎక్కువగా తినడంవలన కండరాలు బలంగా ఉంటాయన్నారు. కాలీఫ్లవర్, పచ్చని ఆకుకూరలు, కాయగూరలతోపాటు గుమ్మడి విత్తనాలు వంటివి పిల్లల ఎదుగుదలకు తోడ్పడతాయని అన్నారు. ఆటిజంను అధిగమించే మార్గాలను తెలుసుకోవాలన్నారు. ఆటిజం సమస్యలను ముందుగానే గుర్తించడానికి సాధారణ చెకప్‌లను చేయించుకోవడమేకాక బిడ్డ ఎదుగుదలను కూడా నిరంతరం తెలుసుకోవాలన్నారు. ఐ.ఇ.ఆర్.పిలు డి.అరుణ, కె.గౌరి, కార్యాలయ సిబ్బంది, ఝాన్సీ, శివలతోపాటు సీఆర్పీలు శేఖర్, అప్పలనాయుడు, దేవి పాల్గొన్నారు.

## గొడిచర్ల ఉన్నత పాఠశాలలో ఆటిజం దినోత్సవం!



నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆటిజం దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక విద్య ఉపాధ్యాయురాలు షేక్ యాస్మీన్ మాట్లాడుతూ ఆటిజం వ్యాధి కాదని, ఒక మానసిక స్థితి అని అన్నారు. ఒంటరితనం వలన ఆటిజం వచ్చే అవకాశం ఉందన్నారు. ఆటిజానికి మందులు లేవని, ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీతో ఆటిజాన్ని దూరం చేయవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోడ పత్రికను ఆవిష్కరించిన డీఈవో

నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పిఆర్‌టియు ఎస్.రాయవరం మండలం వారి ఆధ్వర్యంలో ఈనెల ఐదో తేదీ నుంచి ప్రారంభమవుతున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులందరికీ ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగుమ్ములూరులో ఏర్పాటు చేస్తున్నామని ఆ సంఘ ప్రతినిధులు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో చదువుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని డీఈవో అప్పారావు నాయుడుతో పాటు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షులు భద్రరావు రాజా, సమన్వయకర్త సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, పరవాడ మండల అధ్యక్షులు కోవెల రవి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గూడుపమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రేబాక గూడుపమ్మ తల్లి క్షేత్రాన్ని గురువారం ఎలమంచిలి మున్సిపల్ కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, కో-ఆప్షన్ సభ్యుడు దూది నర్సింహమూర్తి, మాజీ కౌన్సిలర్ సియాద్రి శ్రీను,సోరంగి చిన్న, కిల్లాడ సత్యనారాయణ దర్శించుకున్నారు. వారి గోత్రనామాలతో ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. నవ దుర్గ సహిత అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులతో నిర్మించిన ఆలయం అద్భుతంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఆలయ ధర్మకర్త శ్రీహరి రాజు ఆధ్వర్యంలో అమ్మవారి శేష వస్త్రంతో వారిని సత్కరించారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు

అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని గురువారం ఎలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయనకు ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను, సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపలి రాంబాబు, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఆలయ మాజీ చైర్మన్ బివిఎస్ఎం కె.జోగినాయుడు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన హెటిరో.. అభినందించిన గ్రామస్తులు, అధికారులు



నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

నక్కపల్లి వారపు సంతలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో స్థానిక పెద్దలు, మండల స్థాయి అధికారులు, సీఐ కే.కుమార్ స్వామిలు స్పందించి ఆ మంటలను అదుపు చేసేందుకు హెట్రోలో అగ్ని మాపక వాహనాన్ని పంపాలని అడిగిన వెంటనే పంపించడం పట్ల గ్రామస్తులు, అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సంతలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సందర్భంలో పక్కనే ఉన్న అగ్నిమాపక వాహనం అందుబాటులో లేకపోవడంతో ఏమి చేయాలో తోచని పరిస్థితుల్లో ఉన్నప్పుడు పక్కనే ఉన్న హెట్రోలో యాజమాన్యాన్ని సంప్రదించడం తక్షణమే జీఎంలు కుల్దయ్య రెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, రాజారెడ్డిలో స్పందించి హుటాహుటిన సంఘటన స్థలానికి వాహనాన్ని చేర్చడం మంటలను అదుపు చేసేందుకు వారు చేసిన కృషిని అటు అధికారులు, ఇటు గ్రామస్తులు, వ్యాపారస్తులు అభినందించారు. సకాలంలో ఆ వాహనమే గాని రాకపోతే ఇంకా నష్టం చోటు చేసుకునేదని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, సీఐ కుమార్ స్వామి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలతోపాటు పలువురు అన్నారు. హెట్రో చేసిన సహాయానికి వెలకట్టలేమని, సంతను ఆనుకొని ఉన్న కుటుంబాలు అల్లాడ తాతారావు, కోసూరి అప్పారావు, కళాశాల సంఘం నాయకులు అద్దూరి అప్పారావులు అన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మూలపేట గ్రామపంచాయతీ శివారు గంగాదేవి పేట గ్రామంలో పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.1.50.000 లతో కాంక్రీటు అప్రోచ్డ్ ఇంటి దగ్గర నుంచి మొల్లేటి జగన్నాధరావు ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీశెట్టి గంగ అప్పల నాయుడు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకట లక్ష్మి, జేకు గులాబ్, పంచాయితీ సెక్రటరీ మొల్లేటి గంగాధర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాము, ఉపసర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర వార్డు మెంబర్లు వాకపల్లి సూరాలమ్మ, మొల్లేటి గోవిందరావు, కాండ్రేగుల వరలక్ష్మి శ్రీనివాసరావు, గంగాదేవి పేట విశాఖ డైరీ పాల సంఘం అధ్యక్షులు సమ్మెంగ భాస్కరరావు కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### అధునాతన అంబులెన్స్ ఏర్పాటుకై రూ.35 లక్షల చెక్కును

## జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్‌కు ఎన్టీపీసీ సింహాద్రి ప్రతినిధులు అందజేత



అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఎన్‌టిపిసి సింహాద్రి తన కార్పొరేట్ సామాజి బాధ్యత క్రింద అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి అధునాతన లైఫ్ సేవింగ్ అంబులెన్స్ అందించడం కోసం రూ.35 లక్షల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను విడుదల చేసింది. రూ.35 లక్షల చెక్కును ఎన్టిపిసి సింహాద్రి అధికారులు జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్‌ను గురువారం కలెక్టరేట్ ఛాంబరులో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సమీర్ శర్మ ఇ.డి.-సింహాద్రి, ప్రసేన్జిత్ పాల్ ఇ.డి. (న్యూక్లియర్ ఎనర్జీ), బి.బి.పాత్ర హెచ్ఒహెచ్ఆర్., కె.ప్రకాశరావు మేనేజర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులకు న్యాయం చేయాలి!

నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



అంగన్వాడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేకమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలని, లేనియెడల ఆందోళన చేపట్టడం జరుగుతుందని జిల్లా అధ్యక్షురాలు ఎం.దుర్గారాణి హెచ్చరించారు. నక్కపల్లి వీవర్స్ కాలనీ వద్ద ఉన్న అంగన్వాడి సెంటర్‌లో సెక్టార్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో దుర్గారాణి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు పనికి తగ్గ పారితోషికం, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, కనీస వేతనం అమలుచేయాలని, పనిభారం తగ్గించాలని దఫా దఫాలుగా ఆందోళనలు చేపట్టినప్పటికీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా అనేక యాప్‌లు ద్వారా పని భారాన్ని పెంచే పనిలో ఉండటం బాధాకరంగా ఉందన్నారు. ఇప్పటికే అనేక విధాలుగా పని భారం పెరుగుతున్నప్పటికీ కష్టంగా ఉందంటే ఈ యాప్ల ద్వారా మానసికమైన పరిస్థితులు చోటు చేసుకునే విధంగా భారం పెంచుతూ వస్తున్నారని అన్నారు.

## ఘనంగా శివయ్య పెండ్లి రాటోత్సవం



నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక ప్రాచీన శివాలయంలో ఈ నెల8న జరగదానున్న శివ, పార్వతుల వార్షిక కల్యాణోత్సవానికి సంబంధించి గురువారం ఉదయం స్వామివారి పెండ్లి రాటోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు వెలవలపల్లి మహేరష్, సంతోష్ ముక్కంటికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ధ్వజస్తంభం సమీపాన శివయ్యపెండ్లి రాటోత్సవ కార్యక్రమం ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ 8న జరగున్న ఆది దంపతుల కల్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరబాబు, కొప్పిశెట్టి వెంకటేశ్, కొండబాబు, కృష్ణ, వెంకటరమణ, జగదీశ్, గుప్త, వెంకటేశ్వరరావు, కొల్లాటి బుజ్జి, డీలర్ హరిబాబు, దిలీప్, బాబాజీ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతను శుభ్రం చేసిన పారిశుద్ధ్య సిబ్బంది!

నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లి వారపు సంతలో అగ్ని ప్రమాదం కారణంగా పూర్తిస్థాయిలో ఖాళీ బూడిదైన పాకలను పారిశుద్ధ్య సిబ్బంది తొలగించడంతోపాటు ఆ ప్రాంతమంతా శుభ్రం చేశారు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆదేశాల ఇన్చార్జి ఈవో పిఆర్ డి.మజ్జి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈవో మూర్తి ఆధ్వర్యంలో సంతన శుభ్రం చేశారు. ఎటువంటి అనారోగ్యాలు సంభవించకుండా సంత మొత్తం క్లోరినేషన్ చేశారు.

## అందరికీ న్యాయం చేస్తాం.. ధైర్యంగా ఉండండి : కొప్పిశెట్టి



నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

అగ్ని ప్రమాదంలో వారపు సంతలో ఉన్న వర్తకులకు సంబంధించిన పాకలు దగ్ధమైన సంఘటనపై బాధితులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో న్యాయం చేసేందుకు కృషి చేస్తామని అందరూ ధైర్యంగా ఉండాలని టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టివెంకటేష్ హామీ ఇచ్చారు. టీడీపీ నాయకులు అల్లాడ తాతారావు ఆధ్వర్యంలో గురువారం కొప్పిశెట్టి వెంకటేష్‌ని కలసి ఆవేదన వ్యక్తం చేసి వారి సమస్య పరిష్కారానికి సంబంధించి వినతి పత్రం అందజేశారు. స్పందించిన వెంకటేష్ జరిగిన సంఘటనపై ఇప్పటికే రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్‌తో పాటు మిగతా అధికారులు అందరితో మాట్లాడటం జరుగుతుందని ఏ విధంగా న్యాయం చేయాలి అనేది ఆలోచిస్తున్నారని చెప్పారు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందని ఏ ఒక్కరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. పాకలు దగ్ధమైన విషయంతో పాటు మంచాలు ఆ అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టాన్ని మొత్తం అంచనా వేయమని ఇప్పటికే మండల స్థాయి అధికారులకు హోం మంత్రి ఆదేశించడం జరిగిందని చెప్పారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా పోర్ట్ ఏ విధంగా ఏర్పాటు చేస్తారు: డిమాండ్

నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర కేబినెట్ సమావేశంలో నక్కపల్లి మండలం డిఎల్ పురంలో అర్సెలార్ మిట్టల్, నిప్పను స్టీల్ ప్లాంట్ కు పోర్ట్ ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. నక్కపల్లి మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ప్రభుత్వం అర్సెలార్ మిట్టల్,నిప్పను ఏర్పాటు కొరకు ఇప్పటికే 2,200 ఎకరాలు భూమి కేటాయింపు చేసారు. రాష్ట్ర కేబినెట్‌లో డిఎల్ పురంలో పోర్ట్ ఏర్పాటుకు కూడా నిర్ణయం తీసుకున్నారు. స్టీల్ ప్లాంట్, పోర్ట్ ఏర్పాటుకు ఉన్న శ్రద్ధ తాపత్రయం భూములు త్యాగం చేసిన రైతులు, ఏ భూమి లేని కూలీలు, సముద్రమే జీవనాధారంగా జీవిస్తున్న మత్స్యకారులకు ప్యాకేజీ ఇవ్వకుండా, సాగు భూములకు పరిహారం చెల్లించకుండా, డి-ఫారంలో తోటలకు నష్టపరిహారం చెల్లించకుండా 2013 భూ సేకరణ చట్టాలను ఉల్లంఘించి, పర్యావరణ నిబంధనలు పాటించకుండా, ప్రజాభిప్రాయ సేకరణ, గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ఏకపక్షంగా పనులు ప్రారంభించి ఇప్పటికే అన్యాయం చేశారని అన్నారు. ప్రభుత్వం నిర్వాసితులను పట్టించుకోకుండా వారుని నిలువునా మోసం చేస్తున్నదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ప్రతీ నిర్వాసితుడుకు ప్యాకేజీ, ప్రతీ సెంటు భూమికి, ప్రతీ చెట్టుకు పరిహారం చెల్లించాలి అప్పుడు మాత్రమే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు గురువారం డిఎల్ పురంలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, గ్రామ సర్పంచ్ కిల్లాడి రామకృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం.రాజేష్, కె.ప్రసాద్, బి.రాము, ఎల్.సూర్యారావు, కె.తాతాలు, కె.క్రృష్ణ, కె.అప్పారావు, జీ.చిరంజీవి, జీ.గోవింద్ పాల్గొన్నారు.

## సంతలో వ్యాపారులకు శాశ్వతంగా షెడ్లు నిర్మించాలి: సిపిఎం డిమాండ్

నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

అగ్ని ప్రమాదానికి గురైన నక్కపల్లి వారపు సంతలో ప్రభుత్వమే శాశ్వతంగా ఉండేటట్లు షెడ్లు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా, నక్కపల్లిలో శుక్రవారం జరిగే ఎండి చేపలు, గొర్రెలు, మేకలు, కూరగాయలు వారపు సంత రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచినది, అయితే బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదానికి గురై వ్యాపారస్తులు నిర్మించుకున్న కమ్మలు పాకలు పూర్తిగా అగ్నికి దగ్ధం అయిన విషయం పాఠకులకు తెలిసినదే.! ఈ ప్రమాదం కారణంగా చిరు వ్యాపారులు పూర్తిగా నష్టం పోవడం జరిగిందని చెబుతూ సంఘటన స్థలాన్ని సిపిఎం నాయకులు గురువారం సందర్శించి చిరు వ్యాపారులతో మాట్లాడారు. వ్యాపారస్తులతో కలిసి నక్కపల్లి ఎంపీడీఓ దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తిలకు వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు. స్పందించిన ఎంపీడీఓ ముందు లైట్స్ వేయిస్తామని, అదే విధంగా దశలు వారీగా రేకుల షెడ్లు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. తహశీల్దార్ స్పందించి నష్టపరిహారం కోసం ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకుని వెళ్తామని బాధితులకు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వమే బాధ్యత తీసుకుని షెడ్లు నిర్మించాలని, అదే విధంగా, తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, సంతలో మౌలిక సదుపాయలు కల్పిం చాలని, వారపు సంతలో సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, బర్నికాన రాము, కొర్రా ప్రసాద్ వ్యాపారులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీరు ఎద్దడి లేకుండా చర్యలు : ఎంపీడీవో అప్పారావు

వి.మాడుగుల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



వ్యాసాలు తాగునీరు ఎద్దులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. గురువారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్య దర్శులు అందరితో మండల విస్తరణ అధికారి కే.అప్పారావు అధ్యక్షతన సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ, ఏపీ ఈపీడీసీఎల్ ఏఈ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవోలు కలసి మండలం గ్రామాలలో వేసవి తాపానికి త్రాగునీరు ఎంతో అవసరం గనుక ఎటువంటి నీటి కొరత లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చోద్యం బొందల రాజు ఇంట్లో దొంగతనం..



### కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు

గొలుగొండ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలో చోద్యం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దొంగతనం జరిగినట్లు కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వర రావు తెలిపారు. గ్రామానికి చెందిన బొందల రాజు అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని అన్నారు. బుధవారం అర్ధరాత్రి 10:30 గంటలకు ఇంటికి తాళం వేసుకొని పక్క గ్రాము లింగంపేటలో జరుగుతున్న నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవానికి వెళ్లారని పేర్కొన్నారు. జాతర ముగించుకొని 12 గంటల 30 నిమిషాలు ఇంటికి చేరుకునేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయన్నారు. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి వస్తువులన్నీ చిందరవందరగా ఉన్నాయని బంగారం 6:30 తులాలు పోయినట్లుగా గుర్తించామని ఫిర్యాదులో తెలిపారు అన్నారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేయగా నర్సీపట్నం డి.ఎస్. పి శ్రీనివాసరావు, రూరల్ సీఐ రేవతమ్మ క్లూస్ టీంతో వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారని ఎస్ఐ తెలియజేశారు. క్లూస్ టీం సంఘటనా స్థలంలో చేతి వేలిముద్రలు వస్తువులు తాకిన వివరాలు తదితర అంశాలపై వివరాలు సేకరించారన్నారు. వీటి ఆధారంగా విచారణ వేగవంతం చేస్తామని ఎస్సై అన్నారు.

## కమ్యూనిటీ హాలుని ప్రారంభించిన గాజువాక ఎమ్మెల్యే పల్లా

అగనంపూడి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



గాజువాక ఫార్మాసిటీ కొత్తపాలెం కాలనీలో యమీనార్ ఫార్మా సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన కమిటీ హాల్ లో గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా కంపెనీ కోసం భూముల కేటాయించిన నిర్వాసితులకు ఇలాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఫార్మా కంపెనీలకు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ వరలక్ష్మి ప్రసాదు, దుల్ల రామానాయుడు, టిడిపి వార్డు ప్రెసిడెంట్ కర్రీ దశంద్ర, కొత్త కొత్తపాలెం నాయకులు గొల్లవిల్లి సన్యాసిరావు, దాసరి నీలకంటరావు, గొల్లవిలో అప్పలరాజు, కర్రీ అప్పలరాజు, దాసరి కనకరాజు, స్థానిక టిడిపి నాయకులు కసిపల్లి శ్రీనివాసరావు, చందు రమేష్, బలిరెడ్డి సత్యనారాయణ, డొక్క రమేష్, గౌరీ, దుల్ల చల్లారావ్, తాతాజీ, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల వైసీపీ అధ్యక్షునిగా ఆడారి

అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మునగపాక మండల వైసీపీ అధ్యక్షునిగా ఆడారి అచ్చయ్యనాయుడు మరోసారి నియమితులయ్యారు. పార్టీ మండల సారధ్యం స్వీకరించిన నాటి నుంచి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన ఫలితంగా మరోసారి పార్టీ అధినేత జగన్ అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీఎమ్మెల్యే కన్నబాబు రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడు, పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ నుంచి తనకు మంచి సహకారం అందుతుందని, పార్టీ అధ్యక్షునిగా మరోసారి కొనసాగాలనే వారి నమ్మకాన్ని వమ్ము చేయనని, కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసి మహిళ సెక్యూరిటీ గార్డులకు 2025 ఏప్రిల్ నుండి రెన్యువల్ చేయాలి: ఆదివాసీ గిరిజన సంఘం

పాడేరు, ఏప్రిల్3, ప్రభాతవార్త:



ఆదివాసీ మహిళా సెక్యూరిటీ గార్డులను రెన్యువల్ చేసి మూడునెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పరిధిలో 20 గురుకులం ఏకలవ్య పాఠశాల, కళాశాలల్లో ఎస్ఆర్ఆర్ టెండర్ సంస్థ ద్వారా 60 మంది ఆదివాసి మహిళ సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారని 2025 ఏప్రిల్ నుండి రెన్యువల్ చేసి కొనసాగించాలని గత మూడు నెలల నుండి జీతభత్యాలు అందక కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బకాయి వేతనం తక్షణమే చెల్లించాలని నెలకు 7500 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని గురుకులం సొసైటీ రూల్ ప్రకారం 14 వేలు చెల్లించాలని పాఠశాల మరియు కళాశాల గేటు వద్ద కనీస సౌకర్యం లేక ఎండ వాన చలికి తీవ్ర ఇబ్బందులు గురై విధులు నిర్వర్తిస్తున్నారని కొన్ని పాఠశాల మరియు కళాశాలలో సెక్యూరిటీ గార్డుల చేత అదనపు పనులు చేయించడం వల్ల పని ఒత్తిడి గురవుతున్నారని ఆదివాసీ మహిళా సెక్యూరిటీ గార్డుల 2025 ఏప్రిల్ నుండి రెన్యువల్ చేయాలని మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని యూనిఫారం బూట్లు టార్చిలైట్ లాఠీ రక్షణ పరికరాలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళ సెక్యూరిటీ గార్డుల సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంతి కుమారి,రాజేశ్వరి, ఈశ్వరమ్మ, కస్తూరి, సుభద్ర, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి



పాడేరు, ఏప్రిల్3, ప్రభాతవార్త


ఈ నెల 6న బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను జిల్లాలోని ప్రతి గిరిజన గ్రామంలో వాడవాడల నిర్వహించాలని బీజేపీ నాయకులు, కార్యకర్తకు బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి పిలుపు నిచ్చారు. గురువారం పాడేరులోని జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆరోజు బీజేపీ జెండాను ఆవిష్కరించి, బీజేపీ పార్టీ అధికారంలోనికి వచ్చి దేశం కోసం చేసిన వివిధ సంస్కరణాలు ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి, కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పొందేలాగా చూడాలని అన్నారు. అలాగే గ్రామలోని సమస్య లు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని అన్నారు. అరకు పార్లమెంట్ ఇంచార్జి పుట్ట గంగయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి చెయ్యాల్సిన పలు కార్యక్రమాలపై ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు, రాష్ట్ర ట్రైకర్ బోర్డు సభ్యులు కూడ కృష్ణ రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన, కార్యదర్శి దొంబునాయుడు, వంతల రాంచంద్ర, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందొలి ఉమా మహేష్, మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, కొట్నాపల్లి ఎంపీటీసీ సభ్యులు బాలకృష్ణ, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, పాడేరు మండల అధ్యక్షులు రేగం మహేష్, నాయకులు పాంగి రవిచంద్ర, కే.ఆనంద్, ఎస్.చిరంజీవి, ఎస్.సింహాచలం, పీ.మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 36వ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ .. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు బ్యాటింగ్.. బౌలింగ్ చేసి టోర్నీ ప్రారంభం

పాడేరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త





ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మ వారు ఉత్సవాలు సందర్భం గా 36వ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం టోర్నీ నిర్వాహ కులు ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్మన్ .మత్స్యరాస విశ్వేశ్వర రాజు హాజరై రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. జాతీయ గీతం పాడి ఇరు జట్లు క్రీడాకా రులతో పరిచయం చేసుకుంటూ టాస్ వేసి ప్రారంభిం చారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని పాటించాలని ఘర్షణలకు తావులేకుండా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహకులను కలెక్టర్ దినేష్ కుమార్ అభినందించారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు క్రీడను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో 72 టీమ్‌లు పాల్గొనున్నాయి. ప్రతి ఒక్క టీమ్ సభ్యులు షూ, ప్యాడ్స్, హెల్మెట్ వంటి పరికరాలు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎటువంటి ఆటం కాలు కలగకుండా టోర్నమెంట్ నిర్వాహకులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అలాగే ఈ టోర్నమెంట్ ఎన్నడు లేని విధంగా మొట్టమొదటి సారి మొదటి విజేతలకు బహుమతి నగదు లక్ష ఇరవై వేల రూపాయలతో పాటు సీల్డ్.. రెండవ విజేతలకు రూ.60 వేలు నగదుతో పాటు సీల్డ్.. అలాగే మరెన్నో బహుమతులు ప్రధానం చెయ్యనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొర, మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత్, కూడా సురేష్ కుమార్, కెజియా రాణి, లకే రత్నబాయి, సర్పంచ్‌లు గబ్బాడి చిట్టిబాబు, నీలకంఠం, కుర్రబోయినా సన్నిబాబు, వంతాల రాంబాబు, ఎంపీటీసీలు నరసింహమూర్తి, గిడ్డి విజయలక్ష్మి, దూసురు సన్యాసయ్య, మాజీ పీఏసి ఎస్ చైర్మన్ లకే రామ సత్యవతి,మాజీ సర్పంచ్‌లు సరభ సూర్యనారాయణ, మినుముల కన్న పాత్రుడు, నాయకులు నరేష్, కూడా సుబ్రమణ్యం, తడబారికి సురేష్ కుమార్, ఈశ్వర్ రావు, కిల్లు క్రిష్ణ రావు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సిడిపిఓ నీలిమ



డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

పౌష్టికారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని సిడిపిఓ నీలిమ అన్నారు. గురువారం సాగర పంచాయతీ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ, బాలిం తలకు సాగర పంచాయతీ ఎంపిటిసి సభ్యుడు దేవదాసు చేతుల మీదుగా పౌష్టికారమును గర్భిణీలకు బాలింతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు రక్తహీనత లేకుండా నార్మల్ ప్రసూతి అవ్వాలంటే మంచి ఐరన్ ప్రభుత్వం అందిస్తున్న టేక్ హోమ్ రేషన్ తీసుకోవాలని అవగాహన కల్పించారు. తక్కువ బౌరుగుల పిల్లలు కుక్కలా ఉండకుండా తల్లి పౌష్టికాహారం తీసుకుంటూ బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆహ్వానం కల్పించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తౌడమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## శారదా నికేతన్ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### 500 మందికి వైద్య పరీక్షలు



అరకులోయ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలోని శారద నికేతన్ పాఠశాలలో శారద ట్రస్టు ఆధ్వర్యంలో కృష్ణా మేటర్నటీ నర్సింగ్ హెూమ్, కృష్ణా చిల్డ్రన్స్ హాస్పటల్ విశాఖపట్నం సంయుక్తంగా బిఎల్ నారాయణ, జనరల్ మేనేజింగ్ డైరెక్టర్ వరలక్ష్మి సహకారంతో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ మెడికల్ క్యాంపులో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. వైద్య శిబిరంలో డా.బి తేజస్విని, డా.వై.దివ్య, డా.పైల సంధ్యలు వైద్య సేవలు అందించారు. వ్యాధులతో బాధపడుతున్న వారిని బిపి, షుగర్, గైనిక్ చెకప్, రక్తపరీక్ష, చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ నిరు పేద, మధ్య తరగతి గిరిజన కుటుంబీలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిం చినట్లు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి సుమారు లక్ష రూపాయలు వెచ్చించి ఖరీదైన మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా వేదిక నాయకురాలు జె రాజ్యలక్ష్మి, శారద ట్రస్ట్ సభ్యులు రత్నం, ఐద్వా రాష్ట్ర నాయకురాలు వి.వి.జయ, శారదా నికేతన్ ప్రిన్సిపల్ చిరంజీవి, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పీఎం జన్‌మన్ గృహాలు ఎందుకు నిర్మాణం కావడం లేదు?

### ముంచంగిపుట్టు మండల అధికారుల సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర -రహదారి సౌకర్యాలు లేకేనని తేల్చిన అధికారులు -నిబంధనలను సడలించాలన్న జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పీఎం జన్ మన్ పథకంలో 5 వేలకు పైబడి గృహాలు మంజూరైతే ఇప్పటివరకు 2000 మాత్రమే పనుల ప్రారంభించడాన్ని ఏమనుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధికారులను నిలదీశారు. ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష



సమావేశం నిర్వహించారు. జన్‌మన్ పథకం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, తాగునీటి సమస్య, పెన్షన్లు, గ్రామ సచివాలయాలను క్లస్టర్‌గా మార్చే అంశంపై సమక్షించారు. పీఎం జన్‌మన్ పథకం కింద 5,361 ఇళ్లు మంజూరు అయితే కేవలం రెండువేల ఇళ్లు మాత్రమే పనులు ప్రారంభం అవడం ఏమిటని ఆమె అధికారులను నిలదీశారు. గ్రామాలలో గృహాల నిర్మాణానికి గిరిజనులు ఆసక్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి అవసరమైన సామాగ్రి చేరేందుకు మార్గాల లేకే నిర్మాణాల ప్రారంభం కాలేదని అధికారులు తేల్చి చెప్పారు. వేసవి ఎద్దడి కారణంగా గిరిజన గ్రామాల్లో ఎక్కడ కూడ తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె ఆదేశించారు.

#### నిబంధనలు సడలించండి..

గిరిజన ప్రాంతంలో చాలా పల్లెలకు నడిచి వెళ్లేందుకు రహదారి సౌకర్యం కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని అని తెలిపేందుకు ఇదే సాక్ష్యం అన్నారు. 5,361 ఇళ్లు పీఎం జన్ మన్ పథకం కింద మంజూరైన ఇప్పటి వరకు 3 వేలకు పైబడి ఇళ్ల నిర్మాణాల ప్రారంభం కాలేదంటే దానికి కారణం ఆయా గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడం వలననే తెలిపారు. ఈ పథకంలో 100 నివాస గృహాలు ఉంటే తప్ప రహదారి సౌకర్యం వేసే పరిస్థితి లేదని గిరిజన పల్లెల్లో 50 గృహాల కంటే తక్కువగా ఉన్న పల్లెలు ఎక్కువగా ఉన్నాయని ఈ పరిస్థితుల్లో ఆ నిబంధనలను సడలించాలని ఆమె కోరారు. ప్రభుత్వం దీనిపై సమీక్షించి కనీసం 50 గృహాలు ఉన్న గ్రామాల కైనా పిఎం జన్‌మన్ పథకం కింద రహదారి సౌకర్యం మొదట కల్పిస్తే తర్వాత ప్రతి ఆదివాసి గృహాలు నిర్మించుకుంటారని తెలిపారు. ప్రతి గ్రామానికి అత్యవసరంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా రహదారి సౌకర్యం కల్పించడమే ప్రథమ ప్రాధాన్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు.

## జిల్లాలో 38,385 పీఎం జన్మన్ పక్కా గృహాలు మంజూరు

### పీఎంఏవై గ్రామీణ 2.ఓ సర్వే గడువు నెలాఖరు వరకు పెంపు - హౌసింగ్ పీడీ బి.నాయక్ బాబు

చింతపల్లి, మార్చి 3, ప్రభాతవార్త



పక్కా గృహాల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వారం రోజుల్లో బిల్లులు (నగదు) చెల్లిస్తామని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.నాయక్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని కుడుముసారి పంచాయతీ కేంద్రంలో ఆయన పర్యటించారు. నిర్మాణంలోనున్న పక్కా గృహాలను ఆయన స్వయంగా పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. పక్కా గృహాల నిర్మాణాల లబ్దిదారులు సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు. పనులు ప్రారంభించకుండగా బిల్లులు చెల్లించడం జరగదని, నిర్మాణాలు ఆధారంగా బిల్లుల వివిధ స్థాయిలో చెల్లించడం జరుగుతుందన్నారు. పునాదులు పూర్తి చేసుకుంటే రూ.70వేలు, రూఫ్ స్థాయికి రూ.90వేలు, స్లాబ్ నిర్మించుకుంటే రూ.40 వేలుతోపాటూ జాతీయ ఉపాధి హామీ పదకం నుంచి రూ.27వేలు, మరుగుదొడ్డికి రూ.12వేలు అందజేస్తా మన్నారు. పీఎం గ్రామీణ పదకం (పీఎంఏవై) ఎక్కా గృహాలకు రూ.180 లక్షల నిధులతోపాటూ అదనంగా రూ.75 వేలు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్దిదారుల గృహాలను హౌసింగ్ ఇంజనీర్, వర్కుఇన్స్పెక్టర్లు పరిశీలించి జియోట్యాగింగ్ చేస్తేనే బిల్లులు వస్తాయన్నారు. ఆర్థిక సంవత్సరం ఆఖరు కావడంతో బిల్లులు చెల్లింపులో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈనెల రెండో వారం నుంచి లబ్దిదారులం దరికి బిల్లులు చెల్లించడం జరుగు తుందన్నారు. జిల్లాలో పీఎం జన్‌మన్ పదకంలో 38,385 పక్కా గృహాలు మ %ష%జూరయ్యాయన్నారు. పీఎం జన్మన్ ఏథకంలో జిల్లాకు పక్కా గృహాలు మంజూరయ్యాయ న్నారు. గిరిజన ప్రాంతంలో అర్హులందరికి పక్కా గృహాలు మంజూరు చేసేందుకు పీఎంఏవై గ్రామీణ వఓ సర్వే గడువు ఈనెలాఖరు వరకు పెంచడం జరిగించన్నారు. అర్హులైన అభివారులందరూ సర్వే చేయించుకుని ఎక్కా గృహాలను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ కె.రమణబాబు, వర్కు ఇన్‌స్పెక్టర్ రాజారావు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు

### ఏడుగురు అరెస్టు.. రూ.18,680లు స్వాధీనం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

రాజవొమ్మంగి పంచాయితీ సూరంపాలెం గ్రామశివారున అటవీ ప్రాంతంలో గురువారం పేకాట స్థావరంపై రాజవొమ్మంగి పోలీసులు దాడులను నిర్వహించడం జరిగిందని ఎస్.ఐ నరసింహమూర్తి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఏడుగురిని పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.18,680 నగదు, 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ వెల్లడించారు. పట్టుబడిన వారిలో రాజవొమ్మంగి, సూరంపాలెం గ్రామాలకు చెందినవారని అన్నారు.

## పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

పాలిటెక్నిక్ విద్యా కోర్స్‌లో ప్రవేశ పరీక్షకు గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ విమెన్, కాకినాడ (జి.పి.టి )నందు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు, ప్రిన్సిపాల్ డా.పి.శంకరరావు తెలిపారు. శిక్షణ తరగతులు 4 తేదీ ఉదయం గం.9.30ని. నుండి గం.12.30ని. వరకూ జరుగుతాయని, ఆసక్తి గల విద్యార్థులు 10వ తరగతి హాల్ టికెట్ చూపించి శిక్షణ తరగతులకు హాజరు కావచ్చునని తెలియ చేసారు. మరిన్ని వివరాలకు ఫోన్. 9391169391 సంప్రదించవచ్చునని అన్నారు.

## యానాద్రి కాలువ ఆక్రమణలు గుర్తింపు సర్వే పనులు ప్రారంభించిన టౌన్ ప్లానింగ్ అధికారులు

ఎలమంచిలి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పట్టణంలోని ఎన్నో ఏళ్లుగా యానాద్రి కాలువ వలన ఇబ్బందులు గురవుతున్న పట్టణ ప్రజలకు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన సుందరపు విజయ్ కుమార్ మొట్ట మొదటిసారిగా ఎలమంచిలి మున్సిపాలిటీలో పర్యటించి నప్పుడు యానాద్రి కాలువ ఆక్రములను తొలగించి పూర్తిస్థాయి లో కాలవనిర్మాణం చేపడతామని ఇచ్చిన హామీ మేరకు గురువారం టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి రెవెన్యూ అధికారులు యానాద్రి కాలువ ఆక్రములను గుర్తించే పనిలో నిమగ్నమైనారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## క్లస్టర్ విధానంతో ఎవరికి ప్రయోజనం?

### జగనన్నకు పేరు వస్తుందని సచివాలయంలో క్లస్టర్ విధానమా? -ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ప్రజలకు సుపరిపాలన అందించాలని, పాలనను మరింత ప్రజలకు చేరువు చేయాలని ఆలోచనతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థకు దేశమంతటా ప్రశంసలు లభిస్తుంటే అవి చూసి తట్టుకోలేని కూటమి ప్రభుత్వం క్లస్టర్ వ్యవస్థను తీసుకువస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. 2015లో తెలుగు దేశం ప్రభుత్వం తీసుకొచ్చిన క్లస్టర్ వ్యవస్థతో ప్రజల పడుతున్న ఇబ్బందులను చూసిన జగన్మోహన్ రెడ్డి ఆ ఇబ్బందులకు స్వస్తి చెప్పాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని పనులు ఒకే చోట అయ్యేలా లిజగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం తాజాగా రెండు సచివాలయాలను ఒక క్లస్టర్‌గా మార్చే ఆలోచిస్తుందని ఇది అత్యంత దుర్మార్గం అన్నారు. గతంలో క్లస్టర్ వ్యవస్థ వల్ల పడ్డ ఇబ్బందులను మళ్లీ ప్రజలకు కల్పించాలన్న ఉద్దేశంతోనే ప్రజలను ఇబ్బంది పెట్టాలన్న దురాలోచనతోనే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం చేస్తుందన్నారు. సచివాలయ వ్యవస్థ వలన సేవలు అన్ని ప్రజలకు అద్భుతంగా అందుతుండడంతో ప్రతి చోటా జగన్మోహన్ రెడ్డి పేరు వినిపించడంతో కూటమి నేతలు తట్టుకోలేక క్లస్టర్ వ్యవస్థను తెస్తుండడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఏదైనా ప్రభుత్వం ప్రజలకు పాలను చేరువు చేయాలనో, అధికారులను ప్రజలకు మరింత దగ్గర అవ్వాలనే ఉద్దేశంతో నూతన సంస్కరణలు తీసుకొస్తుంది గానీ కూటమి ప్రభుత్వం మాత్రం దానికి భిన్నంగా రివర్స్ పాలన సాగిస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థకు మించి ప్రజలకు చేరువయ్యేలా కొత్త వ్యవస్థతో నూతన సంస్కరణ తెచ్చినప్పుడే ప్రజలు స్వాగతిస్తారు తప్ప ప్రజలు ఇబ్బంది పడేలా పాత క్లస్టర్ వ్యవస్థను తీసుకొస్తే ఖచ్చితంగా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ సంస్కరణల వలన ఉద్యోగులకు కూడా ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని ఆమె పేర్కొన్నారు. ఒక సచివాలయం పరిధిలో ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు ఇప్పటికీ అందించలేకపోతున్నప్పుడు రెండు మూడు సచివాలయాలను ఒకే క్లస్టర్ కిందకు తెస్తే ప్రజల పొందే సేవలు ఎంత కష్టంగా ఉంటాయో ఒకసారి ఆలోచించాలి అన్నారు. క్లస్టర్ వ్యవస్థతో ఇప్పటికే నిర్మాణం జరిగిన సచివాలయ భవనాన్ని ఏం చేస్తారని అందులో పని చేసే ఉద్యోగులకు కూడా ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సుభద్ర డిమాండ్ చేశారు.

## కసింకోట ఆర్ఇసిఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్ శిక్షణ తరగతులు ప్రారంభం

కసింకోట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త




కసింకోట ఆర్ఇసిఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.ఉమా శంకర్ గురువారం తెలిపారు. సంస్థ పరిధిలోని వినియోదారుల పిల్లలకు, పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు అంతా ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని కోరారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేస్తామని మాశంకర్ చెప్పారు. ఇంకా దరఖాస్తు చేసుకోకపోతే కళాశాలలో ఉచితంగా దరఖాస్తులు అందజేస్తామని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి 1:00 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపాల్ కర్రి శివ, సెక్షన్ విభాగాధిపతి ఎస్.గణేష్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఈ రమణకుమార్ సీనియర్ లెక్చరర్లు వై వీరేంద్ర, ఎం జగదీష్ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత..!

నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఉపమాక సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 33 /11 కేవీ నందు శుక్రవారంనాడు ఉదయం 10 గంటల నుంచి 12: 30 నిమిషాల వరకు ఉపమాక సబ్ స్టేషన్ 11 కెవి పరిధిలో గల రూరల్ ఫీడర్ నందు చెట్టుకొమ్మలు తొలగించుట నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి నిలిపి వేస్తున్నట్లు డిఈ కె.రాజశేఖర్ ఆదేశాల మేరకు ఏఈ కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. కావున ఈ క్రింది తెలిపిన గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని చెప్పారు. దీని దృష్టిలో ఉంచుకొని ఈ క్రింది గ్రామాల వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు. విద్యుత్ సరఫరా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిలిపివేయబడుతుందని వినియోగదారులు గమనించాలని కోరారు. నక్కపల్లి పట్టణం, చిన్న బోధిగల్లు, అప్పల పాయకరావుపేటలో ఈ విద్యుత్ సరఫరా నిలిపివేత ఉంటుందని తెలిపారు.

## పెదబోదుగల్లం హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం

నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త




మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో గురువారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇటీవల పదవ తరగతి పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్.ఎమ్.చోడిశెట్టి సత్య నారాయణ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో ముందుగా గత ఏడాది పాఠశాలలో సాధించిన ప్రగతిని తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల కోరిక మేరకు సమయం సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో పరీక్షల అనంతరం అందరూ ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఆటపాటలతో, డ్యాన్స్‌లతో ఆద్యంతం అదరగొట్టారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్క రించారు. పదవతరగతి అనంతరం విద్యార్థుల ఆసక్తిమేరకు ఏ కోర్సులను అభ్యసిస్తే ఉజ్జ్వల భవిష్యత్ ఉంటుందో ఉపాధ్యాయులు అందరూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఎస్.ఫాల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, కే.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ధూళి రంగనాయకులకి అభినందన వెల్లువ



ఎలమంచిలి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేసిన ధూళి రంగనాయకులకి అభినందనలు తెలిపిన నమ్మి రమణ నియోజక వర్గంలోని యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అన్న ప్రసాదాలకు రైస్ బ్యాగుల వితరణ



ఆరిలోవ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

9,10,11,12,13వ వార్డులో పరిధిలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించే వారికి వి జ్యూయలరీ మార్ట్ సహకారంతో, శ్రీరాముల దేముడు చారిటబుల్ ట్రస్ట్ తరపున నాలుగు రైస్ బ్యాగులు ఉచితంగా ఇస్తామని ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు (క్యాటరింగ్ రాజు) ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించేవారు అన్నప్రసాద వితరణ కోసం తమను సంప్రదిస్తే ఉచితంగా నాలుగు రైస్ బ్యాగులు అందిస్తామని తెలిపారు. సీతారాముల కళ్యాణం నిర్వహించేవారు తమ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రం లేదా ఆహ్వాన పత్రం చూపిస్తే చాలని, రైస్ బ్యాగ్లు అందిస్తామని తెలిపారు. 9, 10,11,12, 13 వార్డుల పరిధిలో తామే రైస్ బ్యాగ్‌లను రామాలయం లేదా సీతా రాముల కళ్యాణం నిర్వహించే వేదిక వద్దకు తీసుకువచ్చి అందిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 95505 78107లో సంప్రదించాలని కోరారు.

## సబ్‌స్టేషన్ మరమ్మత్తులు నిమిత్తం మూడు గ్రామాలకి విద్యుత్ నిలుపుదల

పద్మనాభం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలో బోనిగ్రామం వద్ద ఉన్న విద్యుత్ సబస్టేషన్‌లో పాండ్రంగి, సామయ్యవలస ఫీడర్లు మరమ్మత్తులు నిమిత్తం ఈనెల 4 వతేదీన పాండ్రంగి, సామయ్యవలస,మునివానిపాలెం గ్రామాలకు ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు డిఈఈ పి.శ్రీనివాసరావు చెప్పారు.

## గంటా చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భీమునిపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా గురువారం భీమిలి నియోజకవర్గంలో రూ.3,89,500ల సీఎం రిలీఫ్ చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. ఈ చెక్కులను అందుకున్న బాధితులు భీమిలి మండలం టి.నగరపాలెం గ్రామానికి చెందిన మరుపల్లి తేజ్, తన్వేష్‌కు 49,000 రూపాయలు, 3వ వార్డుకు చెందిన వియ్యపు. రఘునాథ్ యాదవ్‌కు రూ.49,000, 8వ వార్డుకు చెందిన పాతి.మురళికు రూ.2,91,500 చెక్కులు చొప్పున మొత్తం 3,89,500 వారి బంధువులకు స్థానిక నాయకులతో కలిసి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు, టి.నగరపాలెం మాజీ సర్పంచ్ పొట్నూరు రాము, 8వ వార్డు అధ్యక్షులు గోపి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, సెక్రటరీ దొరబాబు, తెలుగు మహిళా నాయకురాలు మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్పొరేషన్ రుణాలు కోసం ఇంటర్వ్యూలు

ఆనందపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఆనందపురం, వెల్లంకి, వేములవలస, చందక గ్రామ పంచాయతీల పరిధిలోని రెవెన్యూ గ్రామాల నుండి కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఎంపీడీవో వి.జానకి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలను ఆనందపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారితో పాటు వేములవలస ఏపీజీవీ బ్యాంక్, వేములవలస ఆఫ్ బరోడా, వెల్లంకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆనందపురం బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల మేనేజర్లు కలిసి నిర్వహిస్తారని ఆమె తెలిపారు. మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఇంటర్వ్యూలు సోమవారం నిర్వహిస్తారని వివరించారు.


## సంగివలస పోలమాంబ ఆలయంలో విరాళాలు అనధికార వ్యక్తి పర్సనల్ అకౌంట్‌కు బదిలీ

తగరపువలస, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



తగరపువలస జాతీయ రహదారిపై వెలసిన పోలమాంబ ముగ్గురు అమ్మవారుల ఆలయంలో నిత్యం భక్తుల రద్దీతో ఉండే ఈ ఆలయంలో అధిక విరాళాలు వస్తూ ఉంటాయి. దేవాదాయ శాఖకు అధిక ఆదాయం వచ్చే ఆలయాల్లో తగరపువలస పోలమాంబ ఆలయం ఒకటి. అటువంటి ఆలయంలో ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఆలయంలో దేవాదాయ శాఖ పరంగా నియమించబడని ఒక ప్రైవేటు వ్యక్తి ఈ ఆలయంలో పనిచేస్తూ భక్తులు ఎవరైనా అకౌంట్ పే చేస్తామంటే తన వ్యక్తిగత ఫోన్ నెంబర్కు ఫోన్ పే చేయించుకోవడం, భక్తులు రసీదు అడిగితే నిరాకరించడం సంచలనంగా ఉంది. నిత్యం భక్తులతో రద్దీగా ఉండే ఆలయంలో జి. ప్రకాష్ అనే వ్యక్తి తన వ్యక్తిగత ఖాతాకు దేవాలయ సొమ్మును బదిలీ చేసుకోవడంపై మరియు భక్తులు ఆన్లైన్ ద్వారా ఫోన్ పే చేసిన అమౌంట్‌కు రసీదు అడిగినా తాను ఇవ్వడానికి నిరాకరించడంపై భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా భక్తులు విరాళంగా ఇచ్చిన బియ్యం బస్తాలు ఆలయంలో భద్రపరచకుండా తన సొంత స్కూటీపై వేసుకొని వెళ్తుండడం కొంతమంది భక్తులు గమనించారు. అసలు అనాధికార వ్యక్తికి ఆలయంలో ఏ విధంగా అనుమతిచ్చారని, ఆలయంలో నేరుగా దేవాదాయ శాఖకు చెందవలసిన సొమ్ము విరాళాలు బయట వ్యక్తి చేతులకు చేతులు మారడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అనాధికార వ్యక్తి ఖాతాలో జమ అయిన సొమ్ము మొత్తాన్ని వెంటనే దేవాదాయ శాఖ వసూలు చేసి, ఆ సొమ్ము మొత్తాన్ని అమ్మవారికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# విశాఖ ఆర్చ్‌బిషప్‌గా ఉడుమల బాలను ప్రతిష్టాపించిన పోప్ ప్రతినిధి



### ఐక్యత, అభివృద్ధి, సామరస్యంతో ఉత్తమ వైజాగ్, ఉత్తమ ఆంధ్రప్రదేశ్ నిర్మించాలన్నదే నా అజెండా ఆర్చ్‌బిషప్ బాల -వైజాగ్ నా పుణ్య భూమి : ఆర్చ్‌బిషప్ బాల

విశాఖపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

వేల మంది ప్రజల సాక్షిగా, ఘనంగా, ఆధ్యాత్మిక పండుగగా సాగిన వేడుకలో మోస్ట్ రెవరెండ్ ఉడుమల బాల విశాఖపట్నం ఆర్చ్‌బిషప్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నంలోని జ్ఞానపురంలోని సెయింట్ పీటర్స్ కేథడ్రల్ గ్రౌండ్స్ లో జరిగిన ఆధ్యాత్మిక వేడుకకు పాపల్ రాయబారి, మోస్ట్ రెవరెండ్ డాక్టర్ లియోపోల్డో గిరెల్లి నేతృత్వం వహించారు. విశాఖపట్నం రోమన్ క్యాథలిక్ అగ్ర పీఠానికి ఉడుముల బాలను అగ్ర పీఠాధిపతిగా ప్రతిష్టాపన చేశారు. ప్రముఖ ఆర్చ్ బిషప్‌లు, బిషప్‌లు, ప్రొవిన్షియల్ సుపీరియర్లు, ప్రీస్ట్స్, మతాధికారులు ఈ వేడుకకు హాజరయ్యారు. హైదరాబాద్ ఆర్చ్‌బిషప్ కార్డినల్ ఆంథోనీ పూలా, బిషప్ ఎమెరిటస్ గాలి బలి దివ్య సందేశాలిచ్చారు. అవుట్ గోయింగ్ అపోస్టలిక్ బిషప్ జయరావుతో పాటు, 500 మందికి పైగా ప్రీస్టులు, 500 మంది నన్స్, 10,000 మంది విశ్వాసులు ఈ చారిత్రాత్మక ఘట్టానికి ప్రత్యక్ష సాక్షులయ్యారు. తన తొలి ప్రసంగంలో ఉడుమల బాల "వరంగల్ నా జన్మభూమి అయితే విశాఖ నా పుణ్యభూమి," అని అన్నారు. వరంగల్ నుంచి, పవిత్ర భూమి వైజాగ్‌కు రావడం దేవుని కృప అని నమ్ముతున్నానన్నారు. గొప్ప మనస్సు కలిగిన ప్రజల మధ్య సేవ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఐక్యత, శాంతి, సహకారం, అందరి మతాల మధ్య సామరస్యమే తమ లక్ష్యమని చెప్పారు. "విశాఖ ప్రజల ప్రేమకు ధన్యవాదాలు. కలిసికట్టుగా మెరుగైన విశాఖ, మెరుగైన ఆంధ్రప్రదేశ్, మెరుగైన భారత్ ను నిర్మిద్దాం," అని పిలుపునిచ్చారు. ఈ వేడుకకు ముందుగా వాల్తేరు ఆర్.ఎస్.లోని సెయింట్ జోసెఫ్ కళాశాల నుండి సెయింట్ పీటర్స్ కేథడ్రల్ వరకూ ఊరేగింపు జరిగింది. అనంతరం సత్కార సభ, విందుతో వేడుక ముగిసింది. భారతీయ చర్చి వ్యవస్థలో గొప్ప గుర్తింపు పొందిన ఆర్చ్ బిషప్ బాల పలు విభాగాలలో పనిచేశారు. ఆయన 2013లో వరంగల్ బిషప్‌గా నియమితులయ్యారు. 2022 నుండి 2024 వరకు ఖమ్మం అపోస్టోలిక్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేశారు. ఫిబ్రవరి 8, 2025న, పోప్ ఫ్రాన్సిస్ ఆయనను విశాఖపట్నం ఆర్చ్ బిషప్‌గా నియమించారు. ఈ నియామకం ద్వారా కోస్తాంధ్ర చర్చికి కొత్త దశ మొదలైంది

#### వైజాగ్‌పై ప్రశంసలు కురిపించిన వాటికన్ అంబాసిడర్

ఈ క్రైస్తవ దివ్య పూజా వేడుక పోప్ ఫ్రాన్సిస్ ప్రతినిధి, భారత్-నేపాల్ అపోస్టోలిక్ నున్సియో(అంబాసిడర్), ప్రాతినిధ్యం వహిస్తున్న మోస్ట్ రెవరెండ్ డాక్టర్ లియోపోల్డో గిరెల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్చ్ బిషప్ లియోపోల్డో గిరెల్లి ఆశీర్వాదములను అందిస్తూ, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. "విశాఖపట్నం ఆర్చ్ బిషప్‌గా ఉడుమల బాలను ప్రతిష్టించిన ఈ శుభ సందర్భంలో మీ అందరితో కలిసి ఉండడం, విశాఖపట్నం ఆర్చ్ బిషప్‌కు కొత్త చీఫ్ పాస్టర్‌ను బహుమతిగా ఇచ్చినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలియజేయడానికి ఎంతో సంతోషంగా ఉన్నాను" అని ఆయన అన్నారు. ఈ బాధ్యతలను స్వీకరించినందుకు ఆర్చ్ బిషప్ బాలను ఆయన హృదయ పూర్వకం గా అభినందించారు. బాల నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నం లో లక్షకు పైగా కాథలిక్ ప్రజలు ఉన్నారని, ప్రీస్ట్స్, నన్స్ తో కూడిన బలమైన ఉనికి, పారిష్ కార్యకలాపాలలో సామాన్యుల భాగస్వామ్యం ద్వారా ఎంతో ఉన్నతమైన స్థానంలో నిలిచిందని కొనియాడారు. పాస్టోరల్ విధుల్లో సామాన్యులు భాగంగా ఉండడం, యువత పాత్ర, సెయింట్ విన్సెంట్ డి పాల్ సొసైటీ, యూత్ అసోసియేషన్ అండ్ ఆల్టర్ సర్వర్స్ అసోసియేషన్ వంటి వివిధ పవిత్ర సంఘాల కృషిని ఆయన ప్రశంసించారు. విశ్వాసులు మతపరమైన జీవితం, భక్తి ఆచారాలలో, మరియన్ పుణ్యక్షేత్రాలలో నిమగ్నమై ఉన్నారని, ఇది ఈ ప్రాంతం ఆధ్యాత్మిక లోతును ప్రతిబింబిస్తుందని కూడా ఆయన తెలిపారు. ఆర్చ్ బిషప్ ఎమెరిటస్ ప్రకాష్ మల్లవరపు ఆర్చ్‌డయోసిస్‌కు చేసిన సుదీర్ఘమైన, అంకితభావ సేవలకు అపోస్టోలిక్ నన్సియో కృతజ్ఞతలు తెలిపారు. అపోస్టోలిక్ అడ్మినిస్ట్రేటర్‌గా తన పదవీకాలంలో పాస్టోరల్ నాయకత్వానికి చేసిన సేవలకు బిషప్ జయరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకకు దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది సీనియర్ చర్చి నాయకులు హాజరయ్యారు, వీరిలో ఆర్చ్‌బిషప్ ఎమెరిటస్ ప్రకాష్ మల్లవరపు, రాయ్‌పూర్ ఆర్చ్‌బిషప్ విక్టర్ హెన్రీ ఠాకూర్, క్యూబిక్ వైస్ ప్రెసిడెంట్, బెంగళూరు ఆర్చ్‌బిషప్ పీటర్ మచాడో, ఆగ్రా ఆర్చ్‌బిషప్ రాఫీ మంజలీ, ఇతర ఆర్చ్‌బిషప్‌లు, బిషప్‌లు పాల్గొన్నారు.


రి.క. నెం. 2.85/2025/ఎ/తేది .02.2025

తహసిల్దార్ వారి కార్యాలయం
గోపాలపట్నం మండలం

**పత్రికా ప్రకటన**

గోపాలపట్నం మండలం, కప్పరాడ గ్రామ కాపురస్తురాలు శ్రీ యార్లగడ్డ సత్యనారాయణ తండ్రి వై. ఆదినారాయణ (లేటు), ఇంటి నెం:38-39-60, కప్పరాడ గ్రామం, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం నందు ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వే నెం. | విస్తీర్ణము |
|---|---|---|
| ఇంటి నెం: 38-39-60, కప్పరాడ గ్రామం | 43/1B భాగం | 273 చ. గజాలు |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధువీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన వెలువడిన 15 దినములు లోగా శ్రీ జాయింటు కలెక్టరు మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలక్టరు కార్యాలయము, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహశీల్దార్, గోపాలపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసిల్దార్, గోపాలపట్నం.

టు
శ్రీ యార్లగడ్డ సత్యనారాయణ, తండ్రి వై. ఆదినారాయణ (లేటు)
ఇంటి నెం: 38-39-60, 104 ఏరియా, బాపూజీ నగర్,
కప్పరాడ విలేజ్, గోపాలపట్నం మండలం

# ఎచ్చెర్లకు నిధులు మంజూరు చేయాలి

## -పంచాయతీరాజ్ కమీషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఎచ్చెర్ల నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ రాజ్ కమీషనర్ కృష్ణతేజను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కోరారు. అమరావతి లో కూటమి నాయకులతో కలిసి కమీషనర్‌ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. కమీషనర్ వద్ద నియోజకవర్గానికి సంబంధిం చిన పలు అంశాలను ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఎచ్చెర్ల అభివృద్ధికి తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు కమీషనర్ హామీ ఇచ్చారు. కమీషన్‌ను కలిసిన వారిలో కూటమి నాయకులు పిసిని జగన్నాథంనాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, డీజీఎం ఆనందరావు, చౌదరి బాబ్జి, ముప్పిడి సురేష్ తదితరులు ఉన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే తనయుడు సాయిచందు

రణస్థలం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తనయుడు నడుకుదిటి సాయచందు అన్నారు. మండల కేంద్రం జెఆర్‌పురం రామతీర్థాలు కూడలి వద్ద చిన్ని రవి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన చిన్ని రవిని ఆయన అభినందించారు. కూటమి నాయకులు గొర్లె లక్ష్మణరావు, దెయ్యం శ్రీనివాసరావు, ఆకుల రవికుమార్, జీరు గురునాధ్‌రెడ్డి, దమ్ము శ్రీనివాసరావు, రొంపిల్లి నాగరాజు, చిన్ని ఆదినారాయణ పాల్గొన్నారు.

# మంచాన పడ్డ వ్యాధిగ్రస్తునికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



## ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన నారువ గ్రామం

రణస్థలం, ఏప్రిల్ 3ప్రభాతవార్త

ఏడాది నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచాన పడ్డ నారువ గ్రామానికి చెందిన జీరు అప్పన్న కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. నిరుపేద కుటుంబమైన అప్పన్న భార్య ఒకవైపు పిల్లలను పోషించు కుంటూ మరోవైపు కిడ్నీ వ్యాధితో మంచాన పడ్డ భర్తకు చికిత్స ఇప్పిం చేందుకు నానా ఆగచాట్లు పడుతోంది. ఈ విషయాన్ని నారువ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు జీరు గురునాధ్‌రెడ్డి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి అప్పన్న కుటుంబానికి అం డగా నిలిచారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుడు అప్పన్నకు ప్రతీనెలా రూ.10వేలు ఫించన్‌ను తక్షణం మంజూరు చేయించారు.దింతో ఆకుటుంబంతో పాటు గ్రామస్తులు ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# సాగరాలు పరిశీలన

కంచిలి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

కంచిలి మండలంలో కుంబరినౌగాం గ్రామ పంచాయతీ లో సుంకిలి సాగరం, దోలగోవిందపురం గ్రామపంచా యతీలో గోవింద సాగరం, బెల్లుపడ గ్రామంలో హెత్తా ట్యాంక్, కుంచగాయి ఛానెల్, ఎక్కల గ్రామంలో ఉరా ట్యాంక్ మొదలైనవి పరిశీలన చేసి నివేదిక సిద్ధం చేసి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌తో చర్చలు జరిపి రైతులకు న్యాయం చేస్తామన్నారు. డా.శివాజీ, మాదిన రామారావు, బుడ్డెపు కామేష్, దేశెట్టి దాలిబందు, గుణిశెట్టి కృష్ణారావు, ఎక్కల గ్రామస్తులు, సర్పంచ్‌లు, నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాల్గొన్నారు.

# అతిపెద్ద బాక్సైట్ నౌక రాక

ఎచ్చెర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

నగరంలో ఉన్న వేదాంత అల్యూమినియం యూనిట్ వైజాగ్ జనరల్ కార్గో బెర్త్ ప్రైవేట్ లిమిటెడ్ (వీజీసీబీ) భారతీయ నౌకాశ్రయ రంగంలో కొత్త మైలురాయిని చేరుకుంది. దేశంలో ఇప్పటి వరకు ఎంవీ కెప్టెన్ లియోనిడాస్‌ను విజయవంతంగా బెర్త్ చేసింది. ఈ నౌక 199,500 మెట్రిక్ టన్నుల బాక్సైట్‌ను తీసుకు వచ్చింది. ఇది పోర్ట్ కార్గో నిర్వహణ సామర్థ్యాన్ని పెంచింది. ఎంవీ కెప్టెన్ కార్గో నిర్వహణ సామర్థ్యాన్ని పెంచింది. ఎంవీ కెప్టెన్ లియోనిడాస్ విజయవంతంగా చేరడం విశాఖపట్నం పోర్ట్‌ను అంతర్జాతీయ బాక్సైట్ వ్యాపారంలో ప్రధాన కేంద్రంగా మార్చడానికి తోడ్పడుతుంది. గత ఏడాది ఎంవీ హువాహైన్ నౌక వీజీసీబీ టెర్మినల్‌లో విజయవంతంగా చేరింది. 199,900 మెట్రిక్ టన్నుల మాంగనీస్ ఓర్‌ను డెలివరీ చేసింది. ఇది భారతదేశంలోని ఏ పోర్టుకైనా వచ్చిన అతిపెద్ద సింగిల్ కార్గో షిప్‌మెంట్‌గా నిలిచింది. అధునాతన సాంకేతికతలలో పెట్టుబడులు పెట్టడం, సమర్థవంతమైన కార్యకలాపాలు చేపట్టడం ద్వారా విశాఖపట్నానికి ప్రముఖ అంతర్జాతీయ ట్రాన్స్‌షిప్‌మెంట్ హబ్‌గా మరింతగా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉంది. ఎంవీ కెప్టెన్ లియోనిడాస్ నౌక 50 మీటర్ల వెడల్పు, 17.9 మీటర్ల డ్రాఫ్ట్, 203,095 మెట్రిక్ టన్నుల డెడ్‌వెయిట్ టన్నేజ్ (డీడబ్ల్యుటీ)తో వీజీసీబీ టెర్మినల్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది.

# భీమలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.2లక్షలు వితరణ

కొత్తూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామ పంచాయతీ గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వరస్వామి ఆలయం నూతనంగా నిర్మాణ మవుతున్న సంగతి అందరికీ విదితమే. ఈ నూతన ఆలయ నిర్మాణానికి గురువారం మండల కేంద్రం కొత్తూరుకు చెందిన ప్రముఖ సామాజికవేత్త మల్లా మాధవరావు దంపతులు విరాళంగా రూ.2లక్షల ఆర్థికసాయం అందజేశారు. ఈ 2లక్షల రూపాయల్లో లక్ష రూపాయలతో గ్రానైట్‌తో అమ్మవారి విగ్రహం, మరో లక్ష రూపాయలు ఆలయ నిర్మాణానికి అందజేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేసి భాగస్వాములైన మల్లా మాధవరావు దంపతులకు, కుటుంబ సభ్యులకు శ్రీశ్రీశ్రీ భీమ లింగేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షిస్తూ స్వామి వారిని వేడుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెద్దకోట సాధుబాబు, హిరమండలం మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్ష ప్రతినిధి, కొత్తూరు తెదేపా నేత గొర్గల వరప్రసాదరావు, ఆలయ నిర్మాణ ఆర్థిక దాత మల్లా మాధవరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఆలయానికి వెండి చెంబులు వితరణ

కొత్తూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రం కొత్తూరుకు చెందిన విశ్రాంత భారతీయ స్టేట్‌బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ దూళి మోహనరావు, ఈశ్వరమ్మ దంపతులు గురువారం తమ పెళ్లిరోజు జరుపుకున్న సందర్భంగా స్థానిక శ్రీవరప్రసాద వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు జరుపు నిమిత్తం మూడు వెండి చెంబులు వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి కృష్ణమాచార్యులు, లోతుగెడ్డ తాతబాబు, భానోజీరావు మాస్టర్, పొగిరి రవి, జిల్లెల జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు

సీతంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

సీతంపేట మండలంలో ఏప్రిల్ 3 నుంచి 11వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ నమోదు సచివాలయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ తోఢంగి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి 5వ తేదీ వరకు సోమగండి, ధారపాడు, కిల్లాడ గొయిది, దోనుబాయి, సీతంపేట 1 సచివాలయంలో ఆధార్ నమోదు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 8 నుంచి 11వ తేదీ వరకు పులిపుట్టి, మర్రిపాడు, పెద్దపొల్ల, కుసిమి, కడగండి, సీతంపేట2, ఎంపీడీఓ కార్యాలయంలో సీతంపేట 1 సచివాలయంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# కొత్తపల్లి పాఠశాలకు పూర్వపు వైభవం తీసుకువద్దాం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒకప్పుడు 500మం ది విద్యార్థులతో కళకళలాడేది, వేర్వేరు కారణాలతో ఇప్పుడు కేవలం 200 మందికి పడిపోయింది, మనమంతా ప్రజలకు అవగాహన కల్పించి ఈ పాఠశాలకు పూర్వపు వైభవం తీసుకు వద్దామని ఆ పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. గురువారం విద్యార్థులను మళ్లీ పునరుద్ధరించడానికి అక్కడ ఉపాధ్యాయులు, విద్యాకమిటీ, స్థానిక యువత, పూర్వవిద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో చేయి చేయి కలిపి విసూత్నంగా భవిష్యత్తు కోసం పూర్వ ర్యాలీ చేసారు పిల్లల నమోదు కోసం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేపట్టారు. ముఖ్యంగా పన్నుల మాస్టర్ గ్రైసన్‌లో విహార్యంగా పిల్లలకే మూడు భాషల్లో వివిధ కళా జాతాలు ప్రదర్శించి ప్రభుత్వబడి గొప్పతనాన్ని వివరించారు. అలాగే నినాదాలతో హోరెత్తించారు. ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు పిల్లల నమోదు కోసం పాటు పడుతున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇలా చక్కని బోధన చేసే బాధ్యత గల ఉపాధ్యాయులు ఉంటే ప్రభుత్వ బడులు కళకళలాడుతాయని దానికి తమ వంతు సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.అప్పలనాయుడు, రాము, గౌరి, గోపి, దుబ్బ సంతోష్, సింహాచలం, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు సంతబొమ్మాళి రహదారికి మోక్షం

## -మంత్రి అచ్చెన్నాయుడుతో నేడు భూమిపూజ



సంతబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

పాదచారులకు సైతం అత్యంత దుర్భరంగా మారిన సంతబొమ్మాళి-కోటబొమ్మాళి రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈ రోడ్డును పక్కా రహదారిగా నిర్మాణం కోసం శుక్రవారం భూమిపూజ చేయనున్నారు. మార్చి 31 సోమవారం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనేందుకు సంతబొమ్మాళి వచ్చిన మంత్రి ఈ రహదారి దుస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అదే రోజు వారం రోజులులోగా పక్కా రహదారి కోసం భూమిపూజ చేస్తానని మంత్రి ప్రకటించారు. కానీ మంత్రి ప్రకటించి వారం రోజులు కాక ముందే వస్తుండడంతో సంతబొమ్మాళి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం నుంచి కోటబొమ్మాళి వరకు గోతులు, గుంతలు, రాళ్లు తేలిపోయి వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. గత ఐదేళ్లుగా కనీసం మరమ్మతు కూడా జరపకుండా పోర్టుకు సంబంధించిన అతి భారీ టిప్పర్లు నిత్యం పదుల సంఖ్యలో ఈ రహదారి వెంబడి తిరగడంతో పూర్తిగా శిధిలమైంది. పలుమార్లు పత్రికలు ఈ రోడ్డు దుస్థితిని వెలుగులోకి తెచ్చినప్పటికీ అధికారులలో కనీస స్పందన లేదు. ఇప్పటికైనా మంత్రి దృష్టిలో పడడంతో ఈ రోడ్డుకు మంచి రోజులు వచ్చాయని తద్వారా స్థానికులు, ఆటోడ్రైవర్‌లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి

## -రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్

ఆముదాలవలస, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందనే రాష్ట్ర కాళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. తొగరాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. నూతనంగా రూపొందించిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలతో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖ వ్యవస్థ సమర్ధవంతంగా పని చేస్తుందన్నారు. త్వరలోనే మెగా డిఎస్సీతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల తరహాలో మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఈ మధ్యాహ్న భోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలను కూటమి ప్రభుత్వం సరి చేస్తూ మెరుగుపరిచేందుకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా బీసీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు కోసం ఇంటర్వ్యూలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

కమిషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం నందు బీసీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీతో ఋణములు పొందుటకు గాను ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికేట్లు పరిశీలన ప్రక్రియ కార్యక్రమం జరిగింది. ఇంటర్వ్యూలో మొత్తం 486 ధరఖాస్తులకు గాను 327 మంది లబ్ధిదారులు హాజరయ్యారు. సదరు కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్, కెనరా, ఎస్‌బిఐ, గ్రామీణ, కోపరేటివ్, ఇండియన్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# రూ.49లక్షలతో 28 పనులకు అంచనాలు

వీరఘట్టం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

వీరఘట్టం మేజర్ పంచాయతీలో రూ.49 లక్షల 12 వేల వ్యయంతో 28 పనులకు ఎస్టిమేషన్లు వేసినట్లు పంచాయతీ ఈఓ బి.కోటేశ్వరరావు గురువారం విలేకర్లు తెలిపారు. ఇందులో 14సీసీ రోడ్లు, 12సీసీ డ్రైన్లు, ఒక కల్వర్టుతో పాటు వెల్లంకి వీధికి మెట్లు నిర్మాణం కొరకు అంచనాలు వేసినట్లు ఈఓ తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం సబ్‌స్టేషన్ పరిధిలో గల రత్తకన్న, మండపల్లి, ఎం.తోటూరు, బాలకృష్ణాపురం, బుడ్డుపుపేట గ్రామాలలో 4వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ లైన్ మర మ్మతు పనులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎలక్ట్రికల్ ఏఈ కిల్లి గోవిందరావు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# బీసీ కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలు ఇంటర్వ్యూలు

కంచిలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



కంచిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బిసి కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు ఆన్‌లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న 348 మంది లబ్ధిదారుల ధృవపత్రాలు పరిశీలన మరియు ఇంటర్వ్యూలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి.తిరుమల రావు, ఏఓ హెచ్.వి.రమణమూర్తి, ఈఓపిఆర్‌డి కె.ఈశ్వరి, ఎస్‌బిఐ, ఎపీజీవీబీ, కంచిలి, ఎంఎస్‌పల్లి బ్రాంచ్‌ల బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# జలుమూరు పీహెచ్‌సీలో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు



జలుమూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నరసన్నపేట టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత మరియు స్థానిక పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్నలక్ష్మిల ఆధ్వర్యంలో పిహెచ్‌సి పరిధిలో క్షయ రోగులు ఉన్న వారి ఇంటిలో గల కాంటాక్ట్ వ్యక్తులు 10మందికి సివై-టిబి స్కిన్ టెస్ట్‌లు చేయడం జరిగింది. ఈ పరీక్ష వలన 48 గంటల్లో క్షయ వ్యాధి ఉన్నదా లేదా అన్నది నిర్ధారణ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నరసన్నపేట టిబి యూనిట్ మరియు జిల్లా సూపర్‌వైజర్ సిబ్బంది, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# కత్తితో తండ్రీకొడుకులపై దాడి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలం చిన్నసాన పంచాయతీ గంగుపేట గ్రామానికి చెందిన చదునుపల్లి అప్పన్న, ఆయన కుమారుడు చదునుపల్లి హరిబాబుపై గురువారం ఉదయం కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. వివరాల్లోకి వెళితే గాయపడిన చదునుపల్లి అప్పన్నకు అన్న కుమారుడైన చదునుపల్లి రాముకు ఇటీవల భూవివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం కూడా వీరు ఇరువురు మధ్య మాటమాట పెరిగి రాము ఆకస్మాత్తుగా కత్తితో అప్పన్నపై దాడి చేయగా ఆ సమయంలో అక్కడే ఉన్న అప్పన్న కుమారుడు హరిబాబు అడ్డగించే ప్రయత్నంలో హరిబాబు కూడా గాయపడ్డాడు. ఈ తరుణంలో గ్రామస్తులు కలుగజేసుకుని గాయపడిన తండ్రి కొడుకులను 108 వాహనం సహాయంతో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రస్థాయి లేఖ రచన పోటీలలో కావ్యశ్రీకు ప్రథమ బహుమతి

ఆముదాలవలస, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ఇటీవల తపాలా శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి లేఖ రచన పోటీలలో శ్రీవాణి స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ఇ.కావ్యశ్రీకు ప్రథమ బహుమతి రూ.25వేలు గెలుపొందిందని పాఠశాల కరస్పాండెంట్స్ బలివాడ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ ప్రథమ బహుమతిని శుక్రవారం శ్రీవాణి స్కూల్ ఆవరణలో శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ అధికారి చేతుల మీదుగా అందజేస్తారని తెలిపారు. ప్రథమ బహుమతి సాధించిన కావ్యశ్రీకు పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ఐటీఐలో బాలికల టాయిలెట్స్ ప్రారంభోత్సవం చేసిన కొండ్రు

రాజాం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



జిఎంఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో గురువారం రాజాం ప్రభుత్వ పరిశ్రమ శిక్షణ కేంద్రంలో బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్‌ను మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాస్కరరావు మాట్లాడుతూ బాలికలకు టాయిలెట్స్ లేక ఇబ్బంది పడడడంతో జిఎంఆర్ ఫౌండేషన్ సంప్రదించగా వెంటనే స్పందించి వారి సహకారంతో ఈ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఈ విధంగా అడిగిన వెంటనే ఫౌండేషన్ వారు సహకరించి నిర్మాణం చేపట్టినందుకు గాను ఐటిఐ సిబ్బంది, అలాగే విద్యార్థులు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ పీఏ అన్నంనాయుడు, ఫౌండేషన్ జనరల్ మేనేజర్ జయకుమార్, ఐఎంసీ ఛైర్మన్ జగన్మోహనరావు, ఐటిఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# మొగిలిపాడు రహదారి విస్తరణ చేయాలి

## ట్రాఫిక్ వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి -బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్ డిమాండ్



నందిగాం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

పలాస-కాశీబుగ్గ మున్సిపల్ పరిధిలో గల కీలకమైన కేటి రోడ్డు విస్తరణలో భాగంగా మొగిలిపాడు నుంచి ఇందిరమ్మ బజార్ వరకు యుద్ధప్రాతిపదికపై రహదారి ప్రభుత్వం విస్తరణ పనులు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ గత ప్రభుత్వంలో మూడు రోడ్లు జంక్షన్ నుంచి ఇందిరమ్మ జంక్షన్ వరకు మాత్రమే రహదారి ఆధునీకరించినప్పటికీ మొగిలిపాడు నుంచి ఇందిరా బజార్ వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టకపోవడం వల్ల ఇరుకైన రహదారి వల్ల నిత్యం వాహనాల రాకపోకల వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుందని, అందువల్ల పలు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘాన్ని మరింత అభివృద్ధి చేయవల్సిన అవసరం ఉందని జాతీయ రహదారి నుంచి మొగిలిపాడు మీదుగా పలాసకు వాహనాల రాకపోకల వల్ల నిరంతరం ట్రాఫిక్ జామ్ కొనసాగుతుందని, ముఖ్యంగా ఉదయంపూట పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, జీడి పరిశ్రమలకు వెళ్లే కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వ్యాపారులు, ఇతర అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులు ఈ రహదారి గుండా రాకపోకలు సాగించడం వల్ల వాహనాల రద్దీతో పలాస ప్రాంతం ఉదయంపూట పద్మవ్యూహం వలే ట్రాఫిక్ స్తంభించిపోతుంటుందని ఆమె తెలిపారు. ఈ ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు తక్షణం ఇందిరమ్మ జంక్షన్ నుంచి మొగిలిపాడు వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టాలని, అందుకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మున్సిపల్ ఛైర్మన్ బల్ల గిరిబాబు చొరవ చూపాలని బద్రి సీతమ్మ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# మెట్టూరు బిట్ ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచ్ శంకరరావు

కొత్తూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరం కొత్త పనులను గురువారం మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావు ప్రారంభించారు. ఉపాధిహామీ క్షేత్ర సహాకులు బూర్లె భాగ్యలక్ష్మి ఆహ్వానం మేరకు మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శవరరావు హాజరై ఉపాధిహామీ కొత్త పనులను ప్రారంభించారు. మెట్టూరు బిట్ 1 ఆర్ అండ్ ఆర్ కాలనీ పంచాయతీ మిగులు భూముల్లో బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావు మాట్లాడుతూ దేశంలోనే పెద్దఎత్తున ఉపాధి కల్పించే ఏకైక కార్యక్రమం ఉపాధిహామీ పథకమని ఆయన వేతన దారులకు వివరించారు. ఉపాధిహామీ పనులతో వలసల నివారణ, రైతుల భూములు అభివృద్ధి, జీడి తోటల పెంపకం జరుగుతుందన్నారు. అలాగే వీటితో పాటు ఈ పథకం అమలు ద్వారా గ్రామాల్లో వనరులు అభివృద్ధి చెందుతాయన్నారు. కావున ప్రతి ఒక్క వేతనదారులు ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. అంతకంటే ముందు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కొత్త పనులను సర్పంచ్ శంకరరావు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు కె.సంజీవరావు, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు బూర్లె భాగ్యలక్ష్మిలతో పాటు ఉపాధి హామీ వేతనదారులు పాల్గొన్నారు.

# బీసీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు



ఆముదాలవలస, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఆముదాలవలస మున్సిపాలిటీ కార్యాలయంలో బీసీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాల మంజూరుకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో 23 వార్డులకు చెందిన అభ్యర్థులు రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్నారని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ తెలిపారు. 69 యూనిట్ల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా 480 మంది ధరఖాస్తు చేసుకున్నారని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ తెలిపారు. 69 యూనిట్ల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా 480 మంది ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. వీరందరి అర్హతపత్రాలను పరిశీలన చేసి తుది నివేదికను సిద్ధం చేస్తామని తెలిపారు. అర్హుల జాబితాను ఎంపిక చేసి లబ్ధిదారులకు సమాచారం అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

# రెండు ఈతచెట్లు దగ్ధం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



స్థానిక మెయిన్‌రోడ్డులో పి.రాంబాబుకు చెందిన రెండు ఈతచెట్లు గురువారం మధ్యాహ్నం దగ్ధమయ్యాయి. ఖాళీస్థలంలో పారిశుధ్యం నిర్వహించి ఆ చెత్తను ఈత చెట్లుకు సమీపంలో నిప్పు పెట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. చెత్తకు నిప్పు పెట్టి వారు ఇంటికి వెళ్లిపోయిన కొద్ది నిమిషాలకు కాలుతున్న నిప్పురవ్వలు ఈతచెట్లుకు పైకి ఎగిసిపడి రాజుకుని దగ్ధమయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక శకటం అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశామని అగ్నిమాపక అధికారి పిఆర్ రెడ్డి తెలిపారు. అయితే ముదురుతున్న ఎండలు నేపథ్యంలో మరిన్ని భయంకరమైన అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# రాజాం యువతికి ఒకేసారి మూడు బ్యాంక్ ఉద్యోగాలు



## హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

రాజాం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

స్థానిక ఈశ్వరనారాయణ కాలనీకి చెందిన సిద్ధాంతం సాయి శివాని ఒకేసారి మూడు బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికై సత్తా చాటింది. ఈ నెల 1వ తేదీన విడుదలైన ఐబీపీఎస్ ఫలితాల్లో సత్తా చాటి బ్యాంక్ ఆఫ్ బరోడాలో పీఓగా నియమితులయ్యారు. అలాగే ఇటీవల ఐబీపీఎస్ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు పీఓగా ఎంపికై ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కడపలో పీఓగా, అలాగే అదే బ్యాంకులో క్లర్క్ పోస్టుకు ఎంపికైంది. రాజాం పట్టణానికి చెందిన సాయి శివానికి ఒకేసారి మూడు బ్యాంకు ఉద్యోగాలు రావడం పట్ల పలువురు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. విజయనగరం జెఎన్‌టియులో బిటెక్ పూర్తి చేసిన సాయి శివాని తండ్రి సిద్ధాంతి రేగిడి మండలం ఏవి పురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడుగా పని చేస్తుండగా, తల్లి చీపురుపల్లి అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు.

# స్థానిక ప్రజానీకం సమస్యలు గుర్తెరిగి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టండి

## -ఆర్‌అండ్‌బి ఖానాను తెరిపించి మురికినీరు సమస్యకు పరిష్కారం చూపండి

కొత్తూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మండలంలోని అలికాం-బత్తిలి ఏబి ప్రధాన రహదారిపై గత సంవత్సరంన్నర కాలం నుంచి నిలిచిపోయిన మురికినీరు నిల్వ సమస్యపై తక్షణమే అధికార యంత్రాంగం శాశ్వత పరిష్కారం చేయాలని, మూసి ఉన్న ఆర్ అండ్ బి కల్వర్టు తెలిపించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఇదే విషయమై గురువారం కొత్తూరు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వలన, గత పాలకులు పట్టించుకోకపోవడం వలన ఏడాదిన్నర కాలంగా ప్రధాన రహదారిపై మురికినీరు పారుదల వలన స్థానిక ప్రజానీకం రోడ్డు మార్గం గుండా వెళ్లే వివిధ గ్రామ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. అలాగే స్థానిక నివాస ప్రజానీకం వివిధ రకాల అనారోగ్యాలకు గురి అవుతున్నారని సిర్ల గుర్తు చేశారు. కొంత మంది పెద్దలు, పెత్తందారుల అండదండలతో ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ మురికి ఖానాను మూసి వేయడం వలన వర్షపు నీరు, మురుగునీరు ప్రధాన రహదారి ఇరువైపులా పారుతుంది. ప్రధాన రహదారిపై నిత్యం మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఎమ్మెల్యే మామిడికి విజ్ఞప్తి చేశారు. గతంలో టెక్కలి రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్‌కు తెలియజేసిన సందర్భంగా సబ్ కలెక్టర్ ఆదేశాలను కూడా స్థానిక అధికారులు నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే తక్షణమే జోక్యం చేసు కోవాలని, లేకుంటే మరో పోరాటానికి సిద్ధం అవుతామని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవింద రావు తక్షణమే పరిష్కరించాలని స్థానిక ప్రజానీకంతో పాటు పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. పైడిరాజు, శ్రీను, రామరాజులతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# ఆదర్శనీయ అధికారి డాక్టర్ ఎన్.టి నాయుడు

## ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులునాయుడు .. డా. నాయుడుకు ఘనంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు సత్కారం

నెల్లిమర్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా డిఇఓగా, ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా చాలా కాలం సేవలందించి మన్ననలు అందుకున్న డా.ఎన్‌టి నాయుడు ఆదర్శనీయమైన అధికారి అని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. డాక్టర్ ఎన్‌టి నాయుడు ఉద్యోగ విరమణను పురస్కరించుకుని ఇక్కడి ప్రభుత్వ డైట్‌లో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్దులు ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు సత్కార కార్యక్రమానికి ఎంఎల్‌సి శ్రీనివాసులు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వందలాది మంది అభిమానులు, జిల్లాకు చెందిన ఎంఇఓలు, ఉపాధ్యాయుల సమక్షంలో డైట్ సిబ్బంది తరపున డా.ఎన్‌టి నాయుడు దంపతులకు ఎంఎల్‌సి శ్రీనివాసులు నాయుడుతో పాటు మాజీ ఎంఎల్‌సి పాకలపాటి రఘువర్మ తదితరులు దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జ్ఞాపికలను అందజేశారు. డైట్ ప్రిన్సిపాల్ జి.పగడాలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ ఎన్‌టి నాయుడు విలక్షణ అధికారిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఉద్యోగంలో చేరిన నుంచి ఉద్యోగ ధర్మాన్ని విలువలతో పాటించి, లక్ష్య సాధన దిశగానే పనిచేసి ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారని అన్నారు. డాక్టర్ ఎన్‌టి నాయుడును ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విధుల్లో అంకిత బావం ప్రదర్శించిన ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు ప్రజల్లో ఎప్పుడూ గుర్తింపు, ఆదరణ ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి రఘువర్మ మాట్లాడుతూ ఎన్.టి.నాయుడు తాను క్రమశిక్షణతో పనిచేయడంతో పాటు తన అధీనంలోని కింది స్థాయి ఉద్యోగులను సైతం క్రమశిక్షణతో పనిచేయించారని అన్నారు. విద్యా రంగంలో ప్రత్యేకత కలిగిన అధికారిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యాలనాయుడు, డైట్ ప్రిన్సిపాల్ పగడాలమ్మ, వైస్ ప్రిన్సిపాల్ కె.రామకృష్ణారావు, సీనియర్ లెక్చిరర్ డి.ఈశ్వరరావు, పలువురు అతిధులు, డైట్ లెక్చిరర్లు, ఎంఇఓలు, ఉపాధ్యాయులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నెల్లిమర్ల ఎఎస్‌ఐ సతీష్‌ను అభినందించిన జిల్లా ఎస్‌పి

నెల్లిమర్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త




నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌లో ఎఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఎ.సత్యనారాయణ (సతీష్)ను జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్ అభినందించారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండడంతో పాటు అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తున్నందుకు సతీష్‌కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఎఎస్‌ఐ సతీష్‌ను భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్‌ఐ బి.గణేష్, ఎఎస్‌ఐ రమణమూర్తి, సిబ్బంది అభినందించారు.

# వార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళికపై విఓఏలకి శిక్షణ

లక్కవరపుకోట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



వార్షిక రుణ, జీవనోపాదుల ప్రణాళికల తయారీపై మండలంలోని విఓఏ ఎన్యూమరేటర్స్‌కి మూడు రోజులపాటు రోజుకు 12 గ్రామ సంఘాలు చొప్పున శిక్షణ కార్యక్రమం బుధవారం వెలుగు కేంద్రంలో ఏపీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ఇంత వరకు మహిళలు తీసుకొన్న రుణాలు వారి అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే కాలంలో వారు చేస్తున్న జీవనో పాధి కార్యక్రమం ఏంటి వాటి ఏటువంటి ఫైనాన్షియల్ సపోర్ట్ కావాలి అను విషయంపై సర్వే చేయుటకు ఏనిమిది ఎస్ఏచ్‌జీలకు ఒక కమ్యునరేటర్‌ను ఎంపిక చేసి వారి జీవనోపాధులకు వినియోగ అవసరాలను తెలుసుకొని సర్వే చేయుటకు 12 గ్రామ సంఘాలకు సంబంధించిన ఎన్యూమారేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగినదని తెలిపారు. ఏపీఎం జి.శ్రీనివాసరావు కార్యక్రమ పర్యవేక్షకులుగా ఏపీఎం ఎస్ఐ ఈపీ అనురాధ, మండల సమైక్య అధ్యక్షులు వెంకటలక్ష్మి, సీసీలు సన్యాసినాయుడు, సత్యం, విఓఎలు, ఎన్యూమారేటర్స్ పాల్గొన్నారు.

# కొత్తాడ జడ్పీ హైస్కూల్లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ

లక్కవరపుకోట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వీడ్కోలు కార్యక్రమం ఎచ్ఎం.పద్మావతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చదువులో పోటీ ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసొచ్చి, చదువుతున్నా చెట్టు నీడలో... వీడలే మంటూ 66 మంది విద్యార్థులకు 3 నుండి 9 తరగతుల విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ విద్యాలయం మాకు దేవాలయం లాంటిది 6 నుండి 10వ తరగతి వరకూ ఈ పూలవనం లాంటి పాఠశాలలో ఉపాధ్యాయులు తోటమాలిలా మమ్మలను అభివృద్ధి చేశారని విద్యార్థులు తమ అనుభవాలను భావాలను తెలిపారు. కొందరు విద్యార్థులు కన్నీరు పెట్టుకున్నారు. మా అభివృద్ధికి గురువులు పాఠశాలలో మాత్రమే కాకుండా పేరెంట్స్‌తో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రాత్రుల్లు కూడా మా ఇళ్లకు, ఊళ్లకు వచ్చి జాగ్రత్తలు చెప్పేవారు. అని ఇటువంటి ఉపాధ్యాయుల నీడలో చదువుకున్న ఇప్పుడు పాఠశాలను విడిచి వెళ్లడంపై ఇటు విద్యార్థులు ఎంతో బాధను వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులు వెళ్లిపోవడంపై తమకి బాధ ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. ఎచ్ఎం పద్మావతి పదవ తరగతి అనంతరం ఫ్యూచర్ కోర్సుల అందుబాటులో వున్నాయని వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ విద్యార్థినీలకు ఉపకార వేతనాలు..

గజపతినగరం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న 8 మంది డిగ్రీ విద్యార్థినీలకు మలబార్ జూలరి చారిటబుల్ ట్రస్ట్ ఉపకార వేతనాలు అందజేసినట్లు ప్రిన్సిపల్ రావాడ సత్యనారాయణ గురువారం తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ ట్రస్ట్ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు విజయనగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌లో బుధవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఉపకార వేతనాలు అందజేశారన్నారు. దీనిలో భాగంగా గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 8 మంది విద్యార్థినిలకు మెరిట్ ఉపకార వేతనాలను విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతిరాజు చేతుల మీదుగా అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. విద్యార్థినిలకు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఏజెన్సీ వద్దు ఆప్కాస్ ముద్దు

పార్వతీపురం, ఏప్రిల్3, ప్రభాతవార్త



ఏజెన్సీ వద్దు ఆప్కాస్ ముద్దు అనే నినాదంతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మున్సిపల్ ఆఫీసు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేసినందని సమ్మెలో భాగంగా అప్పటి ప్రభుత్వం ప్రత్యేక జీవోలు విడుదల చేసిందని అవి నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు 62 సంవత్సరాలు వయస్సు వయోపరిమితి పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని రిటైర్ అయిపోయిన పని చేస్తూ చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించి పనిలో పెట్టుకోవాలని అన్నారు. ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీలు పెట్టే ఆలోచన మానుకోవాలని లేదా ఆప్కాస్ విధాన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా పని కుదించాలని పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచాలని అన్నారు. అనంతరం శానిటరీ ఇన్స్పెక్టర్ కర్రి పకీర్ కి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు కొమ్మలు తొలగింపు.. విద్యుత్ సరఫరాకు అంతరాయం

మక్కువ ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



మక్కువ సబ్ స్టేషన్ స్టేషన్ పరిధిలో గల 11 కె.వి దుగ్గేరు ఫీడర్ పరిధిలో గల చెట్టు కొమ్మలను తొలగించడం వలన ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగును. ట్రీఫేస్ కరెంటు ఉదయం నాలుగు గంటల నుండి ఏడు గంటల వరకు ఇవ్వనున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె గోపాల్ రావు నాయుడు తెలిపారు. ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# తక్కువ వర్షపాతం ప్రాంతాల్లో విత్తన బంతుల తయారీ విధానం ఎంతో దోహద పడుతుంది..

పాచిపెంట, ఏప్రిల్ 3. ప్రభాతవార్త



తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాలలో విత్తన బంతుల ప్రయోగం చాలా ఉపయోగకరంగా ఉంటుందని విత్తన బంతులను తయారు చేసుకుని పొడి దుక్కిలోనే చల్లుకున్నట్లయితే వాతావరణంలో ఉన్న తేమను గ్రహించి విత్తనాలు మొలకెత్తుతాయని శాస్త్రీయంగా రుజువైందని ఏవో కొల్లి తిరుపతిరావు పేర్కొన్నారు. మాతుమూరు గ్రామంలో ప్రకృతి సేద్య ఎల్ వన్ తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో రైతులకు విత్తన బంతుల తయారీపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జీవ వైవిధ్యం పెంపొందించడానికి విత్తన బంతులు ఎంతగానో ఉపయోగపడతాయని దీనికి కావలసిన ముడి సరుకులు బంక మట్టి పొడి బూడిద పొడి, ఘనజీవామృతం. విత్తనాలను ఒక గోనె సంచిలో వేసి నెమ్మదిగా నీళ్లు చిలకరిస్తూ మూడు లేదా నాలుగు పొరలు వచ్చేటట్లు బంక మట్టి పొడి చల్లుతూ గోనెసంచెను ఊపుతూ ఉండాలి అనంతరం ఒకటి లేదా రెండు పొరలు ఘన జీవామృతం పొడిని చల్లుతూ నీళ్లు చిలకరిస్తూ ఉండాలని చివరగా కాల్చిన పిడకల బూడిద పొడిని పొరగా పట్టించి నీడలో 24 గంటలు ఆరబెట్టుకొని ఇలా తయారైన విత్తన బంతులను పొడి దుక్కులోనే చల్లుకోవచ్చని బంక మట్టి ధన జీవామృతం, కాల్చిన బూడిద పొరలు ఉండడం వలన వాతావరణంలో ఉండే తేమను గ్రహిస్తుందని అంతేకాకుండా చీడపీడల బారినుండి కాపాడవచ్చని అన్నారు. విత్తనతేజం ఆరోగ్యవంతమైన పంటకు ఆరోగ్యమైన మొలక ఎంతో అవసరం కాబట్టి రైతులు శ్రమ అనుకోకుండా ఎలాంటి ఖర్చు లేని విత్తన గుళికలను తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్ కుమార్ పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, జరిమాన

కొత్తవలస, ఏప్రిల్ 3. ప్రభాతవార్త



పోలీసు స్టేషన్ పరిధిలో 2022సం.లో నమోదైన హత్య కేసులో నిందితుడు కొత్తవలస మండలం అప్పన్నదొర పాలెం పంచాయతీ జోడుమెరక గ్రామానికి చెందిన జోడి నాగరాజు (32)కు జీవిత ఖైదు, రూ.1000లు జరిమాన విధిస్తూ జడ్జ్ బి.కళ్యాణ్ చక్రవర్తి తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే.. కొత్తవలస మండలం అప్పన్నదొరపాలెం పంచాయితీ జోడిమెరక గ్రామానికి చెందిన జోడీ నాగరాజు తన భార్య లక్ష్మీ కనిపించడం లేదని 2022సం.లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తవలస పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారన్నారు. విచారణలో ఫిర్యాది/నిందితుడు అయిన జోడు నాగరాజుతన భార్య అయిన జోడు లక్ష్మీని హత్య చేసి, పెట్రోల్ పోసి కాల్చివేసి, తిరిగి తన భార్య అదృశ్యం అయినట్లుగా ఫిర్యాదు చేసినట్లుగా నిర్ధారణ అయ్యిందన్నారు. నిందితుడిని, అతడికి సహకరించిన మౌనికను అప్పటి కొత్తవలస సిఐ బాలసూర్యారావు అరెస్టు చేసి రిమాండుకు తరలించి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు సాక్షులను ప్రవేశ పెట్టడంతో జోడు నాగరాజుపై నేరారోపణలు రుజువు కాగా, మౌనికపై నేరారోపణలు రుజువు కాలేదన్నారు. ఈ కేసులో పోలీసు వారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ వాదనలు వినిపించారు. ప్రాసిక్యూషన్ సక్రమంగా జరిపించుటలో ప్రస్తుతం పని చేస్తున్న కొత్తవలస సిఐ సీహెచ్.షణ్ముఖ రావు ఆధ్వర్యంలో సిఎంఎస్ ఎఐ పి.ఈశ్వరరావు, కోర్టు కానిస్టేబుల్ ఎర్నినాయుడు సాక్షులను సకాలంలో ప్రవేశ పెట్టారన్నారు. నిందితుడికి శిక్ష పడడంలో క్రియాశీలకంగా పని చేసిన పోలీసు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పి వకుల్ జిందల్ అభినందించారు.

# తాగునీటి బోరుబావి ఏర్పాటుకు శంఖుస్థాపన...

శృంగవరపుకోట, ఏప్రిల్ 3. ప్రభాతవార్త



మండలంలోని తిమిడి గ్రామంలో వబ్బిన కళ్ళాలు వద్ద గురువారం నిర్వహించిన తాగునీటి బోరు ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించి 14వ ఆర్థిక సంఘం నిధులు నుంచి ఆరు లక్షలు, మండల పరిషత్ నిధులు నుంచి రెండు లక్షలు తాగునీటి బోర్లు ఏర్పాటుకు కేటాయించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరావు, తిమిడి సర్పంచ్ వబ్బిన త్రినాథమ్మ, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, జనసేన పార్టీ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, ఎంపీటీసీలు పి.ధర్మారావు, దేవి,గ్రామ పెద్దలు వి.సతీష్, వెంకటరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రక్త దానం చేసిన ఆర్టీసీ డీఎం..

శృంగవరపుకోట, ఏప్రిల్ 3. ప్రభాతవార్త

ఎస్.కోట ఏరియా ఆసుపత్రిలో ఆశుపత్రి సూపరింటెండెంట్ నీల ఆధ్వర్యంలో గురువారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్.కోట ఆర్టీసీ డీఎం రమేష్ రక్తదానం చేశారు. రక్త దానానికి మించింది లేదని మన జీవితంలో మరొకరికి సహాయం చేస్తేనే మన జీవితం సార్ధకత అవుతుందని డీఎం రమేష్ తెలిపారు. ఈసందర్భంగా పలువురు ఆర్టీసీ డిపో కార్మికులు డీఎంను అభినందించారు.

# యాక్షన్ ప్లాన్ ద్వారా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి


దత్తిరాజేరు, ఏప్రిల్ 3. ప్రభాతవార్త



గ్రామాల్లో యాక్షన్ ప్లాన్ ద్వారా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని వెలుగు ప్రత్యేక అధికారి బివి.వివిఎస్ మూర్తి డిపిఎం ఎన్‌వివి. ఇందిరా దేవి అన్నారు మండల కేంద్రమైన వెలుగు కార్యాలయంలో వివో ఏ.లు మరియు ఏన్యుమరేటర్లకు. రోజుకు 12 గ్రాముల చొప్పున మూడు రోజులు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు శిక్షణ తరగతుల్లో చెప్పినవన్నీ తెలుసుకొని. డ్వాక్రా మహిళలకు తెలియపరచాలన్నారు మహిళలు తీసుకున్న రుణాలు వారి అభివృద్ధి కార్యక్రమాలు వారు చేస్తున్న జీవనోపాధి పెంపొందించడానికి ప్రతి మహిళ కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఫైనాన్సియల్ సపోర్ట్ ద్వారా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు ఎనిమిది డ్వాక్రా సంఘాలకు ఒక ఎన్యుమినేటర్ ఎంపిక చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం అప్పలనాయుడు సీసీలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ - ఎమ్మెల్యే కళావెంకటరావు

చీపురుపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే కళా వెంకట్రావు అన్నారు. గురువారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళావెంకటరావు తెలిపారు. చీపురుపల్లి శాసనసభ్యులు వారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా గత వైసిపి పాలనలో పరిష్కారం కానీ ఎన్నో రెవెన్యూ సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. రెవిన్యూ అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణకు మరింత కఠిన చర్యలు చేపట్టాలి : విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి

రామభద్రపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ, ఏప్రిల్ 3న రామభద్రపురం పోలీసు స్టేషను సందర్శించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఇతర పోలీసు అధికారులు రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టికి స్వాగతం పలకగా, డీఐజీ పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం, స్టేషను ప్రాంగణంను పరిశీలించి, నూతనంగా అభివృద్ధి పరిచిన వాహనాల షెడ్‌ను డీఐజీ గోపీనాథ్ జట్టి ప్రారంభించారు. పోలీసు స్టేషన్‌లోని రిసెప్షన్, గదులను పరిశీలించి, రికార్డులు, సీడీ ఫైల్స్ తనిఖీ చేశారు. మహిళా సంరక్షణ పోలీసులతో డీఐజీ మమేకమై శక్తి యాప్ గురించి క్షేత్ర స్థాయిలో అవాహన కల్పించాలని, ఆపద సమయాల్లో శక్తి ఉపయోగించి, పోలీసుల సహాయం ఏవిధంగా రక్షణ పొందాలో ప్రజలకు ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులకు వివరించాలన్నారు. గంజాయి నియంత్రణకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద తనిఖీలను మరింత విస్తృతంగా వాహన చేపట్టాలన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, దేవతా మూర్తులు, ప్రముఖుల విగ్రహాల భద్రతకు చర్యలు చేపట్టాలని, నిఘా పెట్టాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాటి పరిరక్షణకు స్థానికులతో రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను డీఐజీ ఆదేశించారు. మహిళలు, విద్యార్థినుల రక్షణను దృష్టిలో పెట్టుకొని వారికి రక్షణగా నిలిచే చట్టాల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీల్లో రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి వెంట జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణ రావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, మీ రామభద్రపురం ఎస్సై వి.ప్రసాదరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రికార్డుల టాంపరింగ్‌పై కలెక్టర్ ఆగ్రహం

## -భోగాపురం మండలంలో కలెక్టర్ అంబేద్కర్ పర్యటన

భోగాపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భోగాపురం మండలంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ గురువారం పర్యటించారు. కలెక్టర్ ముందుగా తూడెం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నెలకొన్న భూ వివాదంపై గ్రామస్తులను ఆరా తీశారు. భూములను పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన వివాదం కావడంతో, ముందుగా గ్రామ పెద్దలు, గ్రామస్తులంతా కలిసి చర్చించుకోవాలని సూచించారు. అప్పటికి పరిష్కారం కాకపోతే గ్రామాన్ని మరోసారి రీ సర్వే చేసి, ఎవరి భూముల వారికి అప్పగించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్‌డిఓ డి.కీర్తి, తహశీల్దార్ సురేష్, రెవెన్యూ, సర్వే సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# బీసీ కార్పొరేషన్ లోన్స్ ఇంటర్వ్యూలు ప్రశాంతం ఎంపీడీవో నగేష్

బలిజిపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండలం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండల ఆఫీసులో బీసీ కార్పొరేషన్ లోన్స్ (ఓబిఎంఎస్)అప్లై చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ మండలంలో 24 పంచాయతీలు అప్లికేషన్ అభ్యర్థులు ఆన్లైన్లో చేసుకున్న సుమారుగా 800 కాగా సుమారు 650 హాజరై తగు పత్రాలు ధృవీకరణ పత్రాలు పరిశీలన జరిగాయి మిగిలిన వారు హాజరు కాలేదు దీనికి ఎంపీడీవో ఏవీఎస్ నగేష్, పిఓపిఆర్డి పుష్పారావు మరియు వివిధ అధికారులు, మేనేజర్లు సచివాలయం సిబ్బంది సెక్రటరీలు పాల్గొన్నారు.

# గిరి సీమలలో గిరిజనులకు అవగాహన సదస్సు

కురుపాం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మారుమూల గిరిజన గ్రామాలలో గిరిజనులకు పలు అంశాలపై అవగాహన సదస్సును కురుపాం పోలీసులు నిర్వహించారు. గురువారం కురుపాం ఎస్సై పి నారాయణ రావు ఆధ్వర్యంలో పొడి పంచాయతీలో పొడి, సంతోషపురం, వేగులవాడ, రజ్జిలి గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామాల్లో నాటుసారా వంటకాలు వలన జరిగే ప్రమాదాలు రోడ్డు భద్రత పైన, సైబర్ నేరాలు పైన వాటి చట్టాలను గిరిజనులకు వివరించారు. ఎస్సై నారాయణరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నుకున్న ప్రజలు తృప్తి చెందేలా సభలు నిర్వహణ..సమస్యలు పరిష్కారం : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

రామభద్రపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మనల్ని ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్న ప్రజలు సభలలో మన ప్రవర్తన పట్ల, వారి సమస్యల పట్ల మనం స్పందించే తీరు పట్ల సంతృప్తి చెందేలా శాసనసభను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం ఉదయం స్థానిక మండల పరిధిలోని భూశాయవలస గ్రామంలో కళ్యాణమండపంలో జరిగిన సీనియర్ రాజకీయ నాయకుడు, సాలూరు సమితి మాజీ అధ్యక్షుడు గంట తిరుపతిరావు కుమారుని వివాహానికి హాజరైన ఆయన స్థానిక విలేఖర్లతో కొద్దిసేపు మాట్లాడారు. శాసనసభ దేవాలయం వంటిదని, దానికి స్పీకర్ పూజారి వంటివాడు మాత్రమేనని, సభ్యుల న్యాయమైన కోర్కెలను భగవంతుని వంటి సభానాయకుని దృష్టిలో పెట్టడమే మా విధులని అన్నారు. అందుకు సభలను మనల్ని ఎన్నుకున్న ప్రజల ఆకాంక్షల మేరకు హుందాగా నడపాలని, సభ్యులు కూడా తమ ప్రవర్తనతో హుందాగా వ్యవహరిస్తూ తమను ఎన్నుకున్న ప్రజలు తృప్తి చెందేలా సభలలో వ్యవహరించాలని అన్నారు. స్థానిక శాసనసభ్యుడు ఆర్‌వియస్‌యస్ కే.రంగా రావు బేబినాయన, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు గాదే శ్రీనివాసులు నాయుడు, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, కంది చంద్ర శేఖర్, మండల తెలుగుయువత అధ్యక్షుడు ముల్లు రాంబాబు, సర్పంచ్ ప్రతినిధి గంట సాయి పాల్గొన్నారు.

# అందని జీతాలు.. ఆగని ఆకలి కేకలు

## పస్తుల జీవనాన్ని గడుపుతున్న ఫేకర్ ఉద్యోగులు

గరివిడి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



గరివిడి ఫేకర్ ఉద్యోగుల బతుకులు దయనీయంగా మారాయి.ఏడాదిన్నర కాలంగా కర్మాగారం మూతపడి ఉండటంతో యాజమాన్యం ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదు. సగం జీతాలు అయినా ఇచ్చేపరిస్థితి లేకపోవడంతో ఉద్యోగులు పస్తులతో సహజీవనం చేయాల్సిన పరిస్థితి ఉత్పన్నమయ్యింది.2023 అక్టోబర్ లో ఫేకర్ కర్మాగారం మూత పడింది.కార్మికులకి కొంత మేరకు సగం జీతాలైన చెల్లిస్తుండగా అరవై మంది సూపర్ వైజర్ క్యాడర్ ఉద్యోగులకు పనిలేదు, పైసలు లేవు. దీంతో ఉద్యోగులు యాజమాన్యంని ప్రశ్నించే పరిస్థితి లేదు, ఊరుకుంటే ఆకలి పెనవేసుకున్న బతుకులు నడపక తప్పడం లేదు. ఈ స్థితిలో యాజమాన్యం దయతలచి ఉద్యోగులకు ఏడాదిన్నర జీతాల్లో కొంతైనా చెల్లిస్తారని గంపెడాశతో ఉన్నారు. కర్మాగారం నడవక ఉత్పత్తి నిలిచిపోయే స్థితిలో యజమ్యాన్ని నిలదీసే అవకాశం లేదు.ఉద్యోగులు మింగ లేక కక్కలేక మధ్యలో ఉండే దయనీయ స్థితిని అనుభవిస్తున్నారు. కర్మాగారం తెరిపించేందుకు పాలకులు, ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేస్తే ఉత్పత్తి ప్రారంభమై అటు కార్మికులు, యాజమాన్యం ఉద్యోగులుగా ఉన్న సూపర్ వైజర్ క్యాడర్ ఉద్యోగులకి యాజమాన్యం జీతాలు చెల్లించే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఫేకర్ కర్మాగారాన్ని తెరిపించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.అలాగే ఉద్యోగుల జీతాలు కొంత మేరకైనా చెల్లించేందుకు ఉన్నత అధికారులు చర్యలు గైకొనాల్సిన అవసరం ఉంది. ఫేకర్ ఉద్యోగుల పస్తుల బతుకులు నుండి విముక్తికి ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన పరిస్థితి, పాలకులు ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.

కెనరా బ్యాంక్ Canara Bank
పూల్‌భాగ్ బ్రాంచ్ (8480)
పూల్‌భాగ్, విజయనగరం జిల్లా,
ఎపి-535002. ఫోన్: 8331015676

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. కడగల ఆనంద్ (ఋణగ్రహీత), తండ్రి: లేటు కడగల సత్యం, డి.నెం. 8-32-68, గాంధీ నగర్, వి.టి అగ్రహారం, విజయనగరం-535005. ఆస్తి చిరునామా: కడగల ఆనంద్, తండ్రి: లేటు కడగల సత్యం, ఫ్లాట్ నెం. ఎఫ్-4, మొదటి అంతస్తు, A-బ్లాక్, స్వాతి ఆర్కేడ్, శ్రీ లక్ష్మి మేఘా టౌన్‌షిప్, పాత బొబ్బిలి, రాయదుప్పరంగరాయపురం, దిబ్బగుడ్డివలస గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం-535573.
2. కోడి బాబ్జీ (హామీదారు), తండ్రి: కోడి రామునాయుడు, పెద్దవీధి, లింగాలవలస, విజయనగరం-535578. ప్రస్తుత చిరునామా: కోడి బాబ్జీ, తండ్రి: కోడి రామునాయుడు, ఫ్లాట్ నెం.302, కోసల అపార్ట్‌మెంట్, కంటోన్మెంట్, విజయనగరం-535003.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ శ్రీ కడగల ఆనంద్ (ఋణగ్రహీత) & శ్రీ. కోడి బాబ్జీ (హామీదారు) వారిని బకాయి రూ. 13,51,128.79 (అక్షరాల పదమూడు లక్షల యాభై ఒక వేయి నూట ఇరవై ఎనిమిది రూపాయలు మరియు డబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, పూల్‌భాగ్, విజయనగరం బ్రాంచ్ అధీకృత అధికారి 04.04.2024 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్‌యొక్క అధీకృత అధికారి తేది. 11.06.2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.15.06.2024 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 04.04.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 13,51,128.79 (అక్షరాల పదమూడు లక్షల యాభై ఒక వేయి నూట ఇరవై ఎనిమిది రూపాయలు మరియు డబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02.04.2025, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

4-4-25 TERA PAGE 8.qxd:4-4-25 TERA PAGE 8.qxd 1/1/02 5:59 AM Page 1



# శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాలు

చెన్నైలో తెలుగువారి ఘన కీర్తిని చాటుతూ 1998న శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ స్థాపించి సినీ రంగానికే కాక ఇతర రంగాలలో విశిష్ట సేవలు అందించే వారికి సైతం అవార్డ్స్‌ను బహుకరిస్తూ అందరి మన్ననలను అందుకుంటుంది శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్. శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ గత 27 సంవత్సరాలుగా తెలుగు సినీ పరిశ్రమలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అవార్డులు అందిస్తూ ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ఉగాది పురస్కారాలను చెన్నై లో శ్రీకళా సుధా తెలుగు అసోసిషియన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా



నిర్వహించారు. ఈ వేడుకలో పలువురు సినీ ప్రముఖులు పాలుపంచుకున్నారు. గడ్డం సరోజకు మహిళరత్న పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం సరోజ మాట్లాడుతూ, నా భర్త వివేక్ మరియు మా కుటుంబ సభ్యుల సహకారం నాకెంతో ఉంది, ఫ్యామిలీ సపోర్ట్ ఉంటే మహిళలు ఏదైనా సాధిస్తారు అనడానికి నేనే ఉదాహరణ. ఉగాది రోజున ఈ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. మత్తు వదలరాచిత్రానికి గాను ఉగాది పురస్కారాన్ని అందుకున్న చెర్రీ మాట్లాడూతూ, రవి, నవీన్ యెర్నేని రాలేక పోయారు, ఆ అవార్డు కూడా నేనే అందుకుంటున్నా అన్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రత్నవేలుకి ఉగాది పురస్కారం దక్కగా ఆయన పెద్ది షూటింగులో బిజీగా ఉండి కూడా ఈ ఫంక్షన్ రావడం సంతోషం వ్యక్తం చేసారు. రజాకార్ చిత్రంలో ఐలమ్మ పాత్రకు ఇంద్రజ ఉగాది పురస్కారం అందుకు న్నారు. ఈ సందర్భంగా ఇంద్రజ మట్లాడుతూ, రజాకార్ ఐలమ్మ క్యారెక్టర్‌కు నాకు ఉగాది పురస్కారం ఇచ్చారు, అందుకు కృతజ్ఞతలు, పెళ్లి తర్వాత నా భర్త సహకారంతో కెరీర్‌లో ముందుకు సాగుతున్నాను అని తెలిపారు. నిర్మాత ఏయమ్ రత్నం మాట్లాడుతూ, ముందుగా కమిటీ సభ్యులకు అభినందనలు, పవన్ హరి హర వీరమల్లు సినిమా అందరికీ నచ్చుతుంది ముందు మీకు చూపిస్తాను, ఈ అవార్డు నాకు వచ్చినందుకు సంతోషంగా ఉంది అన్నారు.

# 'ఆదిత్య 369' మూవీ దైవ నిర్ణయం

ఒక్కో దర్శకునికి ఒక్కో శైలి ఉంటుంది. కానీ, ఏ శైలిలో అయినా, ఏ తరహా అయినా, ఎటువంటి ట్రెండ్ అయినా తనకంటూ ఒక ప్రత్యేకతను చూపిస్తూ సినిమాలు సృష్టించిన ఆల్ రౌండర్ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు. ఆయనకు తెలుగులో ఎంత పేరుందో, తమిళ, కన్నడ భాషల్లో అంత పేరు ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆయనవన్నీ పాన్ ఇండియా కాన్సెప్ట్ లే! ఆయన తెరకెక్కించిన దృశ్యకావ్యాల్లో నందమూరి బాలకృష్ణతో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'ఆదిత్య 369'ముందు వరుసలో నిలుస్తుంది. 34 సంవత్సరాల తర్వాత సరి కొత్తగా ముస్తాబై ఈతరం ప్రేక్షకుల్ని సైతం మంత్ర ముగ్ధుల్ని చేసేందుకు "ఆదిత్య 369" ఏప్రిల్ 4న వస్తున్న సందర్భంగా ఆ చిత్ర విశేషాల్ని ఎంతో ఇష్టంగా నెమరువేసుకున్నారు 93 ఏళ్ళ నవ యువ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు.



సింగీతం శ్రీనివాసరావు

**34 ఏళ్ల క్రితం విడుదలైన ఆదిత్య 369 సినిమా మళ్లీ ఇప్పుడు రీ రిలీజ్ కావడం, ఇప్పుడున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైనటువంటి 4కె డిజిటలైజేషన్, 5.1 సౌండ్ మిక్స్‌తో వస్తుండటం ఎలా అనిపిస్తుంది సార్..?** సింగీతం: ఇది చాలా చాలా వండర్ ఫుల్ ఎక్స్పీరియన్స్. ఎందుకంటే అప్పుడెప్పుడో మేము ఆదిత్య 369 సినిమాను ఒక టైప్ ఆఫ్ టెక్నికల్ యాక్సిలెరెన్స్ లో చేశాము. ఇంత టెక్నికల్ అడ్వాన్స్మెంట్ ఉంటుందని అప్పుడు మాకు తెలియదు. ఇంత టెక్నాలజీ వచ్చిన తర్వాత.. అరెరే ఈ సినిమాని ఇప్పుడు సినిమాను తీసుంటేబాగుండే అనిపించిన క్షణాలు ఉన్నాయి. నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ గారు సినిమాను కంప్లీట్‌గా అప్‌గ్రేడ్ చేసి, కాంటెంపరరీ టెక్నాలజీకి ఈక్వెల్‌గా చేసి రీ రిలీజ్ చేస్తానంటే.. ఆసక్తి ఉన్న ప్రేక్షకులకే కాదు నాలాంటి వాళ్లకి కూడా చూడాలనిపిస్తుంది. నిజంగా ఇది ఒక థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్.. చాలా బాగుంది.. ఇంట్రెస్టింగ్‌గానూ ఉంది. **ఇటువంటి సైన్స్‌ఫిక్షన్ మూవీ చేద్దామన్న ఆలోచన ఎప్పుడు మొదలైంది సార్?** సింగీతం: చాలా మంది 'బ్యాక్ టు ద ఫ్యూచర్' ఇన్స్పిరేషన్‌తో ఈ సినిమా తీశానని అంటారు. కానీ కాదు. నేను కాలేజీ రోజుల్లోనే హెచ్. జి. వెల్స్ రచించిన నవల 'ది టైం మిషన్' చదివాను. అది వేరే కథ. టైం ట్రావెల్, సైన్స్, ఫిక్షన్.. ఇవన్నీ అందులో ఉంటాయి. వాటి గురించి కాలేజ్ మేట్స్‌తో డిస్కస్ చేయడం జరిగింది. అయితే బ్లాక్ అండ్ వైట్‌లో టైం ట్రావెల్ కాన్సెప్ట్‌తో టైం మెషిన్ సినిమాలు హాలీవుడ్ లో చాలా వచ్చాయి. దూకడం కాదు.. ముందు నీళ్లల్లోకి దూకి స్విమ్మింగ్ నేర్చుకోవడం అన్న చందంగా చేశారు. ఆ క్రెడిట్ మొత్తం కృష్ణ ప్రసాద్‌దే. చాలా గట్ ఫీలింగ్‌తో ముందుకు వచ్చారు. **స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేయడానికి ఎంత సమయం పట్టింది ?** సింగీతం: బేసిక్ లైన్ అనుకున్న తర్వాత నేను, జంధ్యాల రెండు వారాల పాటు కూర్చుని డిస్కస్ చేశాం. కృష్ణ ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం కూడా ఇన్వాల్వ్ అయ్యారు. మా ఇంట్లో, పామ్‌గ్రోవ్ హోటల్‌లో సిట్టింగ్స్ జరిగాయి. 15 రోజుల పాటు సీన్‌వైజ్ లే అవుట్ వేశాము. ఆ వెంటనే నెలన్నర రోజుల్లో జంధ్యాల డైలాగ్స్ రాసేశారు. తర్వాత ఒక ఎక్స్ట్రా కాంట్రిబ్యూట్ చేశాము. అప్పుడే రాయలవారి కాలం నాటి వజ్రాన్ని వర్తమానం, భవిష్యత్తుతో ముడి పెట్టాము.



# విడుదల రోజు 'శివాజ్ఞ' ఉచిత ప్రదర్శన

భక్తి జ్ఞాన వైరాగ్యాలు భగవంతుని చేరే మార్గాలు.. భక్తికిఫలం జ్ఞానం, జ్ఞానం ద్వారా మనిషిలో దైవత్వం నిండుతుంది. మనసుకి శాంతి ఆత్మకు శక్తి నింపే భక్తిరస చిత్రం 'శివాజ్ఞ'. సీనియర్ నటుడు భానుచందర్ అతిథి పాత్రలో నటించిన 'శివాజ్ఞ' సినిమా నేడే విడుదలకానుంది. శివ పరమాత్మ జ్ఞాన మందిరం ట్రస్ట్ ఆధ్వర్యంలో, శివపరమాత్మ క్రియే షన్స్ నిర్మించిన 'శివాజ్ఞ' సినిమా ఆధ్యాత్మికతతో కూడిన కథాంశంతో రూపొందింది. శివాజ్ఞ చిత్రం ఆంధ్ర, తెలంగాణలోని 108 థియేటర్లలో మొదటి రోజు మొదటి నాలుగు ఆటలు ఉచితంగా ప్రదర్శించనున్నారు. ఈ సినిమా ఆధ్యాత్మికతతో పాటు కుటుంబ కథాంశాన్ని కూడా సమన్వయం చేస్తుందని చిత్ర యూనిట్‌చెబుతోంది. 'శివాజ్ఞ..' చిత్రం ద్వారా ప్రేక్షకులకు ఒక కొత్త ఆధ్యాత్మిక అనుభవాన్ని అందించేందుకు నేడేథియేటర్‌లలోకి రాబోతోంది.

# 'ఓ భామ అయ్యో రామ' నుంచి లిరికల్ విడియో

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఓ భామ అయ్యో రామ. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఎంటర్‌టైన్‌చేయనున్న ఈ చిత్రం టీజర్‌ను ఇటీవల విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్‌కు అనూహ్య స్పందన వస్తుంది. కాగా ఎలాగుండే వాడ్నే ఎలాగా అయిపోయానే.. అంటూ సాగే ఈ చిత్రం టైటిల్ సాంగ్ లిరికల్ వీడియోను గురువారం విడుదల చేసింది చిత్రబృందం. ఈటైటిల్ సాంగ్‌కు శ్రీ హర్ష ఈమని సాహిత్యం అందించగా, శరత్ సంతోష్ ఆలపించారు. రథన్ స్వరాలు అందించిన ఈ పాటకు మెయిన్ మాస్టర్ కొరియోగ్రఫీని అందించారు. ఈ సందర్భంగా నిర్మాత హరీష్ మాట్లాడుతూ, ఎంతో యూత్‌ఫుల్‌గా కొనసాగే పాట ఇది. ఈ పాటలో హీరో, హీరోయిన్ ఎనర్జీ ఎంతో ప్లస్ అయ్యే విధంగా ఉంటుంది. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. దర్శకుడు రామ్ గోదాల మాట్లాడుతూ, రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. ఇప్పుడు విడుదల చేసిన ఈ పాట ఎంతో బ్యూటిఫుల్‌గా ఉంటుంది. పాటలోని సాహిత్యం, హీరో, హీరోయిన్ ఎనర్జీ, రథన్ సంగీతం పాటను మరో లెవల్‌కు తీసుకెళ్లాయి. పూర్తి వినోదాత్మకంగా రూపొందుతోన్న ఈ చిత్రం ఈ వేసవిలో ప్రేక్షకులకు కూల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తుంది. సినిమాలోని ప్రతి పాత్ర ఎంతో బాగుంటుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ చాలా రోజుల తరువాత ఓ మంచి సినిమాను చూశామనే అనుభూతికి లోనవుతారు అన్నారు. పాటను గమనిస్తే.. ఇదోక క్యూట్ అండ్ లవ్‌లీ ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. పాటలోని ప్రతి ఫేమ్ ఎంతో కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్, మాళవిక ఎంతో ఉత్సాహంగా కనిపించారు. రథన్ స్వరాలకు శ్రీహర్ష ఈమని ఎంతో చక్కటి క్యాచీ సాహిత్యాన్ని అందించారు. పాటలో హీరో, హీరోయిన్ డ్యాన్సింగ్ మూమెంట్స్ కూడా అలరించే విధంగా ఉన్నాయి. టోటల్‌గా వినగానే అందరికి నచ్చే యూత్‌ఫుల్ సాంగ్ ఇది. మణికందన్ తన సినిమాటోగ్రఫీ ప్రతిభతో ఈ పాటను ఎంతో బ్యూటిఫుల్‌గా చిత్రీకరించాడు.





నేహా శర్మ నయా లుక్

# 'ఓదెల 2'లో నా క్యారెక్టర్ ఇంపాక్ట్ ఫుల్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ హెబ్బా పటేల్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **ఓదెల రైల్వే స్టేషన్ సినిమా చేసినప్పుడు దీనికి సీక్వెల్ ఉంటుందని అనుకున్నారా?** ఓదెల రైల్వే స్టేషన్ లాక్ డౌన్ టైంలో చేసిన సినిమా. కరోనా కారణంగా షూటింగులన్నీ ఆగిపోయాయి. మళ్లీ ఎప్పుడు మొదలవుతాయో కూడా తెలియని సమయంలో సంపత్ నంది అండ్ టీం ధైర్యంగా ముందుకు వచ్చి ఓదెల చేయడం జరిగింది. నిజానికి ఆ సమయంలో దీనికి సీక్వెల్ అవుతుందని నేను అనుకోలేదు. **ఓదెల1 కి ఓదెల2 కి డిఫరెన్స్ ఏంటి?** ఓదెల1 అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఓదెల2 సూపర్ నేచురల్ థ్రిల్లర్. ఓదెల కంటే ఓదెల2 మచ్ బిగ్గర్. **తమన్నాతో మీ కాంబినేషన్ సీన్స్ ఎలా ఉంటాయి?** ఇందులో తమన్నాతో నాకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. తను నా సిస్టర్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. అయితే సినిమాలో ఎక్కువ శాతం నేను జైల్ ఎపిసోడ్స్‌లో కనిపిస్తాను. కుమారి 21ఎఫ్ సినిమా నాకు ఒక ఫేమ్ తీసుకొచ్చింది. ఓదెల సినిమా యాక్టర్‌గా నాకు ఒక క్రెడిబిలిటీ ఇచ్చింది. **సంపత్ నందితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** సంపత్ విజనరీ ఫిలిం మేకర్. ఆయన ఫస్ట్ ఓదెల కథలో నా క్యారెక్టర్ చెప్పినప్పుడు నాకే షాకింగ్ అనిపించింది. అంత పర్ఫార్మెన్స్ బేస్డ్ క్యారెక్టర్ నేను చేయగలనా? అనిపించింది. నమ్మకం నాకు మరింత కాన్ఫిడెన్స్ ఇచ్చింది. సంపత్ గారు చాలా నైస్, కైండ్ పర్సన్.



హెబ్బా పటేల్

# '28⁰ సి' ప్రేక్షకుల ఆదరణ పొందుతుంది

తెలుగుతో పాటు తమిళంలో పలు హిట్ మూవీస్, వెబ్ సిరీస్‌లు చేస్తూ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు హీరో నవీన్ చంద్ర. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా '28⁰సి'. ఈ చిత్రాన్ని ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీతో రూపొందించారు "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా.అనిల్ విశ్వనాథ్. '28⁰సి' చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై యంగ్ ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. నవీన్ చంద్ర సరసన షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ నెల 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇంటర్వ్యూలో '28⁰సి' మూవీలో నటించిన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు హీరో నవీన్ చంద్ర. ఆరేళ్ల కిందట ఈ మూవీ జర్నీ బిగిన్ అయ్యింది. ఒకరోజు రెస్టారెంట్‌లో ఉండగా డా.అనిల్ విశ్వనాథ్ కలిసి తన దగ్గర స్టోరీ ఉందని చెప్పారు. రెండ్రోజుల తర్వాత కథ విన్నాను. చాలా యూనిక్‌గా అనిపించింది. 28 డిగ్రీల టెంపరేచర్‌లో తన జీవిత భాగస్వామిని కాపాడుకునే వ్యక్తి కథ ఇది. ఈ క్రమంలో ఆ జంట చేసిన ఎమోషనల్ జర్నీ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆసక్తికరంగా సాగుతుంది. వినగానే ఈ కథ కొత్తగా ఉందని అనిపించింది. అప్పటికి నాపై అందాల రాక్షసి మూవీ ఎఫెక్ట్ చాలా ఉండేది. ఆ మూవీ తర్వాత కొన్ని వేరే జానర్ మూవీస్ చేసినా లవ్ స్టోరీ మూవీస్‌లో ఎక్కువ ఆఫర్స్ వచ్చేవి. '28⁰సి' సినిమాను బిగిన్ చేశాం. ఆ మూవీలో నేను తప్ప మిగతా అంతా కొత్త వాళ్లే. ఫస్ట్ డే షూటింగ్ తర్వాత డైరెక్టర్ అనిల్ మూవీని బాగా తెరకెక్కించగలడనే నమ్మకం ఏర్పడింది. '28⁰సి' సినిమా రెండు ప్రాంతాల్లో జరుగుతుంది. ఒకటి వైజాగ్, రెండోది జార్జియా. ఫస్ట్ అమెరికా అనుకున్నాం కానీ ఆ టైమ్ లో విదేశీ ఆర్టిస్టులకు ఎంట్రీ కష్టంగా ఉండేది. జార్జియా వెళ్లినప్పుడు కూడా రెండుసార్లు రిజెక్ట్ అయి వెనక్కి వచ్చాం. ఆ తర్వాత లోకల్‌గా ఈ వార్త బాగా ప్రచారం కావడంతో మళ్లీ చిత్రీకరణకు పర్మిషన్ ఇచ్చారు. మన కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్య ఉంటే మనం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. అప్పుడు కష్టం కూడా ఇష్టంగా మారుతుంది. పుస్తకాల్లో ఉన్న ఒక థియరీని తీసుకుని దాన్ని సినిమాటిక్‌గా మలిచారు మా డైరెక్టర్. డాక్టర్ కాబట్టి అనిల్ విశ్వనాథ్ సినిమాలో మెడికల్ టర్మ్స్ చాలా డీటెయిల్డ్‌గా రాశారు. ఏ హీరోకైనా సక్సెస్, ఒక మార్కెట్ ఉండాలి. లేకుంటా ఆయన సినిమాల రిలీజ్‌లకు ఇబ్బందులు తప్పవు. ఆ టైమ్‌లో నా మూవీస్ కొన్ని ఆడకపోవడం వల్ల '28⁰సి' సినిమాకు బిజినెస్ జరగలేదు. అప్పటికి థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇంతగా లేవు. ఇది లవ్ అండ్ థ్రిల్లర్ కాబట్టి సినిమా ఎవరికి చూపించినా కొన్ని ఛేంజెస్ చెప్పేవారు. సినిమాలో అది మార్చు ఇది మార్చు అని డైరెక్టర్‌ని చాలా ఇబ్బంది పెట్టారు. ఓటీటీల్లో కూడా సరైన ఆఫర్స్ రాలేదు. పైగా మా మూవీని థియేటర్స్‌లో రిలీజ్ చేయాలనే పట్టుదల మా డైరెక్టర్ అనిల్, ప్రొడ్యూసర్ సాయి అభిషేక్‌లో ఉండేది. పొలిమేర సక్సెస్ తర్వాత ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి '28⁰సి' సినిమా చూసి ఇంత మంచి ఎమోషన్, డ్రామా ఉన్న సినిమాను ఎందుకు రిలీజ్ చేయలేదు, నేను రిలీజ్ చేస్తా అని ముందు కొచ్చారు.



# 'జాక్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్ కొంచెం క్రాక్' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమాలో సిద్దు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇక గురువారం నాడు ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను విడుదల చేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ, 'బొమ్మరిల్లు జాక్ కథను చెప్పినప్పుడే చాలా ఎగ్జైట్ అయ్యాను. ఇది చాలా పెద్ద కథ. పైకి కనిపించేది కాదు.. లోపల చాలా ఉంటుంది. భాస్కర్ జానర్ మార్చడం వల్ల జాక్ చాలా కొత్తగా అనిపిస్తుంది. టిల్లు, టిల్లు స్క్వేర్ కారెక్టరైజేషన్ ఏ మీటర్‌లో ఉంటుందో జాక్ అంతకు మించి ఉంటుంది. టిల్లు అనేది కారెక్టరే బేస్డ్ సినిమా అయితే.. జాక్‌లో కారెక్టర్‌తో పాటు అదిరిపోయే కథ కూడా ఉంటుంది. ఇంటర్వెల్‌లో వచ్చే ఛార్మినార్ ఎపిసోడ్ ఇంటర్నేషనల్ లెవెల్లో ఉంటుంది. జాక్ ఐడియానే అద్భుతంగా ఉంటుంది. ఆ ఐడియా నుంచి వచ్చిన సీక్వెన్స్ ఇంకా బాగుంటాయి. భాస్కర్ గారు ఈ సినిమా కోసం దగ్గరదగ్గరగా రెండేళ్లు పని చేశారు. రొటీన్ యాక్షన్ సినిమాలా ఉండదు. చాలా రేసీగా ఉంటుంది. జాక్ అనేది నిజంగానే క్రాక్ లాంటి పాత్ర. చాలా ట్విస్టులు ఉంటాయి. స్క్రీన్ ప్లే అద్భుతంగా ఉంటుంది. ఈ చిత్రం ఏప్రిల్ 10న రాబోతోంది. అందరినీ అలరించేలా మా సినిమా ఉంటుంది' అని అన్నారు. బొమ్మరిల్లు భాస్కర్ మాట్లాడుతూ, 'బీవీఎస్‌ఎన్ ప్రసాద్‌తో నాకు ఎన్నో ఏళ్ల నుంచి పరిచయం ఉంది. బాపీ నాకు మంచి స్నేహితుడు. ఒకసారి జాక్ పాయింట్ ఆయనకు చెప్పాను. వెంటనే సిద్దుతో మీటింగ్ జరగడం, ఒక్కరోజులోనే ప్రాజెక్ట్ సెట్ అవ్వడం జరిగింది. సిద్దు లాంటి నటుడితో పని చేయడం ఏ దర్శకుడికైనా చాలా సులభం. సిద్దుని నమ్మి సీన్ చెప్పి కళ్లు మూసుకుంటే చాలు. ఆ సీన్ అద్భుతంగా వస్తుంది. రైటింగ్ స్టేజ్ నుంచే సిద్దు చాలా ఇన్వాల్వ్ అయ్యాడు. జాక్ థీమ్ మాత్రమే నేను రాశాను. జాక్ కారెక్టరైజేషన్, డైలాగ్ మాడ్యులేషన్‌లో సిద్దుకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చాను. సిద్దు చాలా ఇంప్రవైజ్ చేశాడు. జాక్ పాత్ర అద్భుతంగా ఉంటుంది. ప్రతీ ఒక్కరిలోనూ జాక్ ఉంటాడు. ఆ జాక్ ఎవరు? అనేది ఎవరిది వాళ్లే తెలుసుకోవాలి. ఈ సినిమా నా స్టైల్లోనే ఉంటుంది.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'

టీవీ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచి రాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా దర్శకులు నితిన్, భరత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **ఈ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?** మేము టెలివిజన్లో డిఫరెంట్ షోస్ చేశాం. అప్పటినుంచి ప్రదీప్ పరిచయం. ఆయన ఫస్ట్ సినిమాకి చివర్లో ఒక ప్రమోషన్ సాంగ్ షూట్ చేయాల్సి వచ్చింది. అది మాకు ఎక్సయిటింగ్‌గా అనిపించింది. ప్రదీప్‌తో చాలా క్రియేటివ్ థాట్స్ షేర్ చేసుకుంటాం. ఒకసారి ఈ ఐడియా చెప్పాము. బావుందన్నారు. తర్వాత బౌండ్ స్క్రిప్ట్ చేసి మొత్తం నరేషన్ ఇచ్చాం. ఆయనకు నచ్చింది. అలా ఈ మూవీ స్టార్ట్ అయింది. **అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి పవన్ కళ్యాణ్ టైటిల్ కదా.. ఈ సినిమాకి ఎంత జస్టిఫికేషన్‌గా ఉంటుంది?** ఈ సినిమాకి ఈ టైటిల్ యాప్ట్ అవుతుంది కాబట్టే తీసుకున్నాను. ఇది పవన్ కళ్యాణ్ టైటిల్. కచ్చితంగా పబ్లిసిటీ పరంగా ప్లస్ అవుతుంది. ఈ యాప్ట్‌గా ఉండడం వల్లనే ఈ టైటిల్‌ని తీసుకోవడం జరిగింది. **టీవీ నుంచి సినిమాలకి రావడం ఈ జర్నీ ఎలా ఉంది?** ఇది బ్యూటిఫుల్ జర్నీ. టెలివిజన్ డిఫరెంట్, మూవీ డిఫరెంట్. ఫిక్షన్‌కి నాన్ ఫిక్షన్‌కి చాలా తేడా ఉంటుంది. మేము ఫిక్షన్ కి అసిస్టెంట్ డైరెక్టర్స్‌గా కూడా పనిచేయలేదు. నాన్ ఫిక్షన్‌లో జడ్జిమెంట్ ఈజీగా తెలుస్తుంది. కానీ సినిమా అలా కాదు.. ఒక్కొక్క సీన్ ఒక్కొక్క టైంలో ఒక్కొక్క పరిస్థితిలో షూట్ చేయాల్సి వస్తుంది. దాన్ని రియాక్షన్ ఎలా ఉంటుందో సినిమా రిలీజ్ అయినంత వరకు అర్థం కాదు. అయితే మాకు చాలా మంచి టీం ఉంది. మా డిఓపి బాల్ రెడ్డి గారు, మ్యూజిక్ రదన్ చాలా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. చాలా బాగా సపోర్ట్ చేశారు. మంచి టీం వర్క్ తో సినిమాని అద్భుతంగా చేసాం. **మీరు స్కిట్స్ ఎక్కువ చేసేవారు కదా.. దాని నుంచి ఏమైనా తీసుకున్నారా?** ప్రతి స్కిట్ ఒక కథ. అయితే సినిమా కొంచెం పెద్ద కథ. ఇందులో కామెడీ అంతా కూడా చాలా సిచువేషనల్‌గా ఉంటుంది. చాలా ఆర్గానిక్‌గా ఉంటుంది. ఇందులో సిచువేషన్ కామెడీ ఎక్కువగా ఉంటుంది, ఇది ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ లాగా ఉంటుంది. బ్రహ్మానందం, సత్య పాత్రలన్నీ కథలో ఆర్గానిక్‌గా ఉంటాయి. ఆ పాత్రలని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. **హీరోయిన్ దీపిక పిల్లి క్యారెక్టర్ గురించి?** ఒక తెలుగు అమ్మాయితో ఈ క్యారెక్టర్‌ని చేయించాలనుకున్నాం. దానికి తగ్గట్టే ఆడిషన్ చేసాం. ఆ పాత్రకు తను పర్ఫెక్ట్‌గా ఫిట్ అయింది. తన క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. **మైత్రి మూవీ మేకర్స్‌కి చూపించి రిలీజ్ చేస్తున్నారా?** మైత్రి మూవీ మేకర్స్ సినిమాని చూశారు. వారికి సినిమా చాలా నచ్చింది. సినిమాలో చాలా పొటెన్షియల్ ఉందని చెప్పారు. ఇది సమ్మర్‌కి రావాల్సిందిన సినిమా అని వారే రిలీజ్ డేట్ ఆలోచించి ఫిక్స్ చేశారు. వారే మా ఫస్ట్ ఆడియన్స్. వారి రియాక్షన్ చూసిన తర్వాత మాకు చాలా ఆనందంగా అనిపించింది. ఈ సమ్మర్‌లో ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. ఖచ్చితంగా అందరిని ఎంటర్టైన్ చేస్తుంది.



దర్శకులు నితిన్, భరత్

ఆట

## వరల్డ్ బాక్సింగ్ కప్‌లో..
# సెమీస్‌కు జదుమణి



**న్యూఢిల్లీ:** భారత యువ బాక్సర్ జదుమణి సింగ్ ప్రపంచ బాక్సింగ్ కప్‌లో సెమీఫైనల్ చేరాడు. ప్రపంచ బాక్సింగ్ కప్-2025లో భాగంగా బ్రెజిల్‌లోని ఇగాకులో జరుగుతున్న టోర్నీలో భాగంగా పురుషుల 50 కిలోల విభాగంలో బరిలోకి దిగిన జదుమణి క్వార్టర్స్‌లో 3-2తో ఎల్లిస్ ట్రోబ్రిడ్జ్ (బ్రిటన్)ను చిత్తుచేశాడు. జదుమణి సెమీస్ చేరినా మరో ముగ్గురు భారత బాక్సర్లు ఆరంభ బౌట్‌లోనే వెనుదిరిగారు. నరేందర్ (90 కిలోలు), నిఖిల్ దూబే (75 కిలోలు), జుగ్నో (85 కిలోలు) నిరాశపరిచారు. 2024 ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్ రజత పతక విజేత ట్రోబ్రిడ్జ్ తన సాధారణ దూకుడు శైలిలోనే బౌట్‌ను ప్రారంభించాడు, కానీ భారత ఆటగాడు ఆ ఒత్తిడిని తట్టుకుని తన పంచ్‌లతో అదరగొట్టాడు. ఫైనల్‌లో స్థానం కోసం జదుమణి ఇప్పుడు మాజీ ఆసియా యు-22 ఛాంపియన్ అసిల్‌బెక్ జలిలోవ్‌తో తలపడనున్నాడు. కాగా భారత్‌కు చెందిన మరో ముగ్గురు బాక్సర్లు తమ తమ పోటీల్లో ఓడిపోవడంతో 75 కిలోలు, 85 కిలోలు మరియు 90+ కిలోల విభాగాలలో పరాజయం పాలయ్యారు. స్థానిక ఫేవరెట్ కౌ బెలిని చేతిలో భారత్‌కు చెందిన నిఖిల్ దూబే 75 కిలోల బౌట్‌లో 0-5 తేడాతో ఓడిపోయాడు, మంరో భారత్ బాక్సర్ జుగ్నో 85 కిలోల బౌట్‌లో ఫ్రాన్స్‌కు చెందిన అబ్దులయే ట్రోర్‌తో జరిగిన పోరులో 1-4 తేడాతోను, నరేందర్ (భారత్) కజకిస్తాన్‌కు చెందిన డానియల్ సపర్‌బేను ఓడించడానికి దగ్గరగా వచ్చినా కానీ 3-2 స్ప్లిట్ నిర్ణయంతో 90+ కిలోల బౌట్‌లో ఓడిపోయాడు.

## ఆర్సీబి ఓటమితో
# మారిన లెక్కలు
### టాప్‌లోకి దూసుకొచ్చిన పంజాబ్ కింగ్స్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18లో 15 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. చాలాటీమ్స్ మూడేసి మ్యాచ్‌లుఆడితే,ఒ రెండు టీమ్స్ రెండేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నాయి. అయితే గుజరాత్ టైటాన్స్ చేతిలో ఆర్సీబీ ఓటమితో పాయింట్ల పట్టికలో మార్పులు చోటు చేసుకున్నాయి. శ్రేయాస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ఆడిన రెండుమ్యాచ్‌ల్లోనూ విజయంసాధించింది. దీంతో పంజాబ్ కింగ్స్ 1.485 నికర రన్‌రేట్‌తో 4 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. అక్షర్ పటేల్ నాయకత్వంలో, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు మొదటి రెండు మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించింది. ఈ ప్రదర్శనతో, దీది జట్టు 1.320 నికర రన్ రేట్‌తో మొత్తం 4 పాయింట్లతో రెండవ స్థానాన్ని దక్కించుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మొదటి రెండు మ్యాచ్‌ల్లో గెలిచింది, కానీ మూడవ మ్యాచ్‌లో ఓడిపోయింది. దీనితో, వారు 1.149 నికర రన్ రేట్‌తో మొత్తం 4 పాయింట్లతో మూడవ స్థానానికి పడిపోయారు. ఇక తర్వాత స్థానాల్లో వరుసగా గుజరాత్, ముంబై, లక్నో, చెన్నై, హైదరాబాద్, రాజస్థాన్, కోల్‌కతా జట్లు ఉన్నాయి.

## మెనోర్కా ఓపెన్ ఎటిపి ఛాలెంజర్‌లో..
# భారత్ శుభారంభం

**న్యూఢిల్లీ:** మెనోర్కా ఓపెన్ ఏటీపీ ఛాలెంజర్-100 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ ద్వయం శుభారంభం చేసింది. స్పెయిన్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా పురుషుల డబుల్స్ విభాగంలో భారత్ డేవిజ్ కప్ జట్టు సభ్యుడు మైనేని సాకేత్, తమిళనాడుకు చెందిన రామ్‌కుమార్ రామనాధన్‌తో కలిసి బరిలోకి దిగాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో సాకేత్-రామ్‌కుమార్ ద్వయం 6-1, 6-2తో అర్జెంటీన్‌కు చెందిన పెడ్రో కాచిన్-స్పెయిన్‌కు చెందిన ఇజాన్ కొరెత్యా జోడీపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 48 నిముషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో సాకేత్-రామ్‌కుమార్ నాలుగు ఏఎస్‌లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేశారు. తమ సర్వీస్‌లను నిలబెట్టుకుని, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశారు. కాగా ఇదే టోర్నమెంట్‌లో బరిలోకి దిగిన హైదరాబాద్‌కు చెందిన అనిరుధ్ చంద్రశేఖర్ మాత్రం తొలి రౌండ్‌ను దాటలేకపోయాడు. గత వారం డేవిడ్ స్పెయిన్‌కు చెందిన వెగా హెర్నాండెజ్‌తో కలిసి జిరోనా ఓపెన్ ఏటీపీ ఛాలెంజర్‌స టోర్నీలో డబుల్స్ టైటిల్ నెగ్గిన అనిరుధ్ అదే ఫలితాన్ని పునరావృతం చేయలేకపోయాడు. తొలి రౌండ్‌లో అనిరుధ్ (భారత్)-హెర్నాండెజ్ ద్వయం 6-7 (4/7), 7-5, 5-10తో సూపర్ టైబ్రేక్‌లో మూడో సీడ్, డానియల్ కుకెర్మన్ (ఇజ్రాయెల్)-జోషువా పారిస్ (బ్రిటన్) జంట చేతిలో పోరాడి పరాజయం పాలైంది. రెండు గంటల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అనిరుధ్ జంట తమ సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేసింది. అయితే నిర్ణాయక సూపర్ టైబ్రేక్‌లో మాత్రం అనిరుధ్ ద్వయం తడబడింది. ఇక భారత్‌కే చెందిన టాప్ సీడ్ జోడీ విజయ్ సుందర్ ప్రశాంత్, జీవన్ నెడుంజెళియన్ జోడీ 2-6, 0-6తో మాటియో-అండ్రియా (ఇటలీ) జంట చేతిలో ఓటమి పాలైంది. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో నిక్కీ పునాచా (భారత్)-గోర్నెస్ (స్పెయిన్) ద్యం 6-3, 6-3తో వరోనా-టబెర్నర్ (స్పెయిన్) జంటపై గెలిచి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది.





## ఐపిఎల్‌లో ఆర్సీబి, జిటి మ్యాచ్‌తో..
# మారిన పర్పుల్ క్యాప్ లిస్ట్
### టాప్‌లో 9 వికెట్లతో నూర్ అహ్మద్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18 అత్యంత ఉత్కంఠ భరితంగా కొనసాగుతోంది. వివిధ ఫ్రాంచైజీలకు చెందిన జట్లు పోటా పోటీగా తలపడుతూ ఆధిక్యాన్ని చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా టీమ్‌ల్లోని ప్లేయర్లు తమ శక్తి వంచన లేకుండా కదం తొక్కుతున్నారు. బౌలర్లు ప్రత్యర్థి వికెట్లను పడగొట్టడంపైనే దృష్టిసారిస్తున్నారు. ఫలితంగా ప్రస్తుత ఐపీఎల్-2025లో పలువురు బౌలర్లు ధనాధన్ అంటూ ప్రత్యర్థి జట్ల వికెట్లను దక్కించుకుంటున్నారు. బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత ఆర్ సాయి కిషోర్ ఐపీఎల్ 2025 పర్పుల్ క్యాప్ స్టాండింగ్స్‌లో నాల్గవ స్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఎడమచేతి వాటం స్పిన్నర్ సాయి కిషోర్ రెండు వికెట్లు పడగొట్టి ఖలీల్ అహ్మద్, శార్దూల్ ఠాకూర్‌లను అధిగమించాడు. ఆర్సీబీకి చెందిన జోష్ హాజిల్‌వుడ్ గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్ వికెట్ తీసి మూడో స్థానానికి చేరుకున్నాడు. అలాగే గౌహతిలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ నూర్ అహ్మద్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. నూర్ తన నాలుగు ఓవర్లలో రెండు వికెట్లు పడగొట్టి ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన మిచెల్ స్టార్క్‌ను వెనక్కి నెట్టి జాబితాలో ఫస్ట్ ప్లేస్‌కు చేరుకున్నాడు. ఈ విధంగా ప్రస్తుత ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో అత్యధిక వికెట్లు దక్కించుకున్న టాప్ 5 బౌలర్ల జాబితాలో అగ్ర స్థానంలో చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్కే) ప్లేయర్ నూర్ అహ్మద్ ఉన్నాడు. అతడు 3 మ్యాచ్‌ల్లో 9 వికెట్లు పడగొట్టి 6.83 ఎకానమీ రేటుతో సగటు 9.11గా ఉన్నాడు. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన మిచెల్ స్టార్క్ 2 మ్యాచ్‌ల్లో 8 వికెట్లు,10.04 ఎకానమి, 9.62సగటుతో రెండోస్థానంలోను, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడిన జోష్ హాజిల్‌వుడ్ 3 మ్యాచ్‌ల్లో 6వికెట్లు తీసి 6.00 ఎకానమి, 11 సగటుతో మూడో స్థానంలోనూ, గుజరాత్ టైటాన్స్ జట్టు ప్లేయర్ ఆర్ సాయి కిషోర్ 3 మ్యాచ్‌ల్లో 6 వికెట్లు పడగొట్టి 7.41 ఎకానమీ, 14.83 సగటుతో నాల్గవ స్థానంలోను, చెన్నై సూపర్ కింగ్ జట్టు నుండి ఖలీల్ అహ్మద్ 3 మ్యాచ్‌లు ఆడగా, వాటిల్లో 6 వికెట్లు పడగొట్టి 7.91 ఎకానమి, 15.83 సగటుతో ఐదవ స్థానంలో ఉన్నాడు.


# వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో పోరు
### స్వదేశంలో టీమిండియా రెండు సిరీస్‌లు ఖరారు



**ఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 2025 సంవత్సరానికి సంబంధించి స్వదేశంలో టీమిండియా షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ ఏడాది భారత జట్టు స్వదేశంలో రెండు సిరీస్‌లు ఆడనుంది. ఇందులో వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఈ రెండు భారత సిరీస్‌లు అక్టోబర్, డిసెంబర్ మధ్య జరుగుతాయి. ఇందులో టెస్ట్, వన్డే, టీ 20 ఫార్మాట్లలో మొత్తం 12 మ్యాచ్‌లు జరుగుతాయి. అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో టీం ఇండియా మొదట రెండు టెస్టులు ఆడుతుందని బీసీసీఐ తెలిపింది. ఆ తర్వాత, నవంబర్, డిసెంబర్‌లో దక్షిణాఫ్రికాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఉంటాయి. అక్టోబర్ 2 నుంచి వెస్టిండీస్‌తో అహ్మదాబాద్‌లో టెస్ట్ సిరీస్ మొదటి మ్యాచ్ జరుగుతుంది. సిరీస్‌లోని రెండవ, చివరి టెస్ట్ అక్టోబర్ 10 నుంచి కోల్‌కతాలో జరగనుంది. వెస్టిండీస్ సిరీస్ తర్వాత టీమిండియా దక్షిణాఫ్రికాను స్వదేశంలో ఎదుర్కోవలసి ఉంటుంది. ప్రోటీస్ జట్టు భారత పర్యటన నవంబర్ 14 నుంచి ప్రారంభమవుతుంది. ముందుగా రెండు టెస్టుల సిరీస్ ఉంటుంది. మొదటి మ్యాచ్ నవంబర్ 14 నుంచి ఢిల్లీలో జరుగుతుంది. రెండవ, చివరి టెస్ట్ నవంబర్ 22న గౌహతిలో ప్రారంభమవుతుంది. గౌహతి తొలిసారిగా టెస్ట్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఉంటాయి. ఈ సిరీస్ నవంబర్ 30న రాంచీలో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో రెండో వన్డే, డిసెంబర్ 6న వైజాగ్‌లో మూడో వన్డే జరుగుతాయి. ఐదు మ్యాచ్‌ల భారత్-దక్షిణాఫ్రికా టీ20 సిరీస్ డిసెంబర్ 9న కటక్‌లో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత డిసెంబర్ 11న న్యూ చండీగఢ్‌లో రెండో టీ20, డిసెంబర్ 14న ధర్మశాలలో మూడో టీ20, డిసెంబర్ 17న లక్నోలో నాలుగో టీ20, డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లో ఐదవ, చివరి

# ట్రంప్ టారిఫ్‌తో భారత్‌లో ఈ రంగాలపై ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** అంచనాలను మించి భారత్‌పై టారిఫ్‌ల బాంబు వేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. న్యూఢిల్లీ తమకు వాణిజ్య భాగస్వామి అని చెబుతూనే సుంకాల మోత మోగించారు. అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లతో పోలిస్తే, తాము సగం మేర మాత్రమే వసూలు చేయనున్నట్లు తెలిపారు. భారత్ తమ ఉత్పత్తులపై సగటున 52శాతం సుంకం విధిస్తున్నందున, తాము 26శాతం సుంకం విధిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ట్రంప్ నిర్ణయంతో మన దేశంలోకి కొన్ని రంగాలపై కీలక ప్రభావం పడనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ విశ్లేషణ ప్రకారం, ట్రంప్ టారిఫ్‌ల వల్ల వ్యవసాయ రంగ సంబంధిత ఎగుమ తులపై అత్యధిక ప్రభావం ఉండనున్న ట్లు తెలుస్తోంది. భారత రొయ్యలు, ఇతర సీఫుడ్ ఉత్పత్తులకు యూఎస్ ప్రధాన దిగుమతిదారుగా ఉంది. 2024లో అమెరికాకు చేపలు, ఇతర ప్రాసెస్డ్ సీఫుడ్ ఎగుమతుల విలువ 2.58 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇప్పుడు తాజా సుంకాల వల్ల అగ్రరాజ్య మార్కెట్లో వీటి ధరలు పెరుగుతాయి. దీంతో గిరాకీ ఆశించిన మేర ఉండకపోవచ్చని నిపుణుల అభిప్రాయం. రంగాల వారీగా ఉత్పత్తులపై సుంకాలు భిన్నంగా ఉంటాయి. ట్రంప్ తాజా నిర్ణయంతో మన డెయిరీ



ఉత్పత్తులపై టారిఫ్‌లు 38.23 శాతానికి చేరనున్నాయి. దీంతో అగ్రరాజ్యంలో మన వెన్న, నెయ్యి, పాలపొడి ధరలు కూడా పెరుగుతాయి. భారత్ నుంచి అమెరికాకు 181.49 మిలియన్ డాలర్ల డెయిరీ ఎగుమతులు జరుగుతున్నాయి. దీంతో పాటు ప్రాసెస్డ్ ఫుడ్, చక్కెర, కోకో ఎగుమతులపై ప్రభావం పడనుంది. భారత్ నుంచి ఏటా 11.88 బిలియన్ డాలర్ల విలువైన బంగారం, వెండి, వజ్రాభరణాలు అగ్రరాజ్యానికి ఎగుమతి అవుతున్నాయి. తాజా పెంపుతో వీటిపై సుంకం 13.32శాతానికి చేరనుంది. దీంతో అమెరికాలో ఆభరణాల ధరలు పెరగనున్నాయి. ఇక, జౌళి పరిశ్రమ పైనా అధిక ప్రభావమే పడనుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి 9.6 బిలియన్ డాలర్ల విలువైన దుస్తులు, ఇతర టెక్స్‌టైల్ ఫ్యాబ్రిక్స్ ఎగుమతి అవుతున్నాయి. పాదరక్షల పరిశ్రమ పైనా సుంకాల ప్రభావం ఉండనుంది. మన దేశం నుంచి 457.66 మిలియన్ డాలర్ల విలువైన ఫుట్‌వేర్ ఉత్పత్తులు యూఎస్‌కు ఎగమతి అవుతున్నాయి. వీటిపై అమెరికా-భారత్ మధ్య సుంకాల వ్యత్యాసం 15.56 శాతంగా ఉంది. దీంతో అగ్రరాజ్య మార్కెట్లో మన చెప్పుల ధరలు మరింత ప్రియం కానున్నాయి. ఎలక్ట్రానిక్స్, టెలికాం రంగాన్ని చూస్తే.. 2024లో 14.39 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యాయి. ఇప్పుడు సుంకాల పెంపుతో యూఎస్ మార్కెట్‌లో భారత ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి.

# ఔషధాలపై టారిఫ్ మినహాయింపు

**ముంబై, ఏప్రిల్ 3:** భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు ప్రకటించారు. అయితే వీటిలో ఔషధ ఉత్పత్తులకు మినహాయింపు లభించింది. ఔషధాలపై పరస్పర సుంకాలను యూఎస్ మినహాయించిందని ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయన్స్ (ఐపిఎ) సెక్రటరీ సుదర్శన్ జైన్ తెలిపారు. దీంతో దేశీయ ఔషధ రంగ సంస్థలకు కాస్త ఉపశమనం లభించింది. ఫలితంగా ఆయా రంగ షేర్లు గురువారం రాణిస్తున్నాయి. అమెరికాకు దిగుమతి చేసే అన్ని ఔషధాలపై పరస్పర సుంకాల నుంచి మినహాయింపు లభించింది. ఇలా పరస్పర సుంకాలకు లోబడి ఉండని వాటి జాబితాలో రాగి, ఔషధాలు, సెమీకండక్టర్లు, కలప వస్తువులు ఉన్నాయి. భారత్ అమెరికాకు చేసే ఔషధ ఎగుమతులు ఎక్కువగా జనరిక్ మందులే ఉన్నాయని నిపుణులు పేర్కొన్నారు. ఒకవేళ సుంకాలు పెంచితే యూఎస్ పౌరులపైనే ఈ భారం పడనుంది. అందుచేతనే వీటినుంచి మినహాయింపు లభించినట్లు తెలుస్తోంది. జనరిక్ ఔషధాలపై



టారిఫ్‌లు విధిస్తారనే భయాలతో గత ఆరు నెలల్లో ఫార్మా ఇండెక్స్ దాదాపు 10 శాతం కుంగింది. పన్ను మినహాయింపు ప్రకటనతో నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ ఏకంగా 4.4 శాతం పెరిగింది. ప్రధాన ఫార్మా షేర్లు రాణిస్తున్నాయి. గ్లాండ్ ఫార్మా షేర్లు 4 శాతం, అరబిందో ఫార్మా 2.79 శాతం, డాక్టర్ రెడ్డీస్ షేర్లు 2.11 శాతం లాభంతో ట్రేడవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా విధించిన అమెరికన్ ఉత్పత్తులపై అధిక సుంకా లను ఎదుర్కోవడానికి ట్రంప్ సుమారు 60 దేశాలపై పరస్పర సుంకాలను ప్రకటించారు. అమెరికా వస్తువులపై అధిక దిగుమతి సుంకాలను విధిస్తుందని చెబుతూ భారత్‌పై 26 శాతం పరస్పర సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే.

# పిపిఎఫ్‌లో నామినీ మార్పునకు ఛార్జీలుండవ్: ఆర్థిక మంత్రి



**ముంబై, ఏప్రిల్ 3:** చిన్న మొత్తాల పొదుపు పథకం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా ఓ నోటిఫికేషన్ ఇచ్చింది. పిపిఎఫ్‌లో నామినీ మార్పునకు ఇకపై ఛార్జీలుండవని అందులో పేర్కొంది. పిపిఎఫ్ ఖాతాలకు సంబంధించి నామినీ వివరాలను మార్చుకోవడానికి ఆర్థిక సంస్థలు రుసుము వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ ఛార్జీలను తొలగించేందుకు జీవో తీసుకువచ్చాం. ఇటీవల ఆమోదం పొందిన బ్యాంకింగ్ సవరణ బిల్లు ప్రకారం, నలుగురు నామినీలను చేర్చుకునేందుకు వీలు ఉంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పోస్ట్ పెట్టారు.

# ఇకపై ఇపిఎఫ్ విత్‌డ్రా సులువు..


**ముంబై, ఏప్రిల్ 3:** ఉద్యోగ భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) ఆన్‌లైన్‌లో నగదు ఉపసంహరణను మరింత సులభతరం చేసింది. ఇకపై ఆన్‌లైన్‌లో డబ్బును విత్‌డ్రా చేసుకోవాలంటే క్యాన్సిల్ చేసిన చెక్కు అప్‌లోడ్ చేసే అవసరాన్ని తప్పించింది. దీంతో పాటు బ్యాంక్ ఖాతాను యజమానులు ధ్రువీకరించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ ఫాస్ట్ ట్రాక్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియతో దాదాపు ఎనిమిది కోట్ల మందికి ప్రయోజనం చేకూరనుంది. ఈ మేరకు కార్మిక మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఉద్యోగులు తమ పీఎఫ్ ఖాతాలో నిధులు ఉపసంహరణ కోసం



ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలంటే యూఏఎన్, పీఎఫ్ నంబర్‌తో లింక్ చేసిన బ్యాంక్ పాస్ బుక్‌కు సంబంధించిన చెక్కు ఫొటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత దరఖాస్తుదారుని బ్యాంక్‌ఖాతా వివరాలు కూడా యజమానులు ఆమోదించాల్సి ఉంటుంది. అంటే ఈ రెండంచెల వెరిఫికేషన్ పూర్తయిన తర్వాతే నగదు చేతికందేది. ఈ అవసరాన్ని ఈపీఎఫ్‌వో పూర్తిగా తొలగించినట్లు కార్మిక మంత్రిత్వ శాఖ తెలిపింది. క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు క్లెయిమ్ తిరస్కరణల్ని తగ్గించేందుకు ఈ చర్యలు సాయపడతాయని పేర్కొంది. వాస్తవానికి కేవైసీ అప్‌డేట్ చేసిన సభ్యులకు ఈ నిబంధనను పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇది వరకే తొలగించారు. 2024 మే 28న పైలట్ విధానాన్ని లాంచ్ చేశారు. దీనివల్ల సుమారు 1.7 కోట్ల చందాదారులు లబ్ధి పొందారని కార్మిక శాఖ తెలిపింది. ఇది విజయవంతం కావడంతో సభ్యులందరికీ ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొంది. యూఏఎన్‌తో బ్యాంక్ అకౌంట్‌ను అనుసంధానం చేసే క్రమంలో వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుంది కాబట్టి, ఈపీఎఫ్‌వో ఈ అదనపు భారాన్ని తొలగించింది. కొన్నిసార్లు క్వాలిటీ లేని ఇమేజులు అప్‌లోడ్ అవ్వడం వల్ల క్లెయిమ్‌లు రిజెక్ట్ అవుతున్న ఉదంతాలూ దృష్టికి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు యూఏఎన్‌తో అనుసంధానం అయిన బ్యాంక్ ఖాతాను మార్చుకోవాలన్నా ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ఎంటర్ చేసి ఆధార్ ఓటీపీతో సులువుగా అథంటికేషన్ పూర్తి చేయొచ్చని కార్మిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

# ఎఐని అందిపుచ్చుకోవడంలో ప్రపంచాన్ని దాటేస్తోన్న భారత్ : ఓపెన్ ఎఐ సిఇఒ

**వాషింగ్టన్, ఏప్రిల్ 3:** ఓపెన్‌ఎఐకి చెందిన ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీ యూజర్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కొత్త మోడళ్లు, అద్భుతమైన ఫీచర్లతో ముందుకొస్తుండంతో పెద్దఎత్తున వినియోగదారులు ఈ సేవల్ని పొందుతున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను భారత్ వేగంగా అందిపుచ్చుకోవడంపై కంపెనీ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భారత్ పురోగతిని ప్రశంసిస్తూ 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. సృజనాత్మకత, ఎఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ప్రపంచంతో పోలిస్తే భారత్ అత్యధిక వేగం కనబరుస్తోందని ఆల్ట్‌మన్ వ్యాఖ్యానించారు. ఎఐని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రపంచాన్ని దాటేస్తోందన్నారు. ఇది చూడటానికి చాలా అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. చాట్‌జీపీటీ ఇమేజ్ జనరేషన్ టూల్ జీబ్లీకి ఆదరణ పెరిగిన నేపథ్యంలో ఆల్ట్‌మన్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. 26 నెలల క్రితం తాను చాట్‌జీపీటీ ప్రారంభించినప్పుడు అద్భుతమైన స్పందన వచ్చిందని ఆల్ట్‌మన్ తాజాగా పేర్కొన్నారు. ఐదు రోజుల్లోనే ఒక మిలియన్ మంది యూజర్లు చేరినట్లు గుర్తు చేశారు. అయితే, తాజాగా జీబ్లీ ఫిల్టర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కేవలం ఒక గంట వ్యవధిలోనే 10 లక్షల మంది కొత్త యూజర్లు చాట్‌జీపీటీకి యాడ్ అయినట్లు ఆయన వెల్లడించారు.



# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 3:** ట్రంప్ టారిఫ్ భయాలతో ఇన్నాళ్లూ చిగురుటాకులా వణికిన సూచీలు, అధికారిక ప్రకటన తర్వాత మోస్తరు నష్టాలతో బయటపడ్డాయి. చైనా, జపాన్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగియగా, దేశీయ సూచీలపై ఆ స్థాయిలో ప్రభావం పడలేదు. ఐటి, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు ఒత్తిడి కనిపించింది. ప్రతీకార సుంకాల నుంచి ఫార్మా ఉత్పత్తులను మినహాయించడంతో ఆ రంగం స్టాక్స్ రాణించాయి. ట్రంప్ సుంకాల ప్రకటన అనంతరం అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో గురువారం ఉదయం సూచీలు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 75,811.86 పాయింట్ల వద్ద



ప్రారంభమై, ఆరంభంలోనే 75,807.55 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. ఆ తర్వాత మోస్తరు నష్టాల్లోనే చలించింది. చివరికి 322 పాయింట్ల నష్టంతో 76,295.36 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 82.25 పాయింట్ల నష్టంతో 23,250.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 22 పైసలు పెరిగి రూ.85.30గా ఉంది. టిసిఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.69 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3135 డాలర్ల వద్ద ట్రేడయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.